



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## అగ్నిమాపకం.. ఆధునీకరణ

కొత్త వాహనాలు, పరికరాలను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- వివరాలు 6 లో..






ఈరోజు ఆంధ్రప్రదేశ్ పౌరులందరికీ చారిత్రాత్మక దినం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) చట్టం 2026 ద్వారా మన రాజధాని కల అధికారికంగా నిజమైంది. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తన దార్శనికత, మద్దతుకు ప్రధాని మోదీకి లక్షలాది తెలుగువారితోపాటు నేనూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్లమెంటులో బిల్లుకు మద్దతు తెలిపిన ఎంపీలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. తమ సహనం, త్యాగం, నిబద్ధతతో ఈ విజయ ఘట్టానికి మార్గం సుగమం చేసిన అమరావతి రైతులకు ప్రత్యేక వందనం. మనమందరం కలిసి దీనిని సాధించాం!

- విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్



भारत का राजपत्र
The Gazette of India

CG-DL-E-06042026-271593

EXTRAORDINARY

PART II — Section 1

PUBLISHED BY AUTHORITY

NEW DELHI, MONDAY, APRIL 06, 2026/CHAITRA 16, 1948 (Saka)

Separate paging is given to this Part in order that it may be filed as a separate compilation.

MINISTRY OF LAW AND JUSTICE
(Legislative Department)

New Delhi, the 6th April, 2026/Chaitra 16, 1948 (Saka)

The following Act of Parliament received the assent of the President on the 6th April, 2026 and is hereby published for general information:—

THE ANDHRA PRADESH REORGANISATION (AMENDMENT) ACT, 2026

NO. 7 OF 2026

[6th April, 2026.]

An Act further to amend the Andhra Pradesh Reorganisation Act, 2014.

Be it enacted by Parliament in the Seventy-seventh Year of the Republic of India as follows:—

1. (1) This Act may be called the Andhra Pradesh Reorganisation (Amendment) Act, 2026.

(2) It shall be deemed to have come into force on the 2nd day of June, 2024.

2. In the Andhra Pradesh Reorganisation Act, 2014, in section 5,—

(a) in sub-section (2), for the words "and there shall be a new capital", the words "and Amaravati shall be the new capital" shall be substituted;

(b) the Explanation shall be numbered as Explanation 1 thereof and after Explanation 1 as so numbered, the following Explanation shall be inserted, namely:—

"Explanation 2.—For the purposes of sub-section (2), the expression "Amaravati" includes the capital city area notified under the provisions of the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014.".

# ఏపీ రాజధాని అమరావతి

## గెజిట్ విడుదల చేసిన కేంద్రం

ఢిల్లీ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కేంద్రం ప్రకటించింది. అమరావతికి చట్టబద్ధత కల్పించింది. ఈమేరకు రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆమోదం తర్వాత కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2024 జూన్ 2నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని నోటిపై చేసినట్టు గెజిట్‌లో పేర్కొంది. ఏపీ అసెంబ్లీ మార్చి 28న చేసిన తీర్మానం మేరకు కేంద్ర ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)ని సవరించి అమరావతిని ఏపీ రాజధానిగా గుర్తించింది. దానిపై ఈనెల 1, 2 తేదీల్లో పార్లమెంటు ఉభయసభల్లో జరిగిన చర్చల్లో 35మంది సభ్యులు సుమారు 260 నిమిషాలు చర్చించి మూజువాణి ఓటు ద్వారా

सत्यमेव जयते
Goverment Of India

ఆమోదముద్రవేశారు. అందులో వైకాపాకు చెందిన ఇద్దరు మినహాయించి మిగిలిన 33మంది అమరావతికి జై కొట్టారు. పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదముద్ర కోసం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 111 కింద తన అధికారాలను అనుసరించి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.

మా రాజధాని అనే చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తూ, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) చట్టం 2026కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినందుకు, నా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా రాష్ట్రంపట్ల నిబద్ధత, మార్గదర్శకత్వం చూపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి, ఈ బిల్లుకు మద్దతు తెలిపిన ఎంపీలందరికీ, మా రాష్ట్ర నాయకులకు, మాతో నిలిచిన ప్రతి పౌరునికీ నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇది నా ఆంధ్రప్రదేశ్ ప్రజల విజయం. ముఖ్యంగా నా అమరావతి రైతుల విజయం.

– సీఎం చంద్రబాబునాయుడు

## వేసవిలోపు 6 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు



- త్వరలోనే వ్యవసాయానికి సోలార్ విద్యుత్
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

- వివరాలు 9 లో..

# ప్రతి ఎకరాకూ జలధార!

- నీరుంటే... సంపద ఉన్నట్లే
- జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్
- రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీ
- యాడికి 'జలధార' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- నీటి భద్రత..సాగునీటి సంఘాల బాధ్యత యాప్ లాంచ్
- అమరావతికి చట్టబద్ధతపై సీమ ప్రజల హర్షం
- తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం

2



## జల రక్షణతోనే సర్వతోముఖాభివృద్ధి

4



ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ కుమారుడు, కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హాజరై.. చిన్నారులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

## జలవనరుల సంరక్షణతో భవిష్యత్ భద్రం



- నీటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలి
- శివారు ప్రాంతాలకూ సాగునీరు అందిస్తాం
- అవసరాలకుమించి భూగర్భజలాలు పెంచుకోవాలి
- గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

11



చైతన్యరథం

# ప్రతి ఎకరాకూ జలధార!

- నీరుంటే... సంపద ఉన్నట్లే
- జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్
- రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీ
- యాడికి 'జలధార' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- నీటి భద్రత..సాగునీటి సంఘాల బాధ్యత యాప్ లాంచ్
- అమరావతికి చట్టబద్ధతపై సీమ ప్రజల హర్షం
- తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం



తాడిపత్రి (చైతన్య రథం): జలమే సంపద... దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 'జలధార'తో రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా జలహారతి కార్యాచరణ చేపడదామని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా యాడికిలో 'జలధార..నీటి భద్రత-సాగు నీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమంలో పాల్గొని 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు. అనంతరం నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరిట రూపొందించిన యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని వివరించారు. 'రాష్ట్రవ్యాప్తంగా నీటి భద్రత కోసమే పనిచేస్తున్నాం. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి. నిలబడిన నీటిని నిల్వ చేయాలి. నిలబడిన నీటిని జలాశయంలో చేర్చేందుకు ప్రయత్నించాలి. నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యంలాంటి అనేక ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లాం. పంట కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాలకు వేశాం. ఎన్టీఆర్ జలసిరి ద్వారా ట్రెంచ్‌లు, నీరు చెట్టు, నీరు-మీరు, నీరు-ప్రగతిలాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం. నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాలలాంటి భాగస్వాముతో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం. అనంతపురంలాంటి ప్రాంతాల్లో కొన్నేళ్లపాటు నీరే లేదు. నష్టపోతున్న రైతులను ఆదుకోడానికి ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది కూడా టీడీపీనే. అనంతపురం జిల్లాలో నీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం తీసుకువచ్చాం. 90 శాతంమేర సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఇచ్చింది కూడా గతంలో మేమే. మైక్రో ఇరిగేషన్‌పై గతంలో ఇచ్చిన నివేదికే ప్రామాణికంగా మారి దేశంలో అంతా వినియోగించే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు వ్యయం చేస్తూ దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నాం. డ్రిప్ ఇరిగేషన్ వల్లే రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. హార్టికల్చర్‌లో దేశంలో అగ్రస్థానంలో ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## పూర్వోదయతో సీమ అభివృద్ధి

రాయలసీమ అభివృద్ధికి ఒక ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నామని, కేంద్రం ప్రవేశపెట్టిన పూర్వోదయ పథకం ద్వారా రూ.30 వేల కోట్లు వస్తాయన్నారు. 'పెట్టుబడులు ద్వారా మరో రూ.70 వేల కోట్ల రాబట్టి అభివృద్ధి చేస్తాం. గడిచిన 21 నెలల్లో నీటి భద్రతా పరంగా చాలా మార్పులు వచ్చాయి. చెరువులు పెద్ద ఎత్తున నింపగలిగాం. జల సంరక్షణా చర్యల కారణంగా భూగర్భ జలాలను 1.92 మీటర్ల మేర అదనంగా పెంచగలిగాం. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3మీటర్లుగా భూగర్భజలాలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో గతంలో 13మీటర్ల మేర ఉంటే ఇప్పుడు 11 మీటర్లకే భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చాయి. చేపట్టిన భూసంరక్షణ చర్యల కారణంగా 2.2 మీటర్ల మేర జలాలుపెరగటం సంతోషం కలిగిస్తోంది. అన్నమయ్య జిల్లాల్లో దీనిని ఓ ప్రజాఉద్యమంగా చేపట్టి విజయం సాధించారు. ఈ ఉద్యమంలో ప్రజలందరికీ నేను తోడుగా ఉంటాను. జిల్లాలో 5.7 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వచ్చాయి. 20 వేలకుపైగా ఎండిన బోర్లలో నీరు అందుబాటులోకి వచ్చింది. ఒక్క జిల్లాలో రూ.96 కోట్ల మేర విద్యుత్ ఆదా అయ్యింది. భూగర్భజలాలు పెరగటం మూలంగా హరిత ప్రాంతం పెరిగింది. ఇవన్నీ సానుకూలమైన అంశాలు' అని ముఖ్యమంత్రి అన్నారు.

## రబీ, ఖరీఫ్‌కు సమృద్ధిగా నీరు

వర్షాకాలంకంటే ముందు 6 మీటర్ల లోతున, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా భూగర్భ జలాలు అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. తద్వారా రాష్ట్రంలో నీటి ఎద్దడి లేకుండా చేయవచ్చని అన్నారు. "రిజర్వాయర్లలో నీళ్లు నిండుగా ఉంటే ఎప్పటికప్పుడు మనం వినియోగించు కునే అవకాశం ఉంటుంది. శ్రీశైలం నీటిని వేర్వేరు చోట్ల ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి నీరు తెచ్చుకుంటున్నాం. రాష్ట్రంలోనూ, రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకూ నీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు, పరిశ్రమలకు 28, తాగునీటికి 158 టీఎంసీల నీరు అవసరం అవుతుంది. మొత్తంగా 1300 టీఎంసీల వరకూ నీటి అవసరం ఉంటుంది. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకువచ్చాం. హంద్రీనీవా ద్వారా చిట్టచివరి భూములకు కూడా నీరు తీసుకెళ్లాం. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు తీసుకువచ్చి రబీకి, ఖరీఫ్‌కు ఇచ్చే నీటిని ఆదా చేసి శ్రీశైలం నుంచి రాయలసీమకు తరలించాం. భూమినే జలాశయంగా మార్చుకుని వినియోగించు కోవటం ద్వారా మెరుగైన నీటి నిర్వహణ చేపట్టవచ్చు. రబీ, ఖరీఫ్ పంటలు పూర్తి అయ్యాక కూడా ప్రస్తుతం మన రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వ ఉంది. దేశంలోనే అతితక్కువ వర్షపాతం పడే అనంతపురం జిల్లా కూటమి ప్రభుత్వం చూపిన చొరవ కారణంగా ఎక్కువ పండ్ల తోటలతో సంపన్నమైన ప్రాంతంగా మారిందని అన్నారు. గత పాలకులు విద్యుత్ ఛార్జీలు పెంచారని, రూ.1.24 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని అన్నారు. కూటమి వచ్చాక గత ప్రభుత్వం పెంచిన సుమారుగా రూ.4,400 కోట్ల భారాన్ని కూడా ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. అలాగే తొలిసారి విద్యుత్ ఛార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

## పిచ్చి ముదిరి మావిగన్ మాటలు

గత పాలకులు రాష్ట్ర ప్రజలకు అడ్రస్ లేకుండా చేశారని, ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని సీఎం వ్యాఖ్యానించారు. 'గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికారు. ఒక్క దిక్కుమాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసింది. పిచ్చి ముదిరి మావిగన్ అంటూ కొత్తపేరు తీసుకొచ్చారు. అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారు. బాబాయిని చంపి నా చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. చూసి సహించలేక ఫ్రస్టేషన్‌తో అవినీతి జరిగిందని అంటున్నారు. 2047 నాటికి ఏపీని అగ్రస్థానంలోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నాం. దీనికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశాం. ఉత్తరాంధ్ర నుంచి పశ్చిమ గోదావరి వరకూ విశాఖ, ప్రకాశం- నెల్లూరు వరకూ అమరావతి, తిరుపతి కేంద్రంగా రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి రీజియన్లుగా తయారవుతాయి' అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెట్టుబడులు వస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారు

గత పాలకులు రాష్ట్రంపై పగపట్టారని, రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతి జిల్లాను అభివృద్ధి చేస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ఎదురు దాడి చేస్తున్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదం నాణ్యతను దెబ్బతీశారు. కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారు. రాష్ట్రంపై విద్వేషం చూపించే వారికి సహకరిస్తే పౌరులందరికీ నష్టం కలుగుతుంది. పెట్టుబడులు తీసుకువస్తుంటే వారిని బెదిరిస్తున్నారు. ఇలాంటి వారిని దూరం పెట్టాలి. కరెంటు, నీరు లాంటి దీర్ఘకాలిక సమస్యలను క్రమంగా పరిష్కరించుకుందాం. అందరికీ సమర్థవంతమైన, జవాబుదారీ పాలన ఇవ్వాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రమే నా కుటుంబం. అందరికీ న్యాయం చేసే బాధ్యత మాది. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాల ద్వారా చేయూత అందిస్తున్నాం. పెట్టుబడులు వస్తే.. ఆదాయం వస్తుంది అప్పుడే సంక్షేమం చేయగలం. సుపరిపాలనకు ప్రజలంతా సహకరించాలని' చంద్రబాబు విజ్ఞప్తి చేస్తున్నాను.


## ప్రజల ముందే ప్రజంటేషన్


అనంతపురం జిల్లా, తాడిపత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను యాడికి జలధార సభలో ముఖ్యమంత్రి చదవి వినిపించారు. వివిధ శాఖల పనితీరు నివేదికలను ప్రజల ముందు ప్రజెంట్ చేశారు. సరిగ్గా పనితీరు కనబరచని వివిధ శాఖలకు చెందిన అధికారులను వేదికపైకి పిలిపించి వివరణ అడిగారు. పనితీరును మెరుగు పర్చుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తామని... అధికారులు, ఉద్యోగులు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. భూవివాదాలనేవి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారా..? అని ప్రజలనే నేరుగా సభలో సీఎం అడగ్గా... ఎవ్వరూ అడ్డుకోవడం లేదని ప్రజలు బదులిచ్చారు. దీనికి సీఎం స్పందిస్తూ...ఆదాయం తగ్గినా పర్వాలేదనుకుని ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు.బాగా పని చేసిన అధికారును అభినందించాలంటూ ప్రజలతోనే సభలో చప్పట్లు కొట్టించారు. ఉద్యోగుల పనితీరు ఆధారంగా సూపర్ అచీవర్స్.. అచీవర్స్.. పెర్ఫార్మర్స్.. లెర్నర్స్ గా విభజిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. కొందరు అధికారులు గైర్హాజరు కావడంతో...ఇకపై తాను వచ్చే ప్రతీ సభకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం హాజరవ్వాలని ఆదేశించారు.

## జై అమరావతి అంటూ నినాదాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు జలధార కార్యక్రమంలో ప్రజావేదిక సభకు వచ్చేముందు ప్రజలు జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని అమరావతికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్వయంగా అమరావతి లోగో పట్టుకుని సభకు జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. యాడికిలో సీఎం హెలికాప్టర్ దిగాక అమరావతి బ్యాడ్జిని అందించారు.సభలో రాజధానికి చట్టబద్ధతపై హర్షం వ్యక్తం చేస్తూ ప్లకార్డులు,జెండాలు ప్రదర్శించారు. ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ... రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని వ్యాఖ్యా నించారు. వైసీపీ ఓ దిక్కుమాలిన పార్టీ అంటూ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రం మీద పగ పట్టినట్టు వైసీపీ వ్యవహరిస్తోందన్నారు. ఫ్యాక్షనిస్టులు, ముఠా నాయకుల కంటే ఘోరంగా రాష్ట్రాభివృద్ధిని వైసీపీ అడ్డుకుంటోందని దుయ్యబట్టారు. సభ అనంతరం పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత ఆమోదానికి గుర్తుగా సీఎంకు అమరావతి జ్ఞాపికను జేసీ పవన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, ఎంపీలు, జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగానికి ముందు ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. నీటి సంరక్షణకు అనంతపురం జిల్లా నియోజకవర్గంలో చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి వివరించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన వివరాలను ఫొటో ఎగ్జిబిషనులో అధికారులు ప్రదర్శించారు. డ్వాక్రా, స్థానిక మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్‌ను, గ్రానైట్, డొలమైట్, సున్నపురాయి గనులకు సంబంధించిన స్టాల్‌ను సీఎం సందర్శించారు. హార్టికల్చర్ ఉత్పత్తులను కూడా సీఎం చంద్రబాబు పరిశీలించారు.








తాడిపత్రి నియోజకవర్గం యాడికి చేరుకున్న సీఎం చంద్రబాబు, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్ పరిశీలిస్తున్న దృశ్యం. అలాగే - జలధారలో పాల్గొనేందుకు చేరుకున్న సీఎం చంద్రబాబు,, నీటి సంరక్షణకు అనంతపురం జిల్లాలో చేపట్టిన పనులకు సంబంధించిన ఫోటోలను పరిశీలించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన వివరాలను ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన అధికారులు. డ్వాక్రా మహిళల ఉత్పత్తుల స్టాల్‌ను సందర్శించారు.















100 రోజుల యాక్షన్ ప్లానులో భాగంగా నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత పేరిట యాప్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.



# జల రక్షణతోనే సర్వతోముఖాభివృద్ధి



- 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో నిరూపించాలి
- జలధారను కలెక్టర్లు సవాల్‌గా తీసుకోవాలి
- అమలుకు ఉపాధి హామీ నిధులు ఇంటిగ్రేట్ చేయండి
- జలధారతో భూమికి జలహారతి ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): జలధార - జలహారతి కార్యక్రమాన్ని అన్నిజిల్లాల కలెక్టర్లు, జిల్లాల యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. సోమవారం తాడిపత్రిలో జలధార - జలహారతి కార్యక్రమాన్ని ముగించుకుని అమరావతికి చేరుకోగానే క్యాంప్ కార్యాలయంలో జలధార కార్యక్రమం అమలుపై అధికారులతో సమీక్షించారు. జిల్లాల కలెక్టర్ల సహా జిల్లాల్లోని వివిధశాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జలధార కార్యక్రమం జరిగిన తీరుపై సీఎం ఆరా తీశారు. శ్రీకాకుళం జిల్లాలో సాగునీటి సంఘాల సభ్యులు భాగస్వామ్యం బాగుందని సీఎంకు అధికారులు వివరించారు. కార్యక్రమం మొదలు పెట్టిన తొలి రోజునే నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాలు 100 రోజుల యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేయడంపై ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. నీటి సంరక్షణలో ఇప్పటికే తాను చేపట్టిన చర్యలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సులో వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "అన్నమయ్య జిల్లా కలెక్టర్ జలధార పేరుతో అద్భుతంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టారు. అన్నమయ్య కలెక్టర్ తీసుకున్న చొరవతో 8.59 మీటర్లమేర భూగర్భ జలాలు పెరిగాయి. 20వేల బోర్లు రీ-ఛార్జ్ అయ్యాయి. ప్రతీ జిల్లా కూడా అన్నమయ్య జిల్లా మోడల్ ఫాలో కావాలి. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేస్తే... కచ్చితంగా మార్పు కన్పిస్తుంది. సత్ఫలితాలు వస్తాయి. నీటి సంరక్షణతో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని నిరూపించాలి. ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచేందుకు.. వారి భాగస్వామ్యం ఉండేలా సాగునీటి సంఘాల సభ్యులు బాధ్యత తీసు కోవాలి" అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### జిల్లా కలెక్టర్లే టీమ్ లీడర్లు...

"జలధారతో జలహారతి కార్యక్రమానికి ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసుకోవాలి. వీలైనంత వరకు నిధుల కొరత రానీయకుండా చూస్తాం. కార్యక్రమంలో నిధులకంటే చిత్తశుద్ధి ముఖ్యం. కార్యక్రమాన్ని సక్సెస్ చేయడాన్ని జిల్లా కలెక్టర్లు బిగ్ ఛాలెంజ్‌గా తీసుకోవాలి. టీమ్ లీడర్లుగా కలెక్టర్లు వ్యవహరించి అందర్నీ భాగస్వాములను చేయాలి. ప్రజాభాగస్వామ్యంతోనే జలహారతి కార్యక్రమం సక్సెస్ అవుతుంది. కలెక్టర్లు ఏమేరకు చొరవ తీసుకుంటున్నారనేది ఈ కార్యక్రమంతో క్లారిటీ వస్తుంది. జలధార కార్యక్రమంలో చెరువులు చాలా కీలకం. ప్రతి చెరువునూ నింపాలి. మైనర్ బేసిన్లు, సబ్ బేసిన్లు, క్యాస్కేడ్లు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఎన్నిఉన్నాయో చూడాలి. వాటికి నీటి సౌకర్యం కల్పించాలి.వాటి సోర్సెస్ నుంచి నీరు రాకుంటే... దానికి కారణాలు వెలికి తీయాలి. ప్రతిచెరువునూ నింపాలి.భూగర్భ జలాలను పెంచాలి. ప్రతికాల్వనూ బాగుచేయాలి. గుర్రపు డెక్క, సిల్ట్ తొలగింపువంటి అంశాలపై ఫోకస్ పెట్టాలి. ఇది జరిగితే వర్షాకాలంలో ముంపు బాధతప్పుతుంది.ఇదే లక్ష్యంతో కలెక్టర్లు కార్యాచరణను సిద్దం చేయాలి. నీటి రక్షణతో వ్యవసాయం మెరుగవుతుంది. విద్యుత్ ఆదా అవుతుంది. స్వర్ణాంధ్ర పదిసూత్రాలు కూడా నీటిసంరక్షణ చర్యలతో సక్సెస్ చేయవచ్చు. జిల్లాల జీఎస్డీపీ, రాష్ట్ర జీడీపీ పెరగడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుంది" అని ముఖ్యమంత్రి వివరించారు. వీడియో కాన్ఫరెన్సులో సీఎస్ సాయిప్రసాద్, ఇరిగేష న్, పంచాయతీరాజ్‌శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జల సంరక్షణకు కలిసి పనిచేద్దాం

## రైతులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు







తాడిపత్రి (చైతన్య రథం): జలమే సంపద... దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపద సృష్టించవచ్చని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'జలధార'తో రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకూ సాగునీరు అందించేలా జలహారతి కార్యాచరణ చేపడదామని చైతన్యంనింపారు. అనంతపురం జిల్లా యాడికిలో 'జలధార..నీటి భద్రత-సాగు నీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమంలో పాల్గొని 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసిన సీఎ చంద్రబాబు.. కార్యక్రమం అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడారు. పెండేకల్లు రిజర్వాయర్ సమీపంలో రైతులు అనుసరిస్తున్న బిందు సేద్యం, ప్రకృతి సేద్యం, పీఎండీఎస్ విధానాలను ముఖ్యమంత్రి పరిశీలించి.. రైతుల నుంచి అనుసరణ విధానాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో రైతులు అవలంభిస్తున్న వినూత్న సాగు పద్ధతులను స్వయంగా పరిశీలించారు. పెండేకల్లు రిజర్వాయర్, హంద్రీనీవా ద్వారా సాగుకు నీటి లభ్యత తదితర అంశాలపై లక్కు శ్యామల, నీలం శ్రీనివాసరెడ్డి అనే రైతులతో మాట్లాడారు. హంద్రీ-నీవాతో తాగు, సాగునీటి అవసరాలు తీరుతున్నాయని రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. వంద రోజుల కార్యాచరణలో భాగంగా నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పూడికతీత, కాలువల మరమ్మత్తుల కోసం 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ప్రభుత్వం చేపట్టిందని వివరించిన ముఖ్యమంత్రి.. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేస్తున్న రైతులు పరిమి చరణ్‌కుమార్, పాపసానిముని యుగంధర్‌తోనూ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అధిక దిగుబడి సాధించేలా 90 శాతం సబ్సిడీ ఇస్తున్న సాంకేతిక పరికరాలను అందిపుచ్చుకోవాలన్న ముఖ్యమంత్రి, వర్షాలకు ముందే దుక్కుల్లో విత్తనాలు చల్లే 'ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్' పద్ధతి గురించి రైతులు హరికృష్ణ, దేవిలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ జలాల పెంపుకోసం ఆఫ్రికావంటి దేశాల్లో అనుసరించే హాఫ్ మూన్ స్ట్రక్చర్స్ పద్ధతిని అనుసరిస్తున్న కమ్మర నందిని, గొల్ల ప్రమీలమ్మలను ప్రత్యేకంగా అభినందించారు.



ఎకరానికి 100నుంచి 300 వరకు అర్ధ చంద్రకార పద్ధతిలో బండ్స్ కట్టామని వివరించిన మహిళా రైతులు, ఈ విధానంద్వారా ఒక్క సీజన్లోనే నేల సారవంతంగా మారిందని, దీనివల్ల దిగుబడి పెరిగిందని ముఖ్యమంత్రికి వివరించారు.

చైతన్యరథం

# దేశానికి బీజేపీ సేవలు అనిర్వచనీయం

## వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు




అమరావతి (చైతన్య రథం): బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' వేదికప పోస్టు పెడుతూ.. "జాతీయవాదంలో పాతుకుపోయి, దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడివున్న బిజేపీ.. మన సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల బలోపేతానికి, సమ్మిళిత అభివృద్ధి ప్రోత్సాహం, దేశ సేవా స్ఫూర్తిని నిలబెట్టడానికి నిరంతరం కృషి చేసింది. దాని వ్యవస్థాపక పితామహుల నుండి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వరకు, ప్రధానిగా నరేంద్ర మోదీ నాయకత్వంలో, బీజేపీ నిర్ణయాత్మక పాలన, ప్రగతిపట్ల స్పష్టమైన నిబద్ధత దేశాన్ని బలోపేతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో, డబుల్ ఇంజిన్ ఎన్డీఏ ప్రభుత్వం నూతన దృష్టి, వేగంతో ప్రజలకు సేవలందిస్తూ, సహకార సమాఖ్యవాదానికి అద్భుతమైన ప్రమాణాన్ని నెలకొల్పుతోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో అంకితభావంతో దేశానికి సేవ చేస్తూ, వీక్షిత్ భారత్ దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయడంలో బీజేపీ నిరంతర విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# 'వికసిత్ భారత్, సుసంపన్న ఏపీ నిర్మాణానికి ఎన్డీయే కట్టుబడి ఉంది'

అమరావతి (చైతన్య రథం): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్డీయేలోని విలువైన భాగస్వాములకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "దేశ నిర్మాణం, సుపరిపాలన, అభివృద్ధిపట్ల బీజేపీకి ఉన్న అచంచలమైన నిబద్ధత, బలమైన భారతదేశాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించింది. ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి సాకారంతో సహా కీలక ప్రాధాన్యతలను ముందుకు తీసుకెళ్లడంలో బీజేపీ అందిస్తున్న స్థిరమైన మద్దతును ఎంతగానో గౌరవిస్తాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, మనమందరం కలిసికట్టుగా ఒక వికసిత్ భారత్‌ను, సుసంపన్న ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడానికి కట్టుబడి ఉన్నాము" అని మంత్రి లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు.

# నాలుగు దశాబ్దాలుగా స్వామి అన్న ప్రసాదం


## ఆనందం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి(చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో 1985 ఏప్రిల్ 6న ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రవేశ పెట్టిన నిత్యాన్నదాన పథకం.. అన్నదాన సేవలో నేటితో మరో ఏడాది పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా పెట్టిన పోస్టులో ఆనందం వ్యక్తం చేస్తూ.."4 దశాబ్దాల క్రితం కేవలం 2వేల మందికి అన్న వితరణతో ప్రారంభమైన గొప్పకార్యక్రమం నేడు రోజుకు 2.8లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించే స్థాయికి చేరింది. భక్తుల భాగస్వామ్యం, సహకారంతో శ్రీవెంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్ట్‌మూలనిధి ప్రస్తుతం రూ.2,500 కోట్లు దాటింది. అన్నదాన పథకం నుంచి స్ఫూర్తి పొంది ప్రాణదానం ట్రస్ట్, విద్యాదానం ట్రస్ట్‌లు ఏర్పాటుచేసి టీటీడీ ద్వారా వైద్య,విద్యా సేవలను అందిస్తున్నాం.టీటీడీ పరిధిలోని మరో 60దేవాలయాలతోపాటు అన్ని ప్రముఖ ఆలయాల్లో నిత్యాన్నదానం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఇంత గొప్ప కార్యక్రమానికి ముందుకువచ్చి సహకరిస్తున్న దాతలకు నా నమస్కారాలు, అభినందనలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.




# మూడు దశాబ్దాల క్రితమే...








నేడు అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో "జలధార -నీటి భద్రత"కు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వ్యవసాయాధార ప్రాంతమైన రాష్ట్రాన్ని కొత్త మలుపు తిప్పడానికి వడివడిగా పడుతున్న అడుగులు -వాస్తవానికి మూడు దశాబ్దాల క్రితమే పడ్డాయి. 30 ఏళ్ల క్రితమే దార్శనికుడు చంద్రబాబు, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని అనేక నీటి సంరక్షణ చర్యలు చేపట్టారు. చంద్రబాబు తెచ్చిన ఇంకుడు గుంతలు, నీరు-మీరు, నీరు-చెట్టు, తుంపర సేద్యం, సూక్ష్మ సేద్యం, చెక్ డ్యామ్‌ల నిర్మాణంలాంటివి రాష్ట్ర జల సంపదను సుసంపన్నం చేసినవే. రాష్ట్ర ప్రగతి చిత్రంలో ఎంతో మార్పునీ తీసుకొచ్చాయి. దేశంలోనే మొదటిసారి ఇజ్రాయెలీ టెక్నాలజీని వ్యవసాయంతో అనుసంధానించి.. సీమ వ్యవసాయ ముఖచిత్రాన్నే చంద్రబాబు మార్చేశారు. ఈ రోజు మైక్రో ఇరిగేషన్ అమలులో ఏపీ నంబర్-1లో ఉందంటే, దానికి పునాదులు ఎప్పుడో 30 ఏళ్ల క్రితం పడ్డవే. చంద్రబాబు ఏపీలో మైక్రో ఇరిగేషన్‌ను సక్సెస్ చేసి చూపించటంతో, దేశంలో మైక్రో ఇరిగేషన్ అమలుకు నాటి ప్రధాని ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. ఆ టాస్క్ ఫోర్స్‌కు చంద్రబాబును చైర్మన్‌గా నియమించారు. దేశంలో మైక్రో ఇరిగేషన్ అమలుకు చంద్రబాబు నాటి ప్రధానికి రిపోర్ట్ అందించారు. 90వ దశకంలో ఇజ్రాయెల్ టెక్నాలజీతో వ్యవసాయం భారతదేశంలో పెను సంచలనం. ఆ సంచలనానికి కారణం చంద్రబాబు. కుప్పంలో వెనుకబాటుతనం పోగొట్టడానికి, నీటి పొదుపునకు ఇజ్రాయెల్ సాంకేతికతను తీసుకువచ్చారు. తక్కువ నీటితో ఎక్కువ పంట పండించే సేద్యం విధానం దేశాన్ని ఆకర్షించింది. నేడు రాష్ట్రమంతటా 90శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందిస్తోంది కూటమి ప్రభుత్వం. నాడు డ్రిప్ వ్యవసాయం నుంచి నేడు డ్రోన్ వ్యవసాయం వరకూ రాష్ట్రం వచ్చింది. ఏదైనా నీటి సంరక్షణ, నీటి భద్రత ఉంటేనే మనకు రేపటి భవిష్యత్!





నీరు మనందరి సర్వస్వం, ఉమ్మడి సంపద. దాని సంరక్షణకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టాం. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి. నిలబడిన నీటిని నిల్వ చేయాలి. అలా భూగర్భ, జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలి. -ఇదీ విజనరీ చంద్రబాబు పిలుపు.

# అగ్నిమాపకం.. ఆధునీకరణ

## కొత్త వాహనాలు, పరికరాలను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.252.93కోట్లతో అగ్ని మాపక శాఖ ఆధునీకరణ చేపట్టింది. ఇందులో భాగంగా రూ.33.25కోట్ల విలువైన వాహనాలు,వివిధ పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారు. ఆధునిక వాహనాలు, పరికరాలను స్వయంగా పరిశీలించి వాటిని ముఖ్య మంత్రి ప్రారంభిస్తారు. అగ్నిమాపక శాఖ కొత్తగా సమకూర్చుకున్న వాటిలో 25 అడ్వాన్స్ వాటర్ టెండర్లు, 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, 50 ఇన్ ఫ్లాటబుల్ రబ్బర్ బోట్లు, 30 బీఏ సెట్ కంప్రెసర్లు ఉన్నాయి. రూ.18కోట్ల వ్యయంతో తొలిదశలో 25 అధునాతన అగ్నిమాపక శకటాల కొనుగోలు చేశారు. రూ.10 కోట్ల వ్యయంతో హై ప్రెషర్ పంప్‌లు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలను కొనుగోలు చేశారు. అలాగే రూ.2.49 కోట్లతో 50 ఇన్ ఫ్లేటబుల్ రబ్బర్ బోట్లను, రూ.2.08కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను అందుబాటులోకి తెచ్చారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.252.93కోట్లతో అగ్నిమాపక సేవల ఆధునీకరణ చేపట్టింది. ఆధునీకరణ కోసం వ్యయం చేయనున్న రూ.253కోట్ల మొత్తంలో కేంద్ర వాటా రూ.189.70కోట్లు (75శాతం) కాగా, రాష్ట్ర వాటా రూ.63.23కోట్లు (25శాతం)గా ఉంది. ఈ నిధుల్లో ఆధునీకరణకు 50శాతం, విస్తరణకు 30శాతం, రాష్ట్ర నిర్దుష్ట అవసరాలకు 15శాతం, శిక్షణ కోసం 5శాతం నిధుల కేటాయించారు. కేంద్ర నిధులను 100శాతం వినియోగించి ఏపీ దేశంలోనే మొదటిస్థానంలో నిలిచింది.

# విజయవాడలో నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

విజయవాడ (చైతన్య రథం): ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ కుమారుడు, కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో జరిగిన నూతన వస్త్ర బహూకరణ మహోత్సవంలో పాల్గొని డూండి రాకేష్ కుమారుడు సాయి సీతారామ్, కుమార్తె లక్ష్మీ కుసుమ కుమారిలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.





















తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి స్వాగతం పలికిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలు, అధికారులు.

# రాష్ట్రపతి ముర్ముకి మంత్రి కొలుసు కృతజ్ఞతలు

అమరావతి (చైతన్య రథం): "ఐదున్నర కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతి అన్‌స్టాపబుల్. పార్లమెంటులోని ఉభయసభలు ఏకగ్రీవంగా ఆంధ్రుల రాజధాని అమరావతికి మద్దతుగా నిలిచాయి. నేడు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అమరావతి బిల్లుపై వేసిన ఆమోద ముద్ర... ప్రతి తెలుగువారి గుండెలపై చెరగని ముద్రగా నిలుస్తుంది" అని సమాచార మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "మా రాజధాని అమరావతి అని తెలుగువారంతా గర్వంగా చెప్పుకునే తరుణమిది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎగతాళికి గురైన తెలుగువారు... ఇకపై ఎవరు అడిగినా మా రాజధాని అమరావతి అని చెప్పుకునే ధైర్యాన్ని, నమ్మకాన్ని ఇస్తుంది. రాష్ట్రపతి వేసిన ఆమోద ముద్ర... తెలుగు ప్రజలపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి, ప్రేమ, గౌరవానికి చిహ్నంగా నిలుస్తుంది. ఒక తెలుగువాడిగా రాజధాని అమరావతిని శాశ్వతంగా నిలుపుకునే మహత్తర మైన కార్యక్రమంలో భాగస్వామ్యంకావడం ఎంతో గర్వంగా ఉంది. బిల్లుపై ఆమోద ముద్రవేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు తెలుగు రాష్ట్రం తర పున కృతజ్ఞతలు. తెలుగుప్రజలంతా నేడు చేయా ల్సిన నినాదం ఒక్కటే.. జయహో అమరావతి. జయ జయహో అమరావతి" అని పేర్కొన్నారు.







తాడిపత్రి నియోజకవర్గం టీడీపీ నేతలు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం.

# గ్రీన్‌ఫీల్డ్ పోర్టుతో శ్రీకాకుళం వాసుల కల సాకారం

- నిర్వాసితుల కాలనీల్లో నీటి సమస్య పరిష్కరిస్తాం
- నేరడి బ్యారేజ్‌కు గ్రీన్‌సిగ్నల్ చారిత్రాత్మక విజయం
- వంశధార లిఫ్ట్ పనులను తిరిగి ప్రారంభిస్తున్నాం
- గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డారు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- నీటి భద్రత-సంఘాల బాధ్యత కార్యక్రమం ప్రారంభం



శ్రీకాకుళం(చైతన్యరథం): మూలపేట పోర్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ కాలనీలను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తో కలిసి పరిశీలించారు. తొలుత నీటి భద్రత–సాగునీటి సంఘాలు బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కాలనీల్లో ప్రధా నంగా తాగునీటి సమస్య ఉందని గుర్తించారు. మరో 90 రోజుల్లో తాగునీటి సౌకర్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించా రు. నీటి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోం దని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంచాలని, చెరువులు నింపాలని సూచించారు. రాష్ట్రంలోని 60 వేల నీటి సంఘాలు, 100 రోజుల వ్యవధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించాలని పిలుపుని చ్చారు. శ్రీకాకుళం జిల్లాలో గతంలో నిర్మించిన ఇంకుడు గుంత లు, చెక్‌డ్యామ్‌లు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాయో పరిశీలించి అవసరమైతే వాటిని మరమ్మతు చేయాలని అధికారులకు సూచిం చారు. రైతులకు సాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

### నేరడి బ్యారేజ్‌కు గ్రీన్ సిగ్నల్

వంశధార ప్రాజెక్టుపై మాట్లాడుతూ 2014–19 మధ్య కాలం లో రిజర్వాయర్ పనుల్లో 96 శాతం పూర్తిచేశామని తెలిపారు. రిజర్వాయర్ కోసం ఐదు గ్రామాలను ఖాళీ చేయించి రూ.500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. నేరడి బ్యారేజ్ వివాదం 30 ఏళ్లుగా కొనసాగుతుండగా, తమ ప్రభుత్వం కోర్టులో 18 నెలలు పోరాడటంతో ట్రిబ్యునల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. ఇది శ్రీకాకుళం జిల్లాకు గొప్ప విజయమని..ఈ అంశం పై వైసీపీ నాయకులు ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో భారీ అవినీతి జరిగిందని, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయా యని ఆరోపించారు. ఇప్పుడు బిల్లులు క్లియర్ చేసి పనులను తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం పూర్తైతే లిఫ్ట్ ఇరిగేషన్ అవసరం తగ్గుతుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృథా చేసిందని, కానీ తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా వృథా చేయదని మంత్రి స్పష్టం చేశారు. గతంలో మూలపేట పోర్టు నిర్వాసితులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ప్రజలు ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. ప్రస్తుతం దేవునల్తాడ నుంచి పైపుల ద్వారా వంశధార నీటిని తాగు నీటిగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్ట ర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, అధికారు లు, కూటమి నాయకులు పాల్గొన్నారు,

# చల్లపల్లి పోలీసులకు హోంమంత్రి పరామర్శ

- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు
- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

మంగళగిరి(చైతన్యరథం): కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన పేలుడు ఘటనలో గాయపడిన పోలీసులను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని ఆమె పరామ ర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయాలైన పోలీసులకు ధైర్యం చెప్పిన మంత్రి, వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతులు లేకుండా క్రాకర్స్ విక్రయిస్తున్న దుకాణాల నుంచి సీజ్ చేసిన పేలుడు పదార్థాలను కోర్టుకు తరలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించిందని చెప్పారు. ఈ ఘటనలో ఎస్సై, కోర్ట్ కానిస్టేబుల్, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడినట్లు వివరించారు. అబ్దుల్లా అనే కానిస్టేబుల్‌కు 50–60 శాతం గాయాలున్నాయని, మిగతా వారికి ప్రాణాపాయం లేదని తెలిపారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని కృష్ణా



జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. గాయపడిన పోలీసులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుం దని హామీ ఇచ్చారు. అత్యుత్తమ వైద్యం అందిస్తున్న ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్ వైద్య బృందానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి వనరుల భద్రత 'జలధార' లక్ష్యం



- సాగునీటి సంఘాలు బాధ్యతగా తీసుకోవాలి
- 367 సాగునీటి వనరుల పునరుద్ధరణకు చర్యలు
- సమాచార మంత్రి కొలుసు పార్థసారది

నూజివీడు(చైతన్యరథం): నియోజకవర్గంలో "జలధార" నీటి భద్రత కార్యక్రమంలో గృహనిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నూజివీడు పెద్దచెరువులో పూజలు నిర్వహించి ఆయన ప్రారంభించారు. నీటి భద్రత – సాగునీటి సంఘాలు బాధ్యతగా చేపట్టాలని పేర్కొన్నారు. అనంతరం సభలో మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం సాగునీటి చెరువుల పునరుద్ధరణ, పూడికతీత, శాస్త్రీయ పద్ధతుల్లో భూగర్భ జల మట్టాన్ని పెంచడం. నూజివీడు నియోజక వర్గంలోని నాలుగు ప్రధాన మండలాల్లో విస్తరించి ఉన్న సాగునీటి వనరులపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. నూజివీడు మండలంలో మొత్తం 84 సాగునీటి వనరులు ఉన్నాయి. ఇందులో పెద్ద చెరువు, మద్దుల చెరువు, వెంకయ్య చెరువు వంటి 23 ప్రధాన చెరువులతో పాటు మొత్తం 84 సాగు నీటి వనరుల పునరుద్ధరణ ఆయకట్టు రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ముసునూరు మండలంలో 82 సాగునీటి వనరు లు ఉన్నాయని తెలిపారు. ఇందులో నల్ల దేవర చెరువు, గుల్లపూడి నల్ల ధర్మ చెరువు, చెక్కపల్లి పెద్ద, జిల్లెల చెరువు వంటి 15 ప్రధాన చెరువులతో పాటు మొత్తం 82 సాగునీటి వనరుల పునరుద్ధరణ ఆయకట్టు రైతులకు ఎంతో మేలు చేస్తుంది. చాట్రాయి మండలంలో మొత్తం 113 సాగునీటి వనరులు ఉన్నాయి. దీప చెరువు, పెద్ద చెరవుల తో పాటు మొత్తం 18 ప్రధాన చెరువులతో పాటు మొత్తం 113 సాగునీటి వనరుల పునరుద్ధరణ ఆయకట్టు రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఆగిరిపల్లి మండలంలో మొత్తం 88 సాగునీటి వనరులు ఉన్నాయి. బొద్దన పల్లి అల్లూరమ్మ చెరువు, ఈదులగూడెం పెద్ద చెరువులతో పాటు మొత్తం 13 ప్రధాన చెరువులతో పాటు మొత్తం 88 సాగునీటి వనరుల పునరుద్ధరణ ఆయకట్టు రైతులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 367 సాగునీటి వనరులను పునరు ద్ధరించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈ ఏడాదే పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ ప్రారంభం

- అనుబంధ ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తాం
- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

*పల్నాడు (చైతన్యరథం): గురజాల నియోజకవర్గంలోని పిడుగు రాళ్లలో నిర్మాణమవుతున్న ప్రభుత్వ వైద్యకళాశాల అనుబంధ ఆసుపత్రిని ఈ విద్య సంవత్సరంలోనే ప్రారంభిస్తామని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.*

*పిడుగురాళ్లలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆస్పత్రిని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో కలిసి సోమవా రం పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల, అనుబం ధ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా ఉన్నతాధికా రులతో సమీక్ష నిర్వహించారు. కళాశాల, ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గుత్తేదారులు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.*

*13 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణమౌతున్న కాలేజీ రాష్ట్రంలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ ఒక్కటనని అన్నారు. ఇది జిల్లాకే గర్వ కారణమని పేర్కొన్నారు. మార్కాపురం మెడికల్ కాలేజ్ చూడడానికి కోల్డ్ స్టోరేజ్ భవనంలా ఉందని తెలిపారు. పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రితో కలిసి త్వరలోనే పర్యటిస్తామని వెల్లడించారు. చేసింది చెప్పుకోకపోవడం వల్లే ఎన్నికల్లో ఓడిపోయామన్న జగన్ వ్యాఖ్యలను మంత్రి గొట్టిపాటి ఖండించారు. మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలక్షేపం చేసిన ఆయన ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారన్నారు. రాజధాని లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.*

# యారాడ తీరంలో 'జెట్టీ' కల సాకారం

- రెండు దశాబ్దాల తర్వాత కదిలిన యంత్రాంగం
- ఐదు శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- మత్స్యకారుల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వెల్లడి
- త్వరితగతిన డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ తీరంలోని యారాడ ప్రాంత మత్స్యకారుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడనుంది. ప్రతిపాదిత ఫిషింగ్ జెట్టీ, బ్రేక్ వాటర్స్ నిర్మాణానికి సంబంధించి దాదాపు 20 ఏళ్ల తర్వాత ఐదు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో జరిపిన సంయుక్త తనిఖీలు రాష్ట్రంలో కొత్త పరిపాలనా వేగానికి నిదర్శనంగా నిలిచాయి. ఈ కీలక



తనిఖీల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

గంగవరం, దిబ్బపాలెం మత్స్యకారుల అవసరాల కోసం ప్రతిపాదించిన ఈ జెట్టీ స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా పల్లా శ్రీనివాసరావు స్థానిక మత్స్యకార ప్రతినిధులతో మాట్లాడారు. వారి అవసరాలు, పడవల సంఖ్య, ప్రస్తుత జీవనోపాధి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో ఆంధ్రప్రదేశ్ మెరైన్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ పద్మశ్రీ, బోర్డు సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, విశాఖ పోర్ట్ అథారిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, గంగవరం పోర్ట్ జనరల్ మేనేజర్ బాపూజీ, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... "యారాడలో ఫిషింగ్ జెట్టీ, బ్రేక్ వాటర్స్ నిర్మాణం మత్స్యకారుల భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి ఎంతో కీలకం. సముద్రవేటలో ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడంతో పాటు మత్స్యకారుల రక్షణ ప్రమాణాలను ఇది పెంచుతుంది. తక్షణం సమగ్ర సాంకేతిక విశ్లేషణ పూర్తి చేసి, జాప్యం లేకుండా డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. ఎటువంటి పరిపాలనపరమైన అడ్డంకులు ప్రాజెక్టును ఆపకూడదని స్పష్టం చేశాం." అన్నారు. తీర ప్రాంత అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో నిర్లక్ష్యానికి గురైన అనేక ప్రాజెక్టులను పునరుద్ధరించి వేగవంతం చేస్తున్నామని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో సాగుతున్న ఈ కృషి ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపునిస్తోందని శ్రీనివాసరావు చెప్పారు. యారాడ ప్రాంతాన్ని మత్స్య రంగంలో ఒక కీలక వృద్ధి కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు.

## గ్రామ సంఘ సహాయకులకు రూ.10 లక్షల బీమా

- సీఎం చంద్రబాబుతో చర్చించి అమలు చేస్తాం
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- విజయవాడలో అట్టహాసంగా స్మార్ట్‌ఫోన్ల పంపిణీ
- 28 జిల్లాల నుంచి భారీఎత్తున హాజరైన వీవోఏలు



విజయవాడ(చైతన్యరథం): గ్రామస్థాయిలో గ్రామ సంఘ సహాయకుల సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు, డిజిటల్ కమ్యూనికేషన్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నామని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్ర మలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం విజయవాడ రామవరప్పాడు ఎం కన్వెన్షన్‌లో గ్రామ సంఘ సహాయకులకు (వీవోఏ) స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 28 జిల్లాల నుంచి భారీ ఎత్తున వీఏవోస్ ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ముఖ్యఅతిథి గా హాజరైన మంత్రి కొండపల్లి మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ప్రారంభించారు.. ఆ సంఘాలతో నేడు రాష్ట్రంలో మహిళా నాయకత్వ స్ఫూర్తి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 28,500 గ్రామ సంఘ సహాయకులకు ఈ రోజు స్మార్ట్‌ఫోన్లు పంపిణీతో వారిలో ఆనందాన్ని చూస్తుంటే తనకు ఎంతో ఉత్సా హం వేస్తోందన్నారు. 2016లో, ఇప్పుడూ చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడే స్మార్ట్‌ఫోన్లు ఇస్తున్నారంటే వీవోఏలపై ఎంత ప్రేమ ఉందో చెప్పేందుకు నిదర్శనమన్నారు. అద్భుతమైన ఫీచర్ల తో ఫోన్లు అందిస్తున్నామని చెప్పారు. సంఘ సహాయకులకు రూ.10 లక్షల ప్రమాద బీమా అంశం ముఖ్యమంత్రితో చర్చించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నదే చంద్రబాబు ఆలోచన.. అందుకు అనుగుణంగా ఎంఎస్ఎంఈ శాఖ పనిచేస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో మహిళలు చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎంఎస్ఎంఈ సహకారం అందిస్తుందని తెలిపారు. ఫేక్ గ్రూప్‌లపై ఎప్పుడూ నిఘా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో సెర్ప్ సీఈవో వాకాటి కరుణ, అదనపు సీఈవో ఆర్. శ్రీరాములు నాయుడు, డైరెక్టర్ అడ్మిన్ ఎ.కల్యాణ చక్రవర్తి, శ్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్, డైరెక్టర్ శివశింకర్ తదితరులు పాల్గొన్నారు.



## జలధారతో నీటి సంరక్షణ ఉద్యమం

- భూగర్భ జలాలు పెంచాలన్నదే సీఎం సంకల్పం
- ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- ఈ ఏడాది జూన్‌లో రైతులకు వెలిగొండ నీళ్లు
- జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

కొండపి(చైతన్యరథం): జలధారతో భూగర్భ జలాలు పెంచాల న్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి డోలా బాలవీరాంజ నేయ స్వామి తెలిపారు. నీటి వనరులను కాపాడుకుంటూ భూగర్భ నీటి మట్టాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ' జల ధార – జల హారతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి సోమవారం వల్లూరు చెరువు వద్ద ఆయన ప్రారంభించారు. ముందుగా వల్లూరమ్మ ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు చెరువులో గంగమ్మకు ప్రత్యేక హారతి ఇచ్చి చీర, సారెలను వదిలారు. చెరువులో పూడికతీత, మరమ్మ తులకు ఏర్పాటు చేసిన పొక్లెయినర్‌ను ప్రారంభించారు. చెరువు కట్టపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మరమ్మతులు చేయాల్సిన నీటి వనలను గుర్తించడం, వాటిని చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొం దించడం, వందరోజుల్లో మొత్తం పనులు పూర్తి చేయటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందన్నారు.

2014 – 19 కాలంలో కూడా సింగరాయకొండలో ఇలాంటి కార్యక్ర మాన్ని చేపట్టినట్లు గుర్తు చేశారు. నీటిమట్టం పెరగటం వల్ల విద్యుత్ వినియోగం తగ్గి రైతులపై ఆర్థిక భారం కూడా తగ్గుతుం దన్నారు. ఒక చెరువు నిండితే సమీపంలోని మరో చెరువుకు నీటిని మళ్లించేలా దృష్టి పెట్టామన్నారు. కొండపి నియోజకవర్గంలో పాలేరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రూ.163 కోట్లతో ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చిందని గుర్తు చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని కొరిసపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి కూడా రూ.30 కోట్లను కేటాయించామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ద్వారా జూన్ నాటికి నీళ్లు ఇచ్చేలా ప్రభుత్వం నిరంతరం పర్యవే క్షిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేయటంతో పాటు హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు.

## పిఠాపురం ప్రజలకు గుడ్ న్యూస్

- 'అమృత్ భారత్ స్కీమ్' పరిధిలోకి రైల్వేస్టేషన్
- పవన్ చొరవతో రూ.37.25 కోట్లు విడుదల




అమరావతి (చైతన్యరథం): పిఠాపురం ప్రజలకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కృషి ఫలించింది. పిఠాపురం రైల్వేస్టేషన్‌కి మహర్దశ పట్టింది. డిప్యూటీ సీఎం ప్రయ త్నాల మేరకు 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' పరిధిలోకి పిఠాపురం రైల్వేస్టేషన్ చేరింది. ఈ రైల్వేస్టేషన్ పునరుద్ధరణకు కేంద్రం రూ.37.25 కోట్లు కేటాయించింది. త్వరలోనే అభివృద్ధి పనులు చకచకా ప్రారంభం కానున్నాయి. దీంతో పిఠాపురం రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. దీనిపై పిఠాపురం నియోజకవర్గ ప్రజలు, జిల్లా వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటి నుంచో స్టేషన్ మరమ్మతు పనులు పెండింగ్‌లో ఉన్నాయని. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చొరవ చూపడంతో సమస్యలు తొలగి పోతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఎంపిక చేసిన రైల్వేస్టేషన్లను అత్యా ధునిక మౌలిక సదుపాయాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.

## దుర్గమ్మ సన్నిధికి అమరావతి రైతులు, మహిళలు

ఆలయం వరకూ పాదయాత్ర - చట్టబద్ధత కల్పించడంపై హర్షం
- అమ్మవారికి సారె, చీరలతో మొక్కులు



అమరావతి(చైతన్యరథం): రాజధానిగా అమరావతికి చట్టబద్ధ త కల్పించడాన్ని స్వాగతిస్తూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో సంబ రాలు చేసుకుంటున్నారు. అమరావతి రైతులు, మహిళలు అమరా వతికి చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ సీతానగరం నుంచి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. అమ్మవారికి సారె, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# మరో ఆరు కేంద్రాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు

- చిత్తూరు పట్టణాభివృద్ధికి ప్రణాళికలు
- అమృత్ కింద రూ.29.7 కోట్లతో టెండర్లు
- ప్లాన్ అప్రూవల్‌లో ఆలస్యం చేయొద్దు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ

చిత్తూరు(చైతన్యరథం): కార్పొరేషన్ కార్యాలయంలో నగరపా లక సంస్థ, చుడా అధికారులతో పురపాలక మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలో జరుగు తున్న అభివృద్ధి పనులు, పన్నుల ద్వారా వస్తున్న రెవెన్యూపై కమిష నర్ నరసింహప్రసాద్ మంత్రికి వివరించారు. పక్కా ప్రణాళికతో ముందుకెళ్లి లక్ష్యాన్ని ఛేదించాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్లాన్ అప్రూవల్‌లో ఆలస్యం చేయొద్దని టౌన్ ప్లానింగ్ అధికారుల ను ఆదేశించారు. గత ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వొదిలేసింది. ప్రజావసరాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. అస్తవ్యస్త పాలనతో రాష్ట్రా న్ని అధోగతి పాలు చేశారు. పది లక్షల కోట్ల అప్పు, 153 లక్షల టన్నుల చెత్త మిగిల్చి వెళ్లారు. విశాఖ, గుంటూరు



మినహా మిగిలి న చోట్ల వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను నిలిపేశారు. రాష్ట్రంలో మరో ఆరు కేంద్రాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాం. మే నెల లోపు 153 లక్షల టన్నుల చెత్తను శుభ్రం చేస్తాం. 123 మున్సి పాలిటీలలో ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నాం. పది లక్షల ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసాం. రూ.14000 కోట్లతో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన నీటిని అందిస్తాం. నిధులు లేకపోయినా అన్ని పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నాం. చిత్తూరులో అమృత్ పథకం కింద రూ.29.7 కోట్లతో టెండర్లు పిలిచారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కింద రూ.53.24 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.39.21 కోట్లతో యూస్డ్ వాటర్ మేనేజ్‌మెంట్ పనులకు మంజూరు చేశాం. కచ్చా డ్రైన్స్‌ని మూడు విడతలుగా ఏర్పాటు చేస్తాం. మొదటి విడతగా రూ.5 వేల కోట్లతో అధిక జనాభా ఉన్న ప్రాంతాల్లో చేపడతాం. చిత్తూరు మున్సిపాలిటీలో రూ.82 కోట్లతో కచ్చా డ్రైన్స్ ఏర్పాటు చేస్తాం. చిత్తూరు డంపింగ్ యార్డులో 2.40 లక్షల టన్నుల చెత్త తొలగించారు. మరో 60 వేల టన్నుల చెత్త తొలగించాల్సి ఉంది. ప్రాసెసింగ్ ప్లాంట్ పనులు కూడా 45 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యేలు జగన్ మోహన్, మురళీమోహన్, కలెక్టర్ సంపత్‌కుమార్, కార్పొరే షన్ కమిషనర్ నరసింహ ప్రసాద్, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా విభాగాధిపతులు, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.



## ఆత్మకూరులో జలధారకు శ్రీకారం

- కనిగిరి కెనాల్ పూడికతీత ప్రారంభం
- పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు(చైతన్యరథం): సంగం మండలంలో జలధార పండుగ ప్రారంభమైంది. గంగమ్మ తల్లికి చీర సారె సమర్పించి రూ.84.75 లక్షలతో గాంధీజన సంఘం వద్ద కనిగిరి రిజర్వా యర్ మెయిన్ కెనాల్‌లో పూడికతీత పనులను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. సీఎం చంద్ర బాబు పిలుపు మేరకు ఆత్మకూరులో ప్రతి నీటిబొట్టును కాపాడడమే సంకల్పంగా "జలధార" పనులకు శ్రీకారం చుట్టారు. జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అన్నదాతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సంగంలో చేపట్టిన జలసిరి కార్యక్రమానికి సాగునీటి సంఘాల అధ్యక్షులు, అన్నదాత లు భారీగా పాల్గొన్నారు. నియోజకవర్గ మెట్ట ప్రాంతాల్లోని చివరి భూముల వరకు సాగునీటిని అందించేందుకు అన్ని చెరువులు, పంట కాలువలను జలధారలతో నింపడమే లక్ష్యంగా నీటి భద్ర తపై సాగునీటి సంఘాల నిర్వాహకులు, రైతులతో చర్చించారు.

## సేవా పథంలో నిడదవోలు సరికొత్త రికార్డు

- 21 నెలల్లో 781 మందికి రూ.5.66 కోట్ల లబ్ధి
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- తీపర్రులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిడదవోలు (చైతన్యరథం): నిరుపేదల ఆరోగ్య భద్రతే ధ్యేయం గా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా మారుతోందని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం తీపర్రులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 108 మంది లబ్ధిదారులకు రూ.54,45, 187 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. గత 21 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో మొత్తం 781మందికి రూ.5,66,65,438 ఆర్థిక లబ్ధి చేకూర్చామని, సేవా పథంలో ఇదొక రికార్డు అని పేర్కొ న్నారు. నేడు పంపిణీ చేసిన వాటిలో 105 మందికి రూ.47,41,478 విలువైన చెక్కులు,ముగ్గురికి రూ.7,03,709 విలువైన ఎల్‌వోసీ పత్రాలు ఉన్నాయని వివరించారు. ప్రతి 15 రోజులకోసారి లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని తెలిపారు. వెలగపూడి సచివాలయంలోని సీఎంఆర్ఎఫ్ టీమ్ పనితీరును ఆయన అభినందించారు. ప్రభు త్వం చేస్తున్న ఈ మంచి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములై, సమాజ పునర్నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజు, కూటమి నాయకులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వేసవి లోపు 6 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు

*త్వరలోనే వ్యవసాయానికి సోలార్ విద్యుత్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్*

పల్నాడు(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా పీఎం సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందిస్తున్న 6 లక్షల ఉచిత సోలార్ విద్యుత్ కనెక్షన్లను వేసవి లోపు పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోలార్‌తో పర్యావరణానికి ఎటువంటి నష్టం లేని నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి కి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని నాగేశ్వరపురం తండాలో 79 కుటుంబాలకు ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్‌ను స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని 200 యూనిట్ల లోపు వినియోగించే 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 2 కిలోవాట్ల సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నా మన్నారు.



దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీల కు రూ.1.25 లక్షల విలువైన సోలార్ విద్యుత్ యూనిట్‌లను పూర్తి ఉచితంగా ఏర్పాటు చేయడం సీఎం చంద్రబాబు ఆలోచనలకు, దార్శనికతకు నిదర్శనమన్నారు.

నాగేశ్వరపురం తండాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలలో ఇష్టమైన వారందరికీ ఉచితంగానే సోలార్ యూనిట్లను వారి ఇళ్లపై ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గురజాల నియోజకవర్గంలో మొత్తం 6,500 సోలార్ కనెక్షన్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో వ్యవసాయానికి కూడా పగటి పూటే 9 గంటల నిరంతరాయ నాణ్యమైన విద్యుత్‌ను సోలార్ ద్వారా అందిస్తామని స్పష్టం చేశారు.

# రాష్ట్రానికి అదనంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

- ఇప్పటికే 33.19% మంది బాలికలకు పంపిణీ
- సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా చర్యలు
- ఏపీలో కొనసాగుతున్న వ్యాక్సిన్ కేంద్రాలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్




అమరావతి(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరో 1,90,890 డోసుల హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను పంపించింది. గర్భాశ య ముఖద్వార (సర్వైకల్ క్యాన్సర్) బారి నుంచి తప్పించేందుకు 14-15 ఏళ్ల బాలికల కోసం కేంద్రం తొలివిడత కింద గత నెలలో 1,90,800 డోసుల హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను పంపింది. ఇందుకు అదనంగా మరో 1,90,890 డోసుల వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ వ్యాక్సిన్‌ను సదరు జిల్లాల్లోని బాలికల సంఖ్యకు అనుగుణంగా పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. వచ్చే మే నెల వరకు బాలికలకు నిరాటకంగా వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసినందున వ్యాక్సిన్ పంపిణీలో మరింత వేగం పెరుగుతుందని చెప్పారు. గ్రామ/వార్డు సచివాల యాల్లో రికార్డుల ఆధారంగా 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్లు దాటని బాలికలు రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మంది ఉన్నారు. వీరిలో సోమవారం మధ్యాహ్నం వరకు 1,14,512 (33.19%) మంది బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు. అత్యధికంగా కర్నూలు జిల్లా-6,785, నెల్లూరు జిల్లాలో 6,726, వైఎస్సార్-6,725, అనంతపురం జిల్లాలో 6,655 మంది బాలికలకు చొప్పున వ్యాక్సి న్ పంపిణీ జరిగింది. తక్కువగా పోలవరం జిల్లా-669, అల్లూరి సీతారామరాజు-1,063, శ్రీ సత్యసాయి-2,769, అనకాపల్లి జిల్లాలో 2,959 మందికి చొప్పున వ్యాక్సిన్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికీ వాక్సిన్ పంపిణీ నిరాటకంగా కొనసాగు తోందని వెల్లడించారు. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం ఉన్నట్లు గుర్తించిన1,645 ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాల పాటు అక్కడే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి రియాక్షన్ కేసెస్ నమోదు కాలేదని అధికారులు తెలిపారు.

### మొత్తం 3.81 లక్షల డోసుల వ్యాక్సిన్ రాక

కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉంది. గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తోంది ఈ హెచ్‌పీవీ టీకా సురక్షి తమైనది. ప్రభావవంతమైంది. రెండు విడతలుగా కలిపి రాష్ట్రాని కి కేంద్రం నుంచి 3,81,780 డోసుల టీకా వచ్చింది. మరోవైపు కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తొలి విడతలో వచ్చిన వ్యాక్సిన్‌లో 500 డోసులను యానాంకు అధికా రులు పంపించారు.

## ఏపీలో పిడుగులతో భారీ వర్షాలు

**- వాతావరణ శాఖ హెచ్చరిక**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాబోయే కొన్ని గంటల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ముఖ్యంగా పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (MD) ప్రఖర్ జైన్ సూచించారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, తిరుపతి జిల్లాల్లో సోమవారం సాయంత్రం పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అదేవిధంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా, కాకినాడ, కోనసీమ, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షంతో పాటు గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతా వరణ శాఖ వెల్లడించింది. గాలుల తీవ్రత దృష్ట్యా పాత భవనాలు, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద, బోర్డింగ్స్ సమీపంలో ఉండటం ప్రమాదకరమని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదివారం శ్రీకాకు ళం, తిరుపతి జిల్లాల్లో పిడుగులు పడి ముగ్గురు మరణించగా.. సోమవారం మార్కాపురంలో ఒకరు మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు. చికిత్స కోసం వీరిని యర్రగొండపాలెం ప్రభు త్వాసుపత్రికి తరలించారు.

## ఆరోగ్యమైన ఆహారంతో మెరుగైన సమాజం

- **ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం**
- **ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**
- **భోజనం, యూనిఫాం, తరగతులపై ప్రత్యేక శ్రద్ధ**
- **ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**
- **జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ**



మచిలీపట్నం(చైతన్యరథం): నాణ్యమైన భోజనం అందించడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజం సాకారమవుతుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం చిన్నాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వారితో కలిసి భోజనం చేశారు. స్కూల్లో సదుపాయాలు, తరగతుల బోధనల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను దేశానికి ఆదర్శంగా తయారు చేసేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాళల్లో ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు రోజుకొక మెనూతో భోజనం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పిల్లలు కూడా సంతోషంగా భోజనం చేయడం అత్యంత ఆనందంగా ఉంది. పేద విద్యార్థులు భోజనం లేక విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించింది. మధ్యాహ్న భోజనం కోసం ఏటా ఏకంగా రూ. 2 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. పిల్లలకు ఎన్సీఈఆర్టీ విద్యా విధానంలో సిలబస్ రూపొందించడం నుంచి అర్థమయ్యే రీతిలో బోధన ఉండేలా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కూడా ఏర్పాటు చేశామని వివరించారు. నాలెడ్జి కలిగిన సమాజాన్ని రూపొందించేలా రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో కీలకమైన మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గా ప్రసాద్, రూరల్ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీ కుట్రలు ఇక సాగవు జగన్

- **రాజకీయ పార్టీలా కాకుండా ప్రజలను మభ్యపెట్టే ఒక 'డ్రామా కంపెనీ'లా వైసీపీ**
- **అమరావతి అభివృద్ధిని దోపిడీ అంటున్న జగన్మోహన్ రెడ్డి అసలైన దోపిడీ అంటే ఏంటో తెలుసుకోవాలి**
- **రాజధానిని ఎలా దెబ్బతీయాలా అనే కుట్రతోనే వైవీ సుబ్బారెడ్డి, సజ్జల వంటి వారితో ప్రెస్‌మీట్లు పెట్టించి బురద చల్లుతున్నారు**
- **జగన్ అబద్ధాలన్నింటినీ లోకేష్ వీడియోల సాక్ష్యంతో బయటపెట్టారు**
- **శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ**



మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ తీరు చూస్తుంటే అది ఒక రాజకీయ పార్టీలా కాకుండా ఒక 'డ్రామా కంపెనీ'లా కనిపిస్తోందని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజధాని విషయంలో ఆ పార్టీ ఆడుతున్న నాటకాలు పరాకాష్టకు చేరాయని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'ఉభయ సభల్లో అమరావతే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అని తీర్మానం ఆమోదం పొందినప్పుడు కూడా వైసీపీ ఎంపీలు బాధ్యత లేకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. అమరావతి పేరుతో 'దోపిడీ' జరుగుతోందని జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. దోపిడీకి, అభివృద్ధికి మధ్య ఉన్న తేడా మీకు తెలుసా? లేక తెలియనట్టు నటిస్తున్నారా? వైసీపీ నాయకులు అమరావతిని విమర్శించే ముందు వారి గత చరిత్రను ఒకసారి గుర్తు చేసుకోవాలి' అని సూచించారు. అసలైన దోపిడీ అంటే ఎలా ఉంటుందో ఆమె కొన్ని ఉదాహరణలతో వివరించారు.

### ఇదీ దోపిడీ అంటే...

తండ్రి పదవిని అడ్డంపెట్టుకొని క్విడ్‌ప్రోకో పద్ధతిలో వేల కోట్లు వెనకేసుకోవడం... దీన్ని దోపిడీ అంటారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో పనులు చేయకుండానే మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ముందే తీసుకొని ఆస్తులు కొనుక్కున్న మీ కుటుంబ చరిత్రను దోపిడీ అంటారు. వెంకట నరసయ్య అనే సామాన్య చేనేత వ్యక్తిని ముగ్గు గనుల కోసం పొట్టనబెట్టుకుని వేల కోట్లు సంపాదించడాన్ని దోపిడీ అంటారు. వేల కోట్ల అక్రమ సంపాదనతో మనీ లాండరింగ్ కేసుల్లో ఇరుక్కుని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ బేలు మీద తిరగడాన్ని దోపిడీ అంటారు. దోపిడీ చేసిన సొమ్ముతో 'సాక్షి' పేపర్, ఛానల్ పెట్టుకుని అందులో ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య కథనాలు రాయడం సిగ్గుచేటు. ఇతరుల మీద బురద చల్లడమే పనిగా పెట్టుకున్న మీ పత్రికా విలువలు ఏపాటివో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. మీ 'సాక్షి' పత్రిక, ఛానల్ ద్వారా ఇతరులపై అసత్య రాతలు రాసి, వారిని భయపెట్టి బ్లాక్ మెయిలింగ్ చేసి డబ్బులు గుంజడాన్ని దోపిడీ అంటారు. భారతి సిమెంట్స్ బాగుండాలనే ఉద్దేశంతో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ లీజులు కట్టబెట్టుకుని ఏళ్ల తరబడి రాష్ట్ర సంపదను కొల్లగొట్టడాన్ని దోపిడీ అంటారు. మద్యపాన నిషేధం అంటూ మాట ఇచ్చి ప్రజలను మోసం చేసి రాష్ట్రంలో విచ్చలవిడిగా జే-బ్రాండ్ల మద్యాన్ని విక్రయించడాన్ని ఏమంటారు? డిజిటల్ పేమెంట్లకు తావు లేకుండా కేవలం 'నగదు' రూపంలోనే లావాదేవీలు జరిపి నెలకు 100 కోట్ల రూపాయల పైనే బ్లాక్ మనీని మీ జేబుల్లో వేసుకున్నారే... దాన్ని దోపిడీ అంటారు. ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తామని చెప్పి విశాఖపట్నంలో 22(ఎ) నిబంధనలను, చుక్కల భూములను అడ్డంపెట్టుకుని దాదాపు 41వేల ఎకరాలను మీ అనుచరుల ద్వారా కొట్టేయడాన్ని దోపిడీ అంటారు. పందికొక్కుల్లాగా అడవుల మీద పడి ఎర్రచందనాన్ని అక్రమంగా నరికేసి స్మగ్లింగ్ చేస్తూ కోట్లు సంపాదించడాన్ని దోపిడీ అంటారు. ఇసుకను బంగారం చేసి సామాన్యుడికి ఇల్లు కట్టుకోకుండా చేశారు. పేద ప్రజల పొట్ట కొట్టి 'సెంట్ పట్టా' భూమి పేరుతో భూసేకరణలో భారీ కుంభకోణాలకు పాల్పడ్డారు. జగన్.. ఇవన్నీ చేస్తూ అమరావతిని దోపిడీ అనడం మీ 'దొంగే దొంగ' అని అరిచినట్టు ఉంది. అభివృద్ధికి, ఆస్తుల కూడబెట్టుకోవడానికి మధ్య ఉన్న తేడా తెలియని స్థితిలో మీరుండటం రాష్ట్ర దౌర్భాగ్యం. అన్యమతస్తులను టీటీడీ చైర్మన్లుగా నియమించి సాక్షాత్తు కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి సొమ్మును కొల్లగొట్టడాన్ని దోపిడీ అంటారు. ఆ పాపం చుట్టుముట్టి ఇప్పుడు బయటకు రాలేక కిందామీదా పడుతున్న మీ తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసి, సొంత ప్రయోజనాల కోసం వాడుకోవడాన్ని దోపిడీ అంటారు తప్ప ఒక రాష్ట్ర రాజధానిని నిర్మించడాన్ని కాదని ఆమె ధ్వజమెత్తారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రపంచమంతా అబ్బురపడుతుంటే, వైసీపీ నేతలు మాత్రం బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పేటీఎం బ్యాచ్‌లతో అబద్ధాలా!

అమరావతికి ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు వస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ సిటీ, అత్యాధునిక క్వాంటం వ్యాలీ నిర్మితమవుతున్నాయి. ఐటీ కంపెనీల రాకతో అమరావతి ఒక గ్లోబల్ ఐటీ హబ్‌గా మారుతోంది. లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించే ఒక మహా నగరం తయారవుతుంటే.. హర్షించాల్సింది పోయి దాన్ని అడ్డుకోవాలని చూడటం మీ అవివేకం కాదా? పదేళ్లయినా ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకపోవడంపై దేశమంతా జాలి పడుతోంది. పార్లమెంట్‌లో ఇతర రాష్ట్రాల సభ్యులు కూడా ఏపీ పరిస్థితి చూసి ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్.. ఇతర రాష్ట్రాల నేతలకు ఉన్న జాలి కూడా మీకు లేకపోవడం సిగ్గుచేటు. రాజధానిని ఎలా నిర్మించాలి అని ఆలోచించకుండా, దాన్ని ఎలా నరుకుదామా అని మీ పేటీఎం బ్యాచ్‌తో రోజుకో అబద్ధం చెప్పిస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారిని అడ్డుపెట్టుకుని ప్రెస్‌మీట్లు పెట్టిస్తూ.. విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి స్థానంలో ఉండి జగన్ గారు ఎన్ని అబద్ధాలు చెప్పారో, ఎన్ని యూ-టర్న్లు తీసుకున్నారో నారా లోకేష్ ఆధారాలతో సహా బయటపెట్టారని గుర్తు చేశారు. లోకేష్ వేసిన ప్రశ్నలకు, ఆయన పోస్ట్ చేసిన వీడియోలకు సమాధానం చెప్పే ధైర్యం మీకు ఉందా? అమరావతిపై మీరు ఆనాడు అసెంబ్లీలో చెప్పిన మాటలకు ఈరోజు చేస్తున్న కుట్రలకు పొంతన లేదని లోకేష్ ట్వీట్ చేస్తే.. దానికి బదులివ్వలేక బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు. ఇది కేవలం కక్ష సాధింపు తప్ప మరొకటి కాదు. చంద్రబాబునాయుడుపై ఉన్న అచంచలమైన నమ్మకంతో గుంటూరు-విజయవాడ ప్రాంత రైతులు మారు మాట్లాడకుండా 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారు. ఐదు కోట్ల ఆంధ్రుల కల కోసం త్యాగం చేసిన ఆ రైతుల గొప్పతనాన్ని ఓర్చుకోలేని తనం మీది. జగన్మోహన్ రెడ్డి.. మీకు పేరు లేదు, మీ నాన్నకు పేరు లేదు, మీ కుటుంబానికి అంతకన్నా లేదు. మీది ఒక మాఫియా పార్టీ.. చంచల్‌గూడ జైలు పార్టీ. అందుకే మీ పార్టీని అందరూ 'దోపిడీ పార్టీ' అని పిలుస్తున్నారు.

### చరిత్ర మిమ్మల్ని క్షమించదు

దోపిడీకి, అభివృద్ధికి మధ్య తేడా తెలియని మీకు 'సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్ట్' అంటే ఏంటో అర్థం కాదు. తనను తాను అభివృద్ధి చేసుకునే శక్తి ఉన్న నగరం అమరావతి. ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షను, కలలను తుంచివేయాలని చూస్తే చరిత్ర మిమ్మల్ని క్షమించదు. ప్రజల కళ్లు గప్పి మీరు చేస్తున్న దోపిడీ రాతలు, కోతలు ఇక సాగవు. వైసీపీ నాయకులకు నేను ఒకటే చెప్తున్నా. ఇప్పటికైనా అభివృద్ధి అంటే ఏంటో తెలుసుకోండి. రాష్ట్ర రాజధానిపై విషం చిమ్మడం ఆపకపోతే, ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. మీ అవినీతి మరకలను కడుక్కోవడం చేతగాక, అమరావతి లాంటి పవిత్ర ప్రాజెక్టుపై బురద చల్లడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. ఏదో 'మావిగన్' అంటారు.. అది ఏంటని అడిగితే పిచ్చి ముదిరితే వేసే ట్యాబ్లెట్ అంట. అసలు మీకు బాధ్యత ఉందా? ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడటానికేనా మీరు రాజకీయాల్లోకి వచ్చింది? అందుకే నేను అంటున్నాను. ఈ వైసీపీ పార్టీ ఒక డ్రామా కంపెనీ కన్నా హీనంగా తయారైందని. ప్రజలు మీకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా కేవలం 11 సీట్లతో పక్కన పెట్టారంటేనే మీ పాలన ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి. "కనీసం ఇప్పుడైనా మా తప్పులేంటి? పార్టీని ఎలా బాగు చేసుకోవాలి? ప్రజలకు ఎలా దగ్గరవ్వాలి? అని ఆలోచించకుండా ఇంకా అమరావతి మీద, ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష మీద విషం చిమ్ముతున్నారే. ఇంతకన్నా దారుణం ఇంకొకటి లేదు. అమరావతిపై మీరు చేస్తున్న ప్రతి కుట్రకు, చిమ్ముతున్న ప్రతి విషానికి రాబోయే రోజుల్లో కచ్చితంగా ప్రతిఫలం అనుభవిస్తారు. అభివృద్ధిని అడ్డుకున్న పాపం మిమ్మల్ని వదిలిపెట్టదు. ఇప్పటికైనా మీ సైకో తత్వాన్ని పక్కన పెట్టి, వాస్తవాలు మాట్లాడటం నేర్చుకోండని అనురాధ తీవ్రంగా హెచ్చరించారు.

# నీటి వనరుల సంరక్షణతో భవిష్యత్ భద్రం

- **జల ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలి**
- **శివారు ప్రాంతాలకు కూడా సాగునీరు అందిస్తాం**
- **అవసరాలకు మించి భూగర్భజలాలు పెంచుకోవాలి**
- **గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం (చైతన్యరథం): నీటి వనరులను ఎంత జాగ్రత్తగా కాపాడుకుంటే భవిష్యత్ అంత భద్రంగా ఉంటుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నా రు. మచిలీపట్నం నియోజకవర్గం రామరాజుపాలెం బ్రాంచ్ కాలువ పొట్లపాలెం గ్రామ పంచాయతీ, కొత్తపూడి ట్యాంకు వద్ద జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణతో కలిసి సాగునీటి భద్రత–నీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి పని వివరాలు, సదుపాయాల గురించి ఆరా తీశారు. చెరువుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. చెరువులో కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సాగునీటి వనరుల ప్రాముఖ్యతను గుర్తించి రక్షించుకు నేందుకే 90 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాం. మొదటి 80 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి వనరుల్లో చేయాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి వాటిని పూర్తి చేయాలి. తర్వాత ఐదు రోజుల పాటు వాటిని పున:పరిశీలించాలని తెలిపారు.



### 1995లోనే సాగునీటి సంఘాలు

1995లో చంద్రబాబు తొలిసారి ముఖ్యమం త్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు చరిత్రలో తొలిసారిగా రైతులతో సాగునీటి సంఘాలు ఏర్పాటు చేసి, చెరువులు, కాలువలు వంటి సాగునీటి వనరుల పర్యవేక్షణకు చర్యలు తీసుకున్నారు. అధికారులతో కలిసి రైతుల్ని భాగస్వామ్యం చేశారు. తర్వాత పాలకులు పట్టించుకోక పోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదులపై ఆనకట్టలు నిర్మించి నీరు నిల్వ చేసుకుంటున్నాం. వాటి నుంచి మేజర్ కాలువల ద్వారా నీటిని అన్ని ప్రాంతాలకు తరలిస్తున్నాం. నాడు తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే అనంతపురం లాంటి ప్రాంతాలు నేడు గోదావరి జిల్లాలతో పోటీ పడుతూ వ్యవసాయం చేస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రతి శివారు ప్రాంతానికి సాగునీరు అందించాలన్న దే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో 2024 నాటికి సగటు భూగర్భ జలాలు 10.62 మీటర్లుగా ఉంటే.. ప్రస్తుతం 8.70 మీటర్లకు పెంచాం. సుమారు 640 టీఎంసీల భూగర్భ జలాల ను మన రాష్ట్రంలో పెంచాం. చెరువులను శు భ్రం చేసి నీటితో నింపడం ద్వారానే భూగర్భ జలాలు పెరిగి భవిష్యత్ తరాలకు ఇబ్బందుల్లేకుండా చేయగలుగుతామన్నారు.

### నదుల అనుసంధానంతో నీరు నిల్వ

రాష్ట్రంలో ప్రస్తుతం సగటున ఏడాదికి వ్యవసాయ రంగానికి 890 టీఎంసీలు, పరిశ్రమలకు 28 టీఎంసీలు, తాగునీటికి 150 టీఎంసీలు చొప్పున మొత్తంగా మొత్తంగా 1200 టీఎంసీ లకు పైగా నీరు అవసరం. ప్రతి సంవత్సరం కృష్ణా, గోదావరి నదుల నుంచి వేలాది టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తున్నా యి. అందుకే వాటిని ఒడిసి పట్టడం లక్ష్యంగా నదుల అనుసం ధానం చేశాం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తే 190 టీఎంసీల వరకు నీరు నిల్వ చేసుకునే వెసులుబాటు కలుగు తుంది. వాటిని కాలువల ద్వారా అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు పంపించడం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రతి చివరి ఆయకట్టును సాగు చేసుకోగలుగుతాం. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. తెలుగు గంగ ప్రాజెక్టు చేపడితే ఎంతో మంది ఎన్నో రకాలుగా విమర్శలు చేశారు. తమిళనా డుకు ఏపీ నీళ్లు ఇచ్చేస్తున్నారని అన్నారు. కానీ.. ఆ కాలువ ప్రవహించే మార్గంలోని ప్రతి చేనుకు నీరిచ్చే అవకాశం కలిగిందని వివరించారు.

# అక్రమాలు, దందాలపై ఫిర్యాదుల వెల్లువ

- **రీ-సర్వే పేరుతో వైసీపీ నేత అన్యాయం**
- **వైసీపీ నాయకుల భూదందా.. రికార్డులు మార్చి ఇసుకను దోచేశారు**
- **30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిపై ఫారెస్ట్ అధికారి కన్నేశారు**
- **బతుకుదెరువు కోసం బెంగళూరు వెళ్తే వారసత్వ భూమి ఆక్రమించేశారు**
- **అర్జీలు స్వీకరించిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**
- **సమస్యల పరిష్కారానికి కృషి**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల పరిష్కారం వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లె గ్రామానికి చెందిన రంజిత కుమారి అభ్యర్థన... జింతా వలీంలో నా కుమారుడు చైతన్యకుమార్ పేరు మీద సర్వే నెం.323/ 2(ఎ)లో 2.00 ఎకరాలు, 323/3/1లో 1.90 ఎకరాలు భూమికి ప్రభుత్వం డీకేటీ పట్టా మంజూరు చేసింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వేలో ఈ 3.90 ఎకరాల భూమికి కేవలం 38 సెంట్లు మాత్రమే ఉందని తప్పుడు లెక్కలు చూపారు. ఇప్పుడు స్థానిక వైసీపీ నాయకుడు మాధవరెడ్డి ఒత్తిడితో రెవెన్యూ అధికారులు రికార్డులను తారుమారు చేశారు. నా కుమారుడి పేరు తొలగించి కేవలం 19 సెంట్లు మాత్రమే ఉన్నట్టు వెబ్‌ల్యాండ్‌లో చూపిస్తున్నారు. స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది కుమ్మక్కై విలువైన భూమిని కాజేయడానికి యత్నిస్తున్నారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గొలకోటివారిపాలేనికి గ్రామానికి చెందిన మసేనురావు వినతి... నాకు లంకలగన్నవరం తాలూకు పెరుగులంక సర్వే నెం.45, 53, 55ల్లో భూములు వున్నాయి. తాతముత్తాతల కాలం నుంచీ సాగులో ఉన్న వీటి రికార్డులను గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు, కొంతమంది రెవెన్యూ అధికారులు కుమ్మక్కై మార్చేశారు. సదరు సర్వే నెంబర్లలోని భూముల నుంచి అక్రమం గా ఇసుకను తరలించి ముంగండ గ్రామంలో నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు.

మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం దిగవమెట్ట గ్రామానికి చెందిన రైనార్డ్ అర్జీ... మా గ్రామ పరిధిలోని సర్వే నెం.105లోని 4.48 ఎకరాల అసైన్డ్ భూమిని 1995 నుంచి మా కుటుంబం ముళ్లపొదలు కొట్టి సాగు చేస్తోంది. ఇందులో 400 మామిడి చెట్లు నాటి బోరు బావి, డ్రిప్ పైపులైన్, ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఫారెస్ట్ సెక్షన్



ఆఫీసర్ అబ్దుల్ గఫూర్ ఆ భూమి నాదంటూ బెదిరించి సాగు చేసుకుంటున్నందుకు రూ.50వేలు అగ్రిమెంట్ చేయించుకుని మోసం చేశాడు. ఆ తర్వాత ఆయన బావమరిది మొఘల్ మహబూబ్ బాషా (ప్రభుత్వ ఇంజనీర్) పేరు మీద అక్రమంగా పట్టా చేయించాడు. ఈ విషయంలో కోర్టు కూడా మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. వారిపై చర్యలు తీసుకోండి.

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం మాకమాంబాపురం గ్రామానికి చెందిన చెంగల్రాయరెడ్డి అభ్యర్థన... నాకు పిత్రార్జితంగా సర్వే నెం.187/4 లో సుమారు 1.14 ఎకరాలు భూమి ఉంది. గతంలో వ్యవసాయం కలిసిరాక బతుకుదెరువు కోసం బెంగళూరు వలస వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నాం. మేము ఊళ్లో లేని సమయాన్ని అదునుగా తీసుకున్న పక్క పొలం యజమాని హరి ఓం మా భూమిలో సుమారు 30 సెంట్లను ఆక్రమించి అందులో మామిడి చెట్లు నాటాడు. బెంగళూరు నుంచి తిరిగి వచ్చి మా భూమి గురించి ప్రశ్నించగా సదరు వ్యక్తి దుర్భాషలాడుతూ "ఏం చేసుకుంటారో చేసుకోండి.. భూమి ఇచ్చే ప్రసక్తే లేదు" అంటూ ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపులకు దిగుతున్నాడు.

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కేజేపురం గ్రామానికి చెందిన అప్పలకొండ అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.200, 114–10, 114–9, 15–7, 18–82–41ల్లో భూమి వుంది. మా పొలం పక్కన ఉన్న రైతులు సూరిశెట్టి అచ్చంనాయుడు, సూరిశెట్టి రామనాయుడు, రాజబాబు, వెలగా అప్పారావు, పెద్దకొండ సూరిశెట్టి వారి పొలం గట్లపై పెద్ద పెద్ద కర్ర తోటలు, చెట్లు పెంచారు. ఆ చెట్ల నీడ నా పొలంపై పడి వేర్లు నా భూమిలోకి పాకడం వల్ల సాగుచేసే పంట పెరగడం లేదు. దీంతో ఏటా భారీగా నష్టం వస్తోంది. బ్యాంకు లోన్లు కట్టలేక పెట్టుబడి రాక తీవ్ర అప్పులపాలయ్యాను. అప్పులు తీర్చడానికి భూమిని అమ్ముకుందామంటే.. పక్కన ఉన్న ఆ పెద్ద చెట్లను చూసి ఎవరూ కొనడానికి ముందుకు రావట్లేదు. ఈ విషయమై పక్క రైతులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వినిపించుకోవట్లేదు. తహసీల్దార్, వీఆర్వోలకి ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.

ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెదకొమెర గ్రామానికి చెందిన శంకరరావు అర్జీ... గతంలో నేను 2.32 ఎకరాల భూమి కొనుగోలు చేశాను. అయితే రికార్డుల్లో మాత్రం విస్తీర్ణం 2.92 ఎకరాలుగా తప్పుగా నమోదైంది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సర్వేలో జరిగిన పొరపాటు వల్ల ఈ వ్యత్యాసం వచ్చింది. నా భూమి విస్తీర్ణాన్ని వాస్తవంగా ఉన్న 2.32 ఎకరాలుగా సరిచేయాలని కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయంలో పలుమార్లు విన్నవించుకున్నాను. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మట్టెంపాడుకు చెందిన మహేష్ గ్రీవెన్స్ వినతి... మా గ్రామంలో సర్వే నెం.3లో 495 ఎకరాల మెట్ట భూమి మొదట ఈనాం భూమిగా ఉండేది. ప్రభుత్వం ఈనాంలను రద్దు చేసి సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని గతంలోనే ఆదేశించింది. 1961లో మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు ఈ భూమిని రిజిస్టర్ చేయించుకున్నారు. తదనంతరం 1972 సీలింగ్ చట్టం కింద ఈ భూమిని 'మిగులు భూమి'గా ప్రభుత్వానికి అప్పగించి, దానికి ప్రతిఫలంగా ప్రభుత్వం నుంచి పరిహారం (డబ్బు) కూడా తీసుకున్నారు. ఆ తర్వాత ఆ భూమిపై మెట్టా చంద్రశేఖర్ రెడ్డి కుటుంబానికి ఎలాంటి హక్కులు ఉండవు. కానీ రెవెన్యూ రికార్డుల్లో ఇప్పటికీ వారి పేర్లే ఉన్నాయి. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మా వాదనను పట్టించుకోకుండా ఏకపక్షంగా సదరు వ్యక్తులకే అనుకూలంగా తీర్పు ఇచ్చారు. దశాబ్దాలుగా భూమిని సాగు చేసుకుంటున్నాం. భూస్వాములు ప్రభుత్వం నుంచి డబ్బు తీసుకుని కూడా భూమిపై హక్కులు కోరుతున్నారు. విచారణ జరిపి మాకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి.

వైఎస్ఆర్ జిల్లా కొండాపురం మండలం యెనమలచింతల గ్రామానికి చెందిన ప్రసాద్ అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.25 లో 3.38 ఎకరాల భూమి పిత్రార్జితంగా వచ్చింది. ఈ భూమిని పాసు పుస్తకంలో నమోదు చేయాలని తహసీల్దారు కార్యాలయం చుట్టూ 20 ఏళ్లుగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవట్లేదు. ఇదే సమయంలో సర్వే నెం.375–2లో ఉన్న 1.01 ఎకరాల భూమిని నా తమ్ముడు దిన్ని జయన్న వాడి పేరిట 1–బి, అడంగల్‌లో ఎక్కించుకున్నాడు. దీనిపై ఆధారాలన్నీ (అడంగల్, 1–బి కాపీలు) చూపిస్తున్నా అధికారులు ఎలాంటి న్యాయం చేయలేదు.

కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం పొన్నాడ గ్రామానికి చెందిన వెంకన్నదొర విజ్ఞప్తి... మా గ్రామంలో సర్వే నెం.209/2 లో 7.10 ఎకరాల భూమిని 1964లో కొనుగోలు చేశాను. ఇందులో 4 ఎకరాలు నా పేరున రిజిస్ట్రేషన్ అయి ఉంది. మిగిలిన 3.10 ఎకరాలు నా భార్య మాణిక్యం పేరున జీవితకాల ఒప్పందం ద్వారా సంక్రమించాయి. మా వద్ద చట్టబద్ధమైన పత్రాలు ఉన్నా సంధ్యా ఆక్వా సంస్థ అక్రమంగా భూమిలోకి ప్రవేశించి ఇసుక తవ్వకాలు జరిపి నిర్మాణాలు చేపట్టింది. ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు.

సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం బసిరెడ్డిపల్లికి చెందిన జగన్‌మోహన్ అర్జీ... మా గ్రామంలో నా తల్లి గంగినేని లక్ష్మీదేవి పేరిట ఉన్న భూమిని ఎస్‌పీపీ ఎస్‌సీఐ ప్రాపర్టీ కంపెనీ ఆక్రమించుకుంది. మేము మా భూమిలోకి వెళ్తుంటే వారు దౌర్జన్యానికి దిగుతున్నారు. ఆక్రమణపై ఏడాది కాలంగా రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఎవరూ పట్టించుకోవ ట్లేదు. క్షేత్రస్థాయిలో విచారణ జరపట్లేదు.

పై వాటితో పాటు పలువురు పింఛను, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# తిరుపతి వాసులకు ప్రతిరోజూ తాగునీరు




- స్కావెంజర్స్ కాలనీని అభివృద్ధి చేస్తాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- నగరపాలక అధికారులతో సమీక్ష

తిరుపతి(చైతన్యరథం): తుడా కార్యాలయంలో నగరపాలక సంస్థ, తుడా అధికారులతో పురపాలక మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పన్నుల ద్వారా వస్తున్న రెవెన్యూపై కమిషనర్ మౌర్య మంత్రికి వివరించారు. ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎండ్ టు ఎండ్ రోడ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. శెట్టి పల్లి భూముల లే అవుట్‌పై చర్చించారు. తుడా టవర్స్, ప్లాట్స్, దుకాణాలపై వచ్చే అదాయ, వ్యయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టౌన్ షిప్ లను అభివృద్ధి చేసి తుడా ఆదాయాన్ని పెంచాలని ఆదేశించారు. రూ.14000 కోట్లతో రాష్ట్రంలోని ప్రతీ ఇంటికీ మంచినీటి కొళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పారు. రూ.91 కోట్లతో తిరుపతి వాసులకు ప్రతీ నిత్యం తాగునీరు అందిస్తామని వెల్లడించారు. తిరుపతిలో రూ.100 కోట్లతో డ్రైన్లను పూర్తి చేస్తాం. రెండేళ్లలో తిరుపతి వాసుల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపా రు. రాష్ట్రంలో 5000 కోట్లతో అత్యధిక జనాభా ఉన్న ప్రాంతాల్లో కచ్చా డ్రైన్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. తిరుపతి అర్బన్‌లో ఎల్ఆర్ఎస్ కింద 1032, బీపీఎస్ 3181 దరఖాస్తులు వచ్చాయి . ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి సమస్యను పరిష్కరించాం. తుడా టవర్, కార్పొరేషన్ కార్యాలయ భవన నిర్మాణ సమస్యను కూడా పరిష్కరిస్తాం. ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించటమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2027 మార్చి 31 దాకా గ్రేటర్ తిరుపతికి అవకాశం లేదు. తిరుపతిలోని స్కావెంజర్స్ కాలనీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. పక్కా ఇళ్ళు కట్టించి ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో నిరుపేదలు నివసించే ప్రాంతాలన్నింటినీ అభివృద్ధి చేస్తాం. టీడీఆర్ బాండ్ల విషయంలో తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమీక్షలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సీడీఎంఏ సంపత్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, జాయింట్ కలెక్టర్, తుడా వైస్ చైర్మన్ గోవిందరావు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి , రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, నగర పాలక సంస్థ, తుడా విభాగాధిపతులు, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు 9 మంది మృతి



అమరావతి(చైతన్యరథం): పిడుగుపాటుకు రెండ్రోజుల వ్యవధి లోనే 9 మంది ప్రాణా లు కోల్పోయారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే సోమవారం పిడుగుపాటుకు ఐదుగురు మృతిచెందారు. మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. దర్శి మండలం చామంత పూడిలో పిడుగు పడి ఆవుల మల్లికార్జున్(22) అనే యువకుడు మృత్యువాతపడ్డాడు. ముండ్లమూరు మండలం పసుపుగల్లులో పిడుగుపాటుకు రావులపల్లి శివరామకృష్ణ ప్రాణాలు కోల్పోయారు. ఇక, మార్కాపురం జిల్లా పుల్లలచెరువులో మొక్కజొన్న ఫ్యాక్టరీ వద్ద పిడుగు పడి కన్నయ్య అనే యువకుడు చనిపోగా.. మరో నలుగు రికి తీవ్రగాయాలు అయ్యాయి. పుల్లలచెరువు మండలం యంద్రప ల్లిలోనూ పిడుగుపాటుకు నాగయ్య మృతిచెందాడు. కనిగిరి మండలం కలగట్ల రైల్వేస్టేషన్ వద్ద పిడుగుపడి దుర్గేశ్ తుదిశ్వాస విడిచాడు. మరోవైపు విజయనగరం జిల్లా వంగరలోనూ పిడుగు పాటుకు మహిళా రైతు మృతిచెందారు. పొలంలో మొక్కజొన్న ఏరుతుండగా పిడుగుపాటుకు గుర్రై ఇనముల నర్సమ్మ(48) ప్రాణాలు కోల్పోయారు. కాగా ఆదివారం కూడా ఇలాగే మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం బి.కేసుపురంలో పొలం పనులకు వెళ్లిన తల్లీకుమార్తె మడియ కృష్ణవేణి(35), మడియ యోగేశ్వరి(15) సైతం పిడుగుల కారణంగా ప్రాణాలు వదిలారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం కలవగుంటలో గీత కార్మికుడు వి.కామరాజ్(35) పైనా పిడుగుపడి తుదిశ్వాస విడిచాడు. రెండ్రోజుల వ్యవధిలోనే 8 మంది ప్రాణాలు కోల్పోగా.. బాధిత కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి.

# జల 'వంద'నం

*- నీటి సంరక్షణే లక్ష్యంగా..100 రోజుల మహాక్రతువు*

- జూలై 14 వరకు ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం
- నాగావళి, వంశధార బేసిన్ల ఆధారంగా కార్యాచరణ
- భూగర్భ జలాలను కనీసం ఒక మీటరు పెంచడమే లక్ష్యం
- క్షేత్రస్థాయిలో సాగునీటి సంఘాలదే కీలకపాత్ర

అమరావతి(చైతన్యరథం): 'నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత' పేరిట జల సంరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 100 రోజుల ప్రత్యేకడ్రైవ్‌కు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జలవనరుల శాఖ జీవో నెంబర్ 10 విడుదల చేసింది.

సోమవారం నుంచి జూలై 14 వరకు జిల్లాలో ఈ కార్యక్రమం మహాక్రతువులా సాగనుంది. పల్లెల్లో 100 రోజుల కార్యాచరణ ఇలా ఉంటుంది. పనుల గుర్తింపు : ఏప్రిల్ 6 నుంచి 15 వరకు, మంజూరు ప్రక్రియ : ఏప్రిల్ 16 నుంచి 20 వరకు, పనుల అమలు : ఏప్రిల్ 21 నుంచి జూలై 9 వరకు, రిపోర్టింగ్, డాక్యుమెంటేషన్ : జూలై 10 నుంచి 14 వరకు ఉంటుంది.

**నదులపై ప్రత్యేక దృష్టి..**

రాష్ట్రంలోని ఐదు ప్రధాన బేసిన్లలో మన జిల్లాకు సంబంధించి నాగావళి, వంశధార నదులను చేర్చారు. ఈ బేసిన్లను శాస్త్రీయం గా మ్యాపింగ్ చేసి, ఉప బేసిన్లు, మైక్రో బేసిన్లుగా విభజించి నీటి లభ్యతను అంచనా వేస్తారు. ఏపీ డబ్ల్యూఆర్ఐఎంఎస్ సాంకేతికత శాటిలైట్ చిత్రాలను ఉపయోగించి వర్షపాతం, నీటి నిల్వ సామర్థ్యాలను విశ్లేషిస్తారు. జిల్లాలో భూగర్భ జలమట్టాలను కనీసం ఒక మీటరు మేర మెరుగుపరచడమే ఈ డ్రైవ్ ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం భూగర్భ జలాలు 15 మీటర్లు, అంతకంటే ఎక్కువ(ముఖ్యంగా 20 మీటర్లు దాటిన) లోతుకు పడిపోయిన గ్రామాలను 'ప్రాధాన్య జోన్లు'గా పరిగణిస్తారు. అక్కడ చెక్‌డ్యామ్ లు, ఫార్మ్ పాండ్స్ వంటి జల సంరక్షణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఆయా గ్రామాల్లో సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) పద్ధతులను ప్రోత్సహిస్తారు.

**సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో పనులు**

గ్రామాల్లో సాగునీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యు యూఏ) క్రియాశీల భాగస్వామ్యంతో ఈ పనులు జరుగుతాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల పూడికతీత, కట్టల పటిష్టత, ఫీడర్ ఛానల్స్ పునరుద్ధరణ పనులు చేపడతారు.

సమీపంలోని కాలు వలు, పెద్ద చెరువుల నుంచి చిన్న చెరువులకు నీటిని మళ్లించేలా కనెక్టివిటీ పెంచుతారు. ఉపాధిహామీ పథకం, జల్‌శక్తి అభియా న్ వంటి పథకాల నిధులతో అనుసంధానం చేసి ఈ పనులు చేపడతారు.

**కలెక్టర్ పర్యవేక్షణలో కమిటీ**

ఈ డ్రైవ్ పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా కమిటీని వేశారు. ఇందులో జలవనరులు, డ్వామా, భూగర్భ జల, పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యానవన, అటవీ శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారు.

గ్రామస్థాయిలో సర్పంచ్ చైర్మన్‌గా కమిటీ ఉంటుంది. పనులను గుర్తించడం, యాప్‌లో జియో–కోఆర్డినేట్స్‌తో అప్‌లోడ్ చేయడం వీరి బాధ్యత. భూగర్భజలాలు పెంపొందించడమే లక్ష్యంగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.




## 28న గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

*- పాల్గొననున్న సీఎం చంద్రబాబు, లోకేష్*

అమరావతి(చైతన్యరథం): విశాఖలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్నారు. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో దీన్ని నెలకొల్పనున్నారు. ఈ నెల 28న పనులు అధికారికంగా ప్రారంభమవుతాయి. కార్యక్ర మంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ పాల్గొంటారు. డేటా సెంటర్‌కు విశాఖ సమీ పంలో మూడు చోట్ల 601.4 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. జూలై 2028 నాటికి ప్రాజెక్టు అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. గూగుల్ అనుబంధ సంస్థ 'రైడెన్ ఇన్ఫోటెక్, 'అదానీ ఇన్‌ఫ్రా' భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు.

## నకిలీ కరెన్సీ ముఠా అరెస్ట్

**- పక్కా ప్లాన్‌తో అడ్డంగా బుక్కయ్యారు**



పశ్చిమగోదావరి (చైతన్యరథం): నకిలీ కరెన్సీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. నిందితుల నుంచి రూ.2 కోట్లపైగా నకిలీ నగదును స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేశారు. పక్కా సమాచారం తో ప్లాన్ వేసి ముఠా సభ్యులకు షాక్ ఇచ్చారు. ఈ ఘటన జిల్లా కేంద్రం భీమవరంలో జరిగింది. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుకు చెందిన కొవ్వూరి గోపిచంద్రారెడ్డి, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంకు చెందిన వేముల మోహనసాయి, బర్రె సుధీర్ అనే వ్యక్తులు మార్కెట్‌లో ఫేక్ కరెన్సీ సరఫరా చేస్తున్నారు. అయితే, రూ.లక్షకు రూ.3లక్షల ఫేక్ కరెన్సీ ఇస్తామని భీమవరానికి చెందిన శివశంకర్‌ను ఈ ముఠా నమ్మించింది. రూ.3 లక్షలు ఇస్తే రూ.9 లక్షలు ఇచ్చేలా మాట్లాడుకున్నారు. అయితే, ఫేక్ కరెన్సీకి బదులుగా డమ్మీ కరెన్సీని చూపించారు ముఠా సభ్యులు. అనుమానం వచ్చి పోలీసులకు శివశంకర్ సమాచారం ఇచ్చారు. పక్కా పథకం ప్రకారం నోట్లు మార్పిడి జరిగే ప్రాంతంలో పోలీసులు మాటు వేశారు. కరెన్సీ మార్చుకునే సమయంలో చాకచక్యంగా ముఠాను అరెస్టు చేశారు. గోపి చంద్రారెడ్డి, వేముల మోహనసాయిని అరెస్టు చేయగా.. బర్రె సుధీర్ పరారయ్యాడు. వారి నుంచి రూ.2.9 కోట్ల విలువగా చూపించే డమ్మీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కారును సీజ్ చేశారు. కాగా, పారిపోయిన నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే తాటిముంజలు



అమరావతి (చైతన్యరథం): తాటిముంజల వల్ల శరీరానికి ఎంత మేలు చేస్తాయో అందరికీ తెలిసిన విషయమే. వీటిని ఐస్ ఆపిల్‌గా పిలుస్తారు. వేసవిలో సహజసిద్ధంగా ఇవి లభిస్తాయి. వీటితో ఇటు ఆరోగ్యం, అటు చల్లదంన వస్తుందని వైద్యులు తెలిపారు. శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండటమే కాకుండా డీహైడ్రేషన్‌ను తగ్గింస్తాయని, మధుమేహ నియంత్రణ, జీర్ణక్రియ మెరుగుదల, చర్మఆరోగ్యానికి ఇవి మేలు చేస్తాయి. తాటిముంజల్లో విటమిన్ ఏ, సీ, బీ7, ఈ, పొటాషియంయ ఫాస్పరస్, క్యాల్షియం, ఐరన్‌వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మధుమేహ రోగులకు తాటి ముంజలు ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిలో తక్కువ గ్లెసెమిమిక్ సూచిక ఉంటంతో చక్కెరను నియంత్రిస్తుంది. చర్మ సౌందర్యం, తాటిముంజల గుజ్జును ముఖానికి పైపూతలా వేసుకుంటే చర్మం ప్రకాశంతంగా ఉంటుంది. చర్మానికి కావాలసినంత తేమను అందిస్తుంది. వేసవిలో చెమటకాయలను నివారిస్తుంది. ముఖంపై ఏర్పడే మచ్చలను దూరం చేస్తుంది. అలాగే జీర్ణక్రియకు ఇవి సహకరిస్తాయి. ఆహారం సరిగి జీర్ణం కాకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. తాటి ముంజలతో దీన్ని నియంత్రించవచ్చు. లివర్ సమస్య తగ్గించుకోవచ్చు. వికారం, వాంతులునివారిస్తాయి. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గించవచ్చు. అలాగే గర్భధారణ సమయంలో ఇవి తీసుకుంటే మేలని వైద్యులు అంటున్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

**● పలువురికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గణబాబు**



విశాఖపట్నం పశ్చిమ (చైతన్యరథం): పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని, ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని ప్రభుత్వ విప్, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గణబాబు వెల్లడించారు. సోమవారం నియోజకవర్గంలోని 89, 90, 91 మరియు 92 వార్డులలో పర్యటించిన ఆయన, అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడమే కాకుండా, వారిపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేస్తోందని తెలిపారు. మొత్తం రూ.9,46,172 విలువైన చెక్కులను అందించడం సంతోషంగా ఉందని, అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిచారని, అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అని ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# గ్రామీణ పశుసంపద అభివృద్ధికి ముందడుగు

**●సింగపురం పంచాయతీ కిష్టప్ప పేట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం (చైతన్యరథం): సింగపురం పంచాయతీ కిష్టప్పపేట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, పశుపాలకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్య ఆధారమని తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణపై కూడా దృష్టి పెట్టితే వారి ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశముందని అన్నారు. పశువుల ఆరోగ్యం బాగుంటేనే రైతులకు లాభం ఉంటుందని, అందుకే ప్రభుత్వం పశు వైద్య సేవలను గ్రామ స్థాయికి తీసుకువస్తోందని పేర్కొన్నారు. ఉచిత పశు వైద్య శిబిరాల ద్వారా పశువులకు అవసరమైన టీకాలు, చికిత్సలు అందించడంతో పాటు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. రైతులు ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకుని తమ పశుసంపదను రక్షించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందని, ముఖ్యంగా పశు సంవర్ధక రంగానికి మరింత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో పశువైద్య సేవలను మరింత బలోపేతం చేసి, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, పశు వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# "నీటి భద్రత - సాగు నీటి సంరక్షణ" : ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్రంలో గల ఎర్ర చెరువు వద్ద ప్రభుత్వ ఆదేశాలతో జల వనరుల శాఖ వద్ద నిర్వహించిన " నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత "కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నీటి భద్రత, రైతుల కొరకు చేపట్టిన ఈ బృహత్తర యజ్ఞంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం ద్వారా చెరువులు పునరుద్ధరణ పనులు, పూడికతీత పనులుతో చెరువులను సంరక్షించడంతో పాటు రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకొని క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరించవచ్చు అని, ప్రజలందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# మూలపేట పోర్టు నిర్వాసితుల కాలనీల్లో తాగునీటి సమస్యను 90 రోజుల్లో పరిష్కరిస్తాం

**●నీటి భద్రత సాగు నీటి సంఘాలు బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**●వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి**

**●నేరడి బ్యారేజ్‌కు గ్రీన్ సిగ్నల్ రావడం శ్రీకాకుళం జిల్లాకు చారిత్రాత్మక విజయం**



శ్రీకాకుళం (చైతన్యరథం): మూలపేట పోర్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ కాలనీలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సందర్శించారు. తొలుత నీటి భద్రత సాగు నీటి సంఘాలు బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి,కాలనీల్లో ప్రధానంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గుర్తించిన మంత్రి, మరో 90 రోజుల్లో తాగునీటి సౌకర్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కాలనీలో ఉప్పునీరు మాత్రమే అందుబాటులో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీటి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పేర్కొన్నారు. మానవాళికి అత్యంత అవసరమైనది నీరేనని, ప్రతి గ్రామంలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంచాలని, చెరువులు నింపాలని సూచించారు. రాష్ట్రంలోని 60 వేల నీటి సంఘాలు, 100 రోజుల వ్యవధిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అనేక గ్రామాల్లో 300 అడుగుల లోతుకు వెళ్లినా నీరు దొరకడం లేదని, మూడు నెలల్లో వర్షాకాలం ప్రారంభమయ్యే నేపథ్యంలో కనీసం మూడు మీటర్ల లోపలే నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. "భూమిలో నీరు ఉంటే అది రిజర్వ్ బ్యాంక్ లాంటిది" అని మంత్రి వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం జిల్లాలో గతంలో నిర్మించిన ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాయో పరిశీలించి, అవసరమైతే వాటిని మరమ్మతు చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు సాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వంశధార ప్రాజెక్టుపై మాట్లాడిన మంత్రి... 2014–19 మధ్య కాలంలో రిజర్వాయర్ పనుల్లో 96 శాతం పూర్తిచేశామని తెలిపారు. రిజర్వాయర్ కోసం ఐదు గ్రామాలను ఖాళీ చేయించి రూ.500కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం తరువాత వచ్చిన ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. నేరడి బ్యారేజ్ వివాదం 30 సంవత్సరాలుగా కొనసాగుతుండగా, తమ ప్రభుత్వం కోర్టులో 18 నెలలు పోరాడటంతో ట్రిబ్యునల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. ఇది శ్రీకాకుళం జిల్లాకు గొప్ప విజయమని, ఈ అంశంపై వైసీపీ నాయకులు ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో భారీ అవినీతి జరిగిందని, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. ఇప్పుడు బిల్లులు క్లియర్ చేసి పనులను తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం పూర్తైతే లిఫ్ట్ ఇరిగేషన్ అవసరం తగ్గుతుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని వృథా చేసిందని, కానీ తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా వృథా చేయదని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# భూగర్భ జల వనరులను కాపాడుకోవాలి

**●ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



నరసన్నపేట (చైతన్యరథం): పోలాకి మండలం, పిరువాడ పంచాయతీ, ఓదిపాడు గ్రామంలో "నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత "కార్యక్రమంలో భాగంగా పనులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూగర్భ జల వనరులను కాపాడుకోవాల్సిన అవసరం నేడు ఎంతో ఉందని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ నెల ఆరో తేదీ నుండి వంద రోజులు పాటు కొనసాగే దిశగా యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం చెరువులను పునరుద్ధరించడం, ప్రతి బొట్టు నీటిని సంరక్షించడం, భూగర్భ జలాలు పెంచుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, మన భవిష్యత్తుకు కోసం చేస్తున్న బాధ్యతయుతమైన పనిగా భావించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి రైతన్నకు మేలు చేద్దాం

**నీటి భద్రత సాగునీటి సంఘాలు బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్**



ఆముదాలవలస (చైతన్యరథం): ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టి రైతన్నలకు మేలు చేకూరేలా సాగు మరియు తాగునీటి కోసం ప్రభుత్వం నీటి భద్రత కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పీఏసీ ఛైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నీటి భద్రత సాగునీటి సంఘాలు బాధ్యత–100 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం కార్యక్రమాన్ని కూనరవికుమార్ ప్రారంభించారు. ఆమదాలవలస నియోజకవర్గంలో బూర్జ మండలంలో కాలపర్తి పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నీటి భద్రత" సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా 100 రోజుల ప్రత్యేక ప్రోగ్రామ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం 2026 ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూలై 25వ తేదీ వరకు కొనసాగనుందని, నీటి నిర్వహణలో పారదర్శకతతో పాటు ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని తెలిపారు. కాలువల శుభ్రపరిచే పనులు, చెరువుల పూడికల తీత, వాటి పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు ఈ 100 రోజుల ప్రోగ్రామ్‌లో భాగంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మేలు కలగడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత సమస్యలు గణనీయంగా తగ్గుతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, నియోజకవర్గానికి చెందిన నీటి సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

**●లొల్ల లాకుల వద్ద కలెక్టర్‌తో కలిసి వంద రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు**



కొత్తపేట (చైతన్యరథం): నీటి భద్రత, సంరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. సోమవారం లొల్ల లాకులు వద్ద కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి ఆయన ఆకుల రామకృష్ణ నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లొల్ల లాకుల వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారని ఆయన అన్నారు. నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, అటవీ, పశు సంవర్ధక శాఖలు కలిసి పాల్గొంటాయని, వంద రోజుల కార్యాచరణను నాలుగు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 6-15 తేదిలలో పనుల గుర్తింపు, ఏప్రిల్ 16-20 తేదిలలో పరిపాలనా అనుమతులు, ఏప్రిల్ 21- జూలై 9 తేదిలలో పనుల అమలు, జూలై 10-14 తేదిలలో నివేదికలు సమర్పణ జరుగుతుందన్నారు. సాగునీటి సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. చెరువులు, కాల్వలు శుభ్రపరిచే పనులు, కాల్వలు, చెరువులు, చెక్ డ్యాంలను మరమ్మతులు చేసి తొలకరి నీటి నిల్వకు సిద్ధం చేయడం ముఖ్యంగా జరుగుతుందన్నారు. ఫీడర్ ఛానెల్స్ క్లియర్ చేయడం, పూడికలు తొలగించడం, గుర్రపు డెక్క ఆకులను తొలగించడం వంటి పనులు ఈ కార్యక్రమంలో భాగంగా చేపడతామన్నారు. దీంతో వరద ముప్పు తగ్గడంతో పాటు నీటి నిల్వ పెరుగుతుందని తెలిపారు.

## మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం పెద్దపీట

**●పురపాలక సంఘంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శంకుస్థాపన**



పార్వతీపురం (చైతన్యరథం): పురపాలక సంఘంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. పురపాలక సంఘం బెలగాం నారాయణ స్కూల్ వద్ద గల స్మశానవాటికకు రహదారి, ప్రహరీ గోడ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. పది లక్షల రూపాయల వ్యయంతో స్మశాన అభివృద్ధికి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పురపాలక సంఘంలోని 30 వార్డుల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అన్నిటినీ దశల వారీగా కల్పిస్తామని అన్నారు. పట్నంలో కాలువల లేని ప్రాంతాల్లో 15 కోట్ల రూపాయలతో 22 కిలోమీటర్ల కాలువల నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ పావని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి

**●వర్షపు నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**●ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): వర్షపు నీటి సంరక్షణ ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. జీ.నా.జీ.దీ-2.0 కార్యక్రమంలో భాగంగా నారాయణపురం వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతలను పూడ్చే కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో భూగర్భ జలాలది కీలక పాత్ర అని పేర్కొన్నారు. అందువల్ల వర్షపు నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎక్కడైతే వర్షపు నీరు నిల్వ ఉండే అవకాశం ఉంటుందో అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి సమీపంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని తెలిపారు. భవిష్యత్తులో నీటి కొరత సమస్యలు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వాననీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇలా చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం, నీటి వనరులు అందించిన వారమవుతామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో ఎమ్మెల్యేకు సమర్పించారు. గ్రామాలకు సంబంధించిన పలు సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి వివిధ అంశాలపై ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వాటిని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నీటి భద్రతకు కూటమి సర్కార్ సుస్థిర బాటలు : ఎమ్మెల్యే మిరియాల



రంపచోడవరం (చైతన్యరథం): నీటి భద్రత కోసం కూటమి ప్రభుత్వం బృహత్తర యజ్ఞం చేస్తుందని ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశపు హాలులో సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు ఐటిడిఎ పీవో బచ్చు స్మరణరాజు అధ్యక్షతన నీటిభద్రత -సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంలో నీటి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత సంబశీధిత యత్రాంగంపై ఉందన్నారు. అనేకచోట్ల నీరు వృథాగా పోవటం మరికొన్ని చోట్ల నీటి ఎద్దడి ఏర్పడటం మన్యంలో చోటు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ముఖ్యంగా నీటి భద్రత సంరక్షణ కోసం భూగర్భ జలాల స్థాయిని పెంపుదల చేయాల్సిన బాధ్యతపై కూటమి ప్రభుత్వం రైతన్నల సాగునీటి కోసం మరియు ప్రజానీకానికి త్రాగునీటి కోసం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దీనిని సాగునీటి సంఘాల బాధ్యులు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. దీనిలో భాగంగా పోలవరం జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులు, జలాశయాలు వగైరా నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలు పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ఆయా నీటి సంరక్షణ కోసం వాటిని పునరుద్ధరణ చేయాల్సిన అవసరంపై వివరించారు. తద్వారా రైతాంగానికి కలిగే ప్రయోజనాలపై క్షుణ్ణంగా వివరించారు. పూడికతీతలు, అనుసంధాన కాలువల అభివృద్ధిపై సంబంధిత సిబ్బంది అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామస్థాయిలో నుండి ఏయే ప్రాంతాల్లో నీటి భద్రతపై అవసరం ఉందో కూటమి నాయకులు సంబంధిత అధికారులుతో ప్రతిపాదనలు చేయించాలని సూచించారు.

## జలధార - నీటి భద్రత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్, నెట్టెం రఘురాం



పెనమలూరు (చైతన్యరథం): నియోజకవర్గం, ఉయ్యూరు మండలం, గండిగుంట మూర్తిరాజుగూడెం ప్రాంతంలో 'జలధార – నీటి భద్రత' కార్యక్రమాన్ని పురస్కరించుకుని పంటకాలువల పూడికతీత పనులను పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వల సామర్థ్యాన్ని పెంపొందిస్తూ రైతులకు సమృద్ధిగా నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ప్రారంభించారని తెలిపారు. 100 రోజుల ప్రణాళిక వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని వారు పేర్కొన్నారు. అలాగే, 90వ దశకంలోనే వ్యవసాయంలో ఇజ్రాయెల్ సాంకేతికతను ప్రవేశపెట్టి, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించే విధానాలను రైతులకు పరిచయం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని గుర్తుచేశారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా 90% సబ్సిడీతో డ్రిప్ సేద్య పరికరాలు అందజేస్తూ, రైతులను ఆధునిక వ్యవసాయం వైపు నడిపిస్తున్నారని తెలిపారు. నాడు డ్రిప్ వ్యవసాయం నుంచి నేడు డ్రోన్ వ్యవసాయం వరకు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిన నాయకుడు చంద్రబాబునాయుడేనని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## గడువులోగా వినతులు పరిష్కరించాలి : ఎం.వి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం (చైతన్యరథం): ప్రజాదర్బార్‌కి వచ్చిన వినతుల పరిష్కారంలో సిబ్బంది జవాబుదారీగా ఉండాలని, నిర్దేశించిన గడువులోగా బాధితులకు సరైన సమాచారం ఇవ్వాలని, వారి సమస్యకి తగిన పరిష్కారం చూపాలని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం వి.ఎం.ఆర్.డి.ఎ కార్యాలయం 3వ అంతస్తు సమావేశ మందిరంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో ఆయా సమస్యపై చర్చించారు. వాటి పరిష్కారానికి చొరవ చూపాలని, పదే, పదే కార్యాలయానికి తిప్పవద్దని సూచించారు. గడువులోగా బాధితులకు వాటి వినతుల విషయమై మన విభాగం ద్వారా తీసుకున్న చర్యల గురించి వివరించాలని కోరారు.



## ఆరోగ్యమైన ఆహారంతోనే మెరుగైన సమాజం సాకారం

- ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం
- ప్రై-వేటు స్కూళ్కు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు అభివృద్ధి
- మచిలీపట్నంలోని జెడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): నాణ్యమైన భోజనం అందించడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజం సాకారమవుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం చిన్నాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల నుండి అభిప్రాయాలు సేకరించారు. వారితో కలిసి భోజనం చేశారు. స్కూల్లో సదుపాయాలు, తరగతుల బోధనల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యా వ్యవస్థను దేశానికి ఆదర్శంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాళల్లో ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు రోజుకొక మెనూతో భోజనం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పిల్లలు కూడా సంతోషంగా భోజనం చేయడం అత్యంత ఆనందంగా ఉంది.

**మధ్యాహ్న భోజన కోసం ఏటా రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**

పేద విద్యార్థులు భోజనం లేక విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఇప్పుడు ఏకంగా ఈ స్థాయికి చేరుకోవడం సంతోషకరం. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించాం. మధ్యాహ్న బోజనం కోసం ఏటా ఏకంగా రూ.2 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. విద్యార్థులు కడుపునిండా తిని ఆరోగ్యంగా ఉండాలన్నదే మధ్యాహ్న భోజన పథకం లక్ష్యం.

**మధ్యాహ్న భోజన కోసం ఏటా రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**

పిల్లలకు ఎన్సీఈఆర్టీ విద్యా విధానంలో సిలబస్ రూపొందించడం నుండి, అర్థమయ్యే రీతిలో బోధన ఉండేలా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కూడా ఏర్పాటు చేశాం. ఉపాధ్యాయుల కొరత లేకుండా కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 16 వేల మందిని నియమించాం. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నాం. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాం.

**ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది**

నాలెడ్జి కలిగిన సమాజాన్ని రూపొందించేలా రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో కీలకమైన మార్పులు తీసుకొచ్చాం. ప్రతి విద్యార్థి ఉద్యోగ, ఉపాధి రంగంలో మెరుగైన అవకాశాలు దక్కించుకునేలా మార్పు చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఉద్దేశ్యపూర్వకంగా విద్యార్థుల్ని ఫెయిల్ చేసి ఇబ్బందులు పెట్టారు. ఎయిడెడ్ స్కూల్స్‌ను దెబ్బతీశారు. స్కూల్స్ మెర్జింగ్ పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారు. కానీ నేడు ప్రభుత్వం ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించే లక్ష్యంతో నిత్యం పని చేస్తోంది.

## నీటి సంరక్షణతోనే రైతు భవిష్యత్ భద్రం

- టీడీపీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, గద్దె అనురాధ



నందిగామ (చైతన్యరథం): నియోజకవర్గంలో నీటి భద్రత, భూగర్భజలాల పునరుద్ధరణకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధలు తెలిపారు. సోమవారం సాయంత్రం జుజ్జూరు- చెన్నరావుపాలెం రోడ్డులో కాలువ పనులకు శుభారంభం చేసి, అనంతరం జెల్లీ విల్సన్ కళ్యాణ మండపంలో రైతులతో, నీటి సంఘాల చైర్మన్ లతో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... "భూగర్భజలాల పెంపు, నీటి సంరక్షణలో రైతులు, సాగు నీటి సంఘాల భాగస్వామ్యం ఎంతో కీలకం. ప్రతి చుక్క నీటిని కాపాడితేనే సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. 100 రోజుల కార్యక్రమంలో చెరువులు, కాలువల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌లు, రీచార్జ్ పిట్స్ నిర్మాణం, గ్రామ స్థాయి నీటి బడ్జెట్ వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. చెట్ల పెంపకం ద్వారా వర్షపాతం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ, "నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తే రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. నీటి సామర్థ్యాన్ని పెంచి రైతులకు సమృద్ధిగా నీటి భద్రత కల్పించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు.


## నీటి సంరక్షణే భవిష్యత్తుకు పునాది : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): నీటి వరుల సంరక్షణతో భవిష్యత్తును నిర్మించగలుగుతామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏటుకూరు రోడ్‌లోని చిన్నేరు కుంట చెరువు శుభ్రత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నీటి వనరుల సంరక్షణ భవిష్యత్తు తరాలకు పునాది వంటిదని చెప్పారు. రాష్ట్రంలో నీటి సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు నదులు అన్నసంధానమే ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలో 38 చెరువుల్లో ఇప్పటికే 19 చెరువులను పూర్తిగా నింపినట్లు వెల్లడించారు. నీరు- చెట్టు, నీరు -మీరు వంటి కార్యక్రమాల ద్వారా నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ "30 ఏళ్ల క్రితమే నీటిని ఆదా చేయలేని సమాజం భవిష్యత్తును నిర్మించలేదు" అనే నినాదంతో నీటి సంరక్షణకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యాముల నిర్మాణం, కాలువల పూడికతీత, చెరువుల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలతో నీటిని ఒడిసి పట్టుకుంటున్నట్లు వివరించారు. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా 1.26 లక్షల హెక్టార్ల భూమిని సాగులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

## గన్నవరం శాంతిభద్రతలపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సమీక్ష

- నేర నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశం



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా పోలీస్ అధికారులు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. సోమవారం ఉదయం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాలకు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా చట్టపరం గా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొంటూ ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించేలా చైతన్యం తీసుకురావాలని సూచించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా పనిచేయాలని చెప్పారు.

## త్వరలోనే విజయవాడ గ్రేటర్ విజయవాడ కావడం తథ్యం

- విజయవాడ సర్వమత సమ్మేళన నగరంగా విజయవాడ : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుంది, త్వరలోనే విజయవాడ గ్రేటర్ విజయవాడ కావటం తథ్యం అని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ తెలిపారు. కేశినేని ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో విజయవాడ గాయత్రి నగర్‌లోని మరనాత ఆలయ ప్రాంగణంలో గ్రేటర్ విజయవాడ పాస్టర్స్ ఫెలోషిప్‌కు సంఘ ఉపయోగార్థం అంతిమయాత్ర వాహనాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం అందజేశారు. వాహనాన్ని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు చేతుల మీదుగా ప్రారంభించి ఫెలోషిప్ ప్రతినిధులకు ఎంపీ శివనాథ్ అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... అన్ని మతాలను గౌరవించే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. విజయవాడ సర్వమత సమ్మేళన నగరంగా ఉందని, అన్ని మతాలకు చెందిన పండుగలు కులమతాలకు అతీతంగా జరుగుతాయన్నారు. ఇది విజయవాడ విశిష్టత అని తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం కోరే ప్రభుత్వం టీడీపీ కూటమి ప్రభుత్వం అని ఎంపీ అన్నారు. కూటమి ప్రభుత్వంలో క్రైస్తవులపై, క్రైస్తవుల ఆస్తులపై దాడులు జరిగిన పరిస్థితి లేదన్నారు. గత ప్రభుత్వంలో గుంటూరులో ఏ విధంగా క్రైస్తవుల ఆస్తులపై దాడులు జరిగాయో ప్రతి ఒక్కరూ చూశారన్నారు. అమరావతి రాజధానిగా పూర్తి స్థాయిలో పార్లమెంట్‌లో ఆమోదం పొందిందని, విజయవాడ కూడా త్వరలోనే గ్రేటర్ విజయవాడ అవుతుందన్నారు. అమరావతి ప్రాంతంలోని విజయవాడ అభివృద్ధి ఇక ఎవరు అడ్డుకోలేరన్నారు.

## చెరువుల పునరుద్ధరణతోనే జల భద్రత: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గ శావల్యాపురం మండలం కనుమర్లపూడి గ్రామంలో సోమవారం జరిగిన 'నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రొక్లైన్ నడిపి చెరువు పనులను లాంఛనంగా ప్రారంభించారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... భూగర్భ జల మట్టాలను పెంచడం మరియు నీటి సంరక్షణ నిర్మాణాలను చేపట్టడం. చెరువులు, కాలువల్లో పూడికతీత పనుల ద్వారా సాగునీటి వ్యవస్థను బలోపేతం చేయడం.ప్రతి గ్రామంలో నీటి వినియోగంపై అవగాహన కల్పిస్తూ 'గ్రామ నీటి బడ్జెట్'ను రూపొందించడం. నీటి పొదుపుపై సాగునీటి సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలని, భవిష్యత్ తరాల కోసం జల వనరులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జి.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి (చైతన్యరథం): నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం బోగోలు మండలం కడనూతల చెరువు వద్ద వంద రోజుల యాక్షన్ ప్లాన్ ను ఆయన ప్రారంభించారు. ముందుగా స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం జెసిబి కి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటిని భద్రప్రరచడం అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్సెప్ట్ అని, నీరు ఉన్న చోట దేవతా మూర్తులు వెలసి ఉంటారని, అలాంటి చోట నగరాలు అభివృద్ధి చెందుతాయని చంద్రబాబు నమ్మకం అని అన్నారు. రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారని ఆయన అన్నారు. నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, అటవీ, పశు సంవర్ధక శాఖలు కలిసి పాల్గొంటాయని, వంద రోజుల కార్యాచరణను నాలుగు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాశగేశ్వర రావు, నీటి పారుదల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు..

# సాగునీటి, తాగునీటి సమస్యల పరిష్కారానికి సువర్ణావకాశం

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



కలిగిరి (చైతన్యరథం): కలిగిరి మండలం తూర్పు గుడ్లదొన గ్రామంలో చెరువు వద్ద నిర్వహించిన "నీటి భద్రత -- నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయగిరి నియోజకవర్గంలో మొత్తం 149 చెరువులకు 149 మంది నీటి సంఘ అధ్యక్షులను నియమించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ అధ్యక్షుల ఆధ్వర్యంలో చెరువుల మరమ్మత్తులు, పూడికతీత పనులు సమర్థవంతంగా చేపట్టబడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన 100 రోజుల గడువులో ఈ పనులను పూర్తి చేయడం ద్వారా నియోజకవర్గంలో తాగునీటి, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే, అధికారులు, ప్రజాప్రతినిధులు, నీటి సంఘాల అధ్యక్షులు అందరూ సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమస్యాత్మక చెరువులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి, సమయానికి పూర్తి చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని అన్నారు. చెరువులను కేవలం నీటి నిల్వ కేంద్రాలుగానే కాకుండా, గ్రామాల అభివృద్ధికి మూలాధారంగా మార్చాలని పిలుపునిచ్చారు.

# ప్రతి నీటిబొట్టునూ ఒడిసిపట్టుకుందాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కలెక్టర్ ఎం విజయ సునీత నీటి భద్రత నీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండలంలోని వేమలకోట చెరువు వద్ద కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నీటి సంఘాలు నీటిని ఏరకంగా పొదుపు చేయాలో నేర్చుకోవాలని పాటించాలని అన్నారు. ఈ సంవత్సరంలో అధిక వర్షపాతంతో అత్యంత వేణుకుబడిన మార్కాపురం జిల్లాలో కూడా సమృద్ధిగా వర్షాలు కురిసాయని వచ్చే సంవత్సరకాలంలో వెలిగొండ ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తి చేసి ప్రతి ఒక్కరికి త్రాగునీరు సాగునీరు అందిస్తామని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రత్యేక దృష్టితో పూర్తి చేయాలని చూస్తున్నారని రెండు నెలల కాలంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు ఆరోసారి వెలుగొండ ప్రాజెక్టు సందర్శన కోసం విచ్చేస్తున్నారని దీన్ని బట్టి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టుపై ఉన్న చిత్తశుద్ధి తెలుస్తోందని అన్నారు.

# నీటి భద్రతతోనే సుభిక్షం

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): "నీటి భద్రతతోనే సుభిక్షమని" గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. భూగర్భ జలాల పరిరక్షణ సాగునీటి వనరుల బలోపేతమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జలవనరుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత" 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం, కంచిపల్లె గ్రామంలోని రంగారెడ్డి చెరువు వద్ద సాగునీటి సంఘ నాయకులు రైతులు, అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి నుంచి జూలై 14, 2026 వరకు సాగే ఈ 100 రోజుల ప్రణాళిక ద్వారా నియోజకవర్గంలోని ప్రతి నీటి వనరును పునరుద్ధరించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, నీటి కొరతను అధిగమించేందుకు సాగునీటి సంఘాలు మరియు రైతులు భాగస్వామ్యంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. చెరువులు, కాలువల పునరుద్ధరణ చేయాలని పూడికతీత పనుల ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం. భూగర్భ జలాల పెంపునకు, ఇంకుడు గుంతలు మరియు చెక్ డ్యామ్ ల ద్వారా భూగర్భ జల మట్టాలను మెరుగుపరచవచ్చునని, సమీకృత నీటి నిర్వహణ ద్వారా గ్రామ స్థాయిలో నీటి బడ్జెట్‌ను రూపొందించి, నీటి వృథాను అరికట్టవచ్చునని, జలవనరుల పరిసరాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు.



# నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత

## దర్శి టీడీపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): దర్శి మండలం, పోతకమూరు గ్రామ చెరువు వద్ద "నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో దర్శి టీడీపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఇరిగేషన్ అధికారులు బి. పూర్ణ చందు డిఈఈ, ఎం. సుబ్బారావు ఏఈ తాళ్లూరు మండలం నోడల్ ఆఫీసర్, వై. విజయరత్నం ఏఈ దర్శి మండలం నోడల్ ఆఫీసర్, బి. రవీంద్ర రెడ్డి ఏఈఈ కురిచేడు మండలం నోడల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

### పుంగనూరులో...

**పుంగనూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టిన నీటి భద్రత కార్యక్రమంలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలో పుంగనూరు రూరల్ మండలం ప్రసన్నయ్య గారి పల్లె వద్ద చెరువులకు నీళ్లు వెళ్లే సప్లై ఛానల్ లో పూడిక తీత మరియు ముళ్లపదలు తొలగి తొలగింపు కార్యక్రమంలో కార్యక్రమాన్ని చల్లా రామచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు రూరల్ అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# చెరువుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు

## చెరువుల పునరుద్ధరణ పనులను ప్రారంభంలో గూడూరి ఎరిక్షన్ బాబు

దోర్నాల, (చైతన్యరథం): మండలం చిన్నగుడిపాడు గ్రామంలో చెరువులు కాలువల పునరుద్దరణ పనులకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. చెరువు నీటిని ఒడిసిపట్టి భవిష్యత్తులో నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ చర్యలను ప్రారంభించిందని అందులో భాగంగానే చెరువుల అభివృద్ధికి పునుకున్నామని ఎరిక్షన్ బాబు తెలిపారు. అనంతరం నీటి సంఘం అధ్యక్షులను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు షేక్ మాబు, అధికారులు, మండల టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు పూడికతీత డ్రైవ్

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు మార్గదర్శకత్వంలో, డివిజన్ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానికుల ఫిర్యాదుల మేరకు 47వ డివిజన్ పరిధిలోని 52, 53, 54 బూత్‌లలో కుక్కలగుంట, సచివాలయం ఏరియా, రాజేంద్రనగర్, చిన్న మహాలక్ష్మీ గుడి సెంటర్, ఉయ్యాల కాలువ ప్రాంతాల్లో భారీ పూడికతీత పనులు చేపట్టారు. స్థానికుల సమస్యలపై స్పందించిన డాక్టర్ గణేష్ కుమార్, శానిటేషన్ ఇంచార్జ్ వేమిరెడ్డి అశోక్ రెడ్డికి సమాచారం అందించగా, పారిశుధ్య సిబ్బంది తక్షణమే డీ సిల్టింగ్ కార్యక్రమం, దోమల మందు స్ప్రే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, డివిజన్ ఉపాధ్యక్షులు మధనంబేటి మునిశేఖర్, బూత్ ఇంచార్జులు కంచి కృష్ణ, కంచి రాధాకృష్ణ, ఉండ్రాళ్ల ప్రతాప్ పాల్గొన్నారు.



# కరవు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం



డోన్ (చైతన్యరథం): సాగు నీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మండలంలోని వెంకటాపురం చెరువును సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు ప్రస్తుత పరిస్థితులు, నీటి నిల్వ సామర్థ్యం, మరమ్మతుల అవసరాలు, భూగర్భజలాల స్థితిగతులపై అధికారులకు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నీటి భద్రతను బలోపేతం చేస్తేనే

## ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వెల్లడి

వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా కరవురహితంగా మార్చడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూగర్భ జలాల అందుబాటును పెంచే దిశగా ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలు నిర్ణయించినట్లు తెలియజేశారు. వేసవికంటే ముందుగా భూగర్భజలం 6 మీటర్ల లోపల అందుబాటులో ఉండాలన్నారు. వర్షాకాలం పూర్తయ్యే నాటికి ఈ లోతు 3 మీటర్లకు చేరేలా చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ కోసం ప్రత్యేకంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించామని, దీనిలో భాగంగా వాటర్ బడ్జెట్, వాటర్ ఆడిట్ నిర్వహణచెరువులు, కాల్వలు, చెక్‌డ్యాంలు పునరుద్ధరణ నీటి నిల్వ సామర్థ్యం పెంపు భూగర్భజలాల రీచార్జ్‌పై ప్రత్యేక దృష్టి వంటి కీలక కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలిపారు.

# రూ.2.95 కోట్లతో భూగర్భ జలాల పెంపునకు చర్యలు

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్



పుట్టపర్తి (చైతన్యరథం): జల భద్రత మన భావిభవిష్యత్తు తరాలకు పూర్తి భద్రత అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మండలంలోని బీడుపల్లి క్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలో ప్రవహిస్తున్న వంక పనులను సోమవారం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జలదార పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు పనులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా కాలువ పనుల వద్ద పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 2.95 కోట్లతో జలధార పథకం ద్వారా 64 పనులను గుర్తించి భూగర్భ జలాల పెంపు కార్యక్రమాన్ని రాష్ట్ర ఇరిగేషన్ ద్వారా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 193 చెరువులను నీటితో నింపే కార్యక్రమానికి రూ.800 కోట్లతో పనులు ప్రారంభించామని,తొలి విడతగా రూ.40 కోట్లు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరైనట్లు తెలిపారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ను 30 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. ఇందులో ఇరిగేషన్ తో పాటు పండ్లతోటలు డ్రిప్పు , స్ప్రింకర్లు డ్రోన్లు తదితర వ్యవసాయ పరికరాలను రాయితీతో అందించి ఉద్యాన హబ్ గా మార్చే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సువర్ణ , పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల తహసీల్దారు కళ్యాణ్, ఇరిగేషన్ ఈ ఈ గురుమూర్తి, డీఈ గంగాధర్, గంగాద్రి, ఇరిగేషన్ జేఈలు జమునాబాయి, సుధాకర్ రాజు, కూటమి పార్టీల నాయకులు శ్రీరాం నాయక్, మనోహర్ అంబులెన్స్ రమేష్ పాల్గొన్నారు.

# నీటి భద్రత కోసం వంద రోజుల ఉద్యమం!

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ రాష్ట్ర చరిత్రలో ఒక సాహసోపేతమైన ముందడుగు అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి సంఘాలను మళ్లీ క్రియాశీలం చేస్తూ, సుమారు 60 వేల మంది సభ్యులను ఈ జల సంరక్షణ ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం అధికార వికేంద్రీకరణకు నిదర్శనమన్నారు. వేసవి ఎండలు మండుతున్నప్పుడే, యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టి, వర్షాకాలం వచ్చే నాటికి ప్రతి నీటి చుక్కను భూమి పొరల్లోకి పంపాలనే లక్ష్యమని వెల్లడించారు. జలధార' స్ఫూర్తితో వాగులు, వంకలను అనుసంధానిస్తూ, ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా క్షేత్రస్థాయిలో యంత్రాంగం కదలాలని పిలుపునిచ్చారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా ప్రతి చుక్కను సమర్థంగా వాడుకుంటూ, సాగునీటి సంఘాలే చోదక శక్తిగా ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపించాలన్నారు. టీడీపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి , నీటి సంఘాల నాయకులు, రూరల్ మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకుందాం

## రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

రాప్తాడు (చైతన్యరథం): కరవు జిల్లా అయిన మన ప్రాంతంలో నీరు బంగారం కన్నా విలువైందని, దానిని ఒడిసి పట్టుకుందామని రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార, నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆమె నియోజకవర్గంలో ప్రారంభించారు. చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామంలో చెరువు వద్ద రైతులు, సాగునీటి సంఘాలతో సమావేశమై.. ఎలాంటి చర్యలు చేపట్టాలన్నది చర్చించారు. చెరువుకు నీరు తీసుకుని రావడం దగ్గర నుంచి ఎలా వినియోగించుకోవాలన్న దానిపై 100రోజుల ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో నీటి చెట్టు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు రామగిరి మండలం కుంటిమద్దిలో ప్రారంభించారని.. ఇప్పుడు అలాంటి కార్యక్రమాన్నే యాడికిలో ప్రారంభించారన్నారు. హంద్రీనీవా ద్వారా శ్రీశైలం నుంచి ఇక్కడికి వరకు నీరు



వస్తోందంటే కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. ముఖ్యంగా వర్షం వచ్చినప్పుడు నీటిని నిలుపుకుని భూమిలో భద్రంగా దాచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సరైన ప్రణాళికతో ప్రభుత్వానికి నివేదిక పంపితే కచ్చితంగా నిధులు వస్తాయన్నారు. ముష్టికోవెల చెరువుకు 75లక్షలు, కనుముక్కల చెరువుకు 27లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ముందుకు నడిపించాలని సూచించారు.

వెల్దుర్తి-యర్రోనిపల్లి రోడ్డు సమస్యకు ఎమ్మెల్యే పరిటాల సునీత పరిష్కారం చూపించారు. రూ.3.43కోట్లతో నిర్మించిన ఈ రోడ్డును ఆమె సోమవారం సాయంత్రం ప్రారంభించారు.



# నీటి భద్రత కోసం నిరంతర యజ్ఞం

## నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

నందికొట్కూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని జూపాడు బంగ్లా మండలం తంగడంచ గ్రామంలో పెద్ద కుంట చెరువు దగ్గర నిర్వహించిన "జలధార, నీటి భద్రత" కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది నీటి భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న బృహత్తర యజ్ఞం అన్నారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని నిల్వ చేయాలి, జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలి అన్నారు. ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టేలా చూడాలని చంద్రబాబు స్పష్టంచేశారు "రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. ప్రతి నీటి చుక్కనూ సంరక్షించడం, ప్రతి ఎకరాకూ నీరందించడం, ప్రతి రైతుకూ భరోసా ఇవ్వడంలో సాగునీటి సంఘాలు డ్రైవింగ్ ఫోర్సుగా ఉండాలన్నారు. నీటి భద్రత కోసమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దానిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో: పిక్కిలి శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, కట్ట పరమేశ్వర్ రెడ్డి, ప్రసన్న రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వీరా మిద్దె నీలమ్మ, వేణుగోపాల్ రెడ్డి, రవికాంత్, నాగిరెడ్డి, ప్రభుత్వ అధికారులు రైతులు మండల నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వాగులు, వంకలు, చెరువుల అనుసంధానం

## ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు

ధర్మవరం, (చైతన్యరథం): ఆనాటి ప్రధాని వాజ్‌పేయి నదుల అనుసంధానం చేయాలని కలలు కన్నారని.. దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు సాధ్యం చేసి చూపించారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార, నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ధర్మవరం రూరల్ మండలం గొట్లూరు గ్రామంలో ఈ కార్యక్రమం వందల మంది రైతులు మధ్య ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల సభ్యులు, టిడిపి నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెరువు వద్ద వంద రోజుల నీటి ప్రణాళిక పై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎక్కడో శ్రీశైలంలో ఉన్న కృష్ణా జలాలు ముదిగుబ్బ వరకు వస్తున్నాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి అన్నారు. కృష్ణా జలాలు మన ప్రాంతానికి రావడానికి కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నారన్నారు. రానున్న పది రోజుల్లో చెరువుల అభివృద్ధికి ఏం చేయాలన్నది ప్రణాళిక రచించాలని.. ఆ తర్వాత 90 రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలన్నారు. మొత్తం వంద రోజుల ప్రణాళికతో వచ్చే వర్షాకాలం నాటికి మంచి ఫలితాలు ఉండే విధంగా చూసుకుందామని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాలతో పాటు ప్రజలంతా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.



# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని పోట్టేపాలెం గ్రామం, స్వర్ణాల చెరువు నందు నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. చెరువు పనులను గుర్తించడం, అనుమతులు మంజూరు చేయించడం, పనులు చేయడం, నివేదికలు, పత్రాలను సమర్పించడం, చేసిన పనులను ప్రజలందరికీ తెలియజేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా, భారీ వర్షాలు కురిసినా వర్షపు నీటిని చెరువులోకి చేరే విధంగా చేయడం, రైతులకు మేలు జరిగేలా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడి భూగర్భ జలాలు కూడా పెరుగుతాయన్నారు. చిన్నపాటి సాగునీటి చెరువుల పునరుద్ధరణ మరమ్మతు పనులు, చెరువులకు నీరు చేరే కాలువలను శుభ్రపరచడం, చెరువు కట్టలను బలోపేతం చేయడం, సమీపంలోని ఉన్న కాలువలను పై భాగపు చెరువులతో అనుసంధానం చేయడం, వరద నీరు వర్షపు నీరు చెరువుల్లోకి మళ్ళించే చర్యలు తీసుకోవడం, పచ్చదనం పెంపు కార్యక్రమాలు చేపట్టడం, కొత్త నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయడం, ప్రతి గ్రామానికి నీటి భద్రత ప్రణాళిక నీటి బడ్జెట్ సిద్ధం చేయడం, లక్ష్యమన్నారు.



# అగ్రరాజ్యంలో అమరావతి సంబరాలు

## అమెరికా రాజధాని ప్రాంతంలో ప్రవాసాంధ్రుల హర్షాతిరేకాలు

**వర్జీనియా (అమెరికా):** ఆంధ్ర రాష్ట్ర శాశ్వత, ఏకైక రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన బిల్లును స్వాగతిస్తూ అమెరికా రాజధాని ప్రాంతంలోని ప్రవాసాంధ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో ఎన్ఆర్ఐ టీడీపీ ప్రముఖ నేత యాష్ బొద్దులూరి మాట్లాడుతూ... 'ఐదేళ్ల పాటు చీకటి పాలన సాగించిన దుష్ట పాలకులకు గత ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. అయినా వారు తమ పద్ధతి మార్చుకోకుండా మావిగన్ అంటూ కొత్త డ్రామాలకు తెరదీశారు. వారి కుట్రలకు పార్లమెంటు శాశ్వతంగా చెక్ పెట్టింది' అన్నారు. మన రాష్ట్ర యువత భవితకు వేదిక అమరావతి వేదిక కానుందని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజధానిగా అమరావతి అవతరించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమ సమన్వయకర్త భానుప్రకాష్ మాగులూరి మాట్లాడుతూ... 'ఐదు కోట్ల ఆంధ్రుల కోసం అమరావతి రైతులు వారి భూములను త్యాగం చేశారు. స్వచ్ఛందంగా భూములు ఇవ్వడమే కాకుండా గత పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా 1,631 రోజులు (2019 డిసెంబరు 18 నుంచి 2024 జూన్ 12 వరకు) పోరాడారు. ఇలాంటి కష్టం దేశంలో ఏ రైతు బిడ్డకూ రాకూడదని రాజధాని ప్రాంత ప్రవాస భారతీయుల తల్లిదండ్రులు అన్నారు' అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వెంకట్, మురళీకృష్ణ కట్ల, రమేష్ అవిర్నేని, ఫణి యలమంచిలి, హనుమంతరావు యంపరాల, అభిరామ్ కందుల, కృష్ణమోహన్ జంపాల, కిషోర్ కొడాలి, వెంకటేశ్వర్రావు సామినేని, నరేంద్ర, సీతారామారావు ఎండూరు, సుబ్బారావు చిట్యాల, చంద్రనాథ్ నంబూరు, కామేశ్వరరావు కొత్తూరు, అమరలింగం చనుమోలు, మల్లికార్జునరావు పుట్రేవు, రామ్మోహన రావు చిలకలపూడి, గోవర్ధన్ పాల్గొన్నారు.










## బ్రిస్బేన్‌లో మిన్నంటిన జై అమరావతి నినాదాలు

**బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా):** ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలు అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా మద్దతు తెలుపుతూ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. దేశభక్తి నినాదాలు చేస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు జరిపారు. ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో బ్రిస్బేన్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలు అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తిస్తూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. బ్రిస్బేన్లో ఉన్న తెలుగు కుటుంబాలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఐక్యత చాటారు. ఈ కార్యక్రమాన్ని గూడూరు రామకృష్ణ సమన్వయం చేశారు. అమరావతి నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకమని, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా నడిపించే ప్రధాన కేంద్రంగా నిలుస్తుందని ప్రవాసాంధ్రులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలన్నారు. విదేశాల్లో ఉన్నా మాతృభూమి పట్ల ఉన్న బాధ్యతను మరవకూడదన్నారు. అమరావతి నిర్మాణానికి మద్దతు తెలపాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి పాల్గొన్న వారిలో ఆనందం నింపడమే గాక బ్రిస్బేన్‌లోని తెలుగు సమాజ ఐక్యతను ప్రతిబింబించింది. అమరావతి రాజధాని కోసం తమ మద్దతు ఎల్లప్పుడూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైట్ల హరి, బోదెపుడి నగేష్, ఈదర అనురాధ, డాక్టర్ బోదెపుడి నాయుడు, రాచా నరేష్, గుత్తా రంగరావు, గిరిధర్, గౌతమ్, ఎర్రమంచు శివ, కృష్ణ, అన్నే శశి, అన్నే శాంతి, జనసేన అభిమానులు దీపక్, హేమనాయుడు, గనిశెట్టి కులదీప్ పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ వేడుకలు అందరిలో గర్వభావాన్ని, ఐక్యతను మరింత బలపరిచాయని చెప్పారు.

## మెల్బోర్న్‌లో విజయోత్సవం

**మెల్బోర్న్ (ఆస్ట్రేలియా):** ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధ గుర్తింపు లభించిన సందర్భంగా ఎన్ఆర్ఐ టీడీపీ మెల్బోర్న్ విభాగం ఆధ్వర్యంలో కూటమి కార్యకర్తలు విజయోత్సవం నిర్వహించారు. వారంతా కలిసి సంప్రదాయ ముగ్గులతో "మన అమరావతి – మన రాజధాని" అనే సందేశాన్ని ఆవిష్కరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎన్ఆర్ఐ టీడీపీ మెల్బోర్న్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ప్రజా రాజధాని అమరావతికి మద్దతుగా నిలిచిన దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నేత, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మస్కట్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన

**మస్కట్ (గల్ఫ్):** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత లభించడంపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఒమన్ దేశ రాజధాని మస్కట్‌లో ఎన్నారై టీడీపీ విభాగం ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ వేడుకలో మస్కట్‌లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరావతికి మద్దతుగా నినాదాలు చేస్తూ సంఘీభావం ప్రకటించారు. ఐదేళ్ల నిరీక్షణ తర్వాత రాజధాని నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోవడం శుభపరిణామమని వారు కొనియాడారు. రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభమై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శన అమరావతిపై ప్రవాసులకు ఉన్న మక్కువను చాటిచెప్పింది.



తెలుగు సంస్కృతి చాటేలా... 'టాస్క్' ఆధ్వర్యంలో

# 18న భారీ ఉత్సవం

**సౌత్ కరోలినా:** అమెరికాలోని సౌత్ కరోలినాలో ఉన్న తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్ కరోలినా ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. బ్లైత్‌వుడ్‌లోని వెస్ట్‌వుడ్ హైస్కూల్ వేదికగా ఈ నెల 18న వేడుకలు జరగనున్నాయి.




తెలుగు వారి సంస్కృతిని చాటిచెప్పేలా ఈ ఉత్సవాల్లో విభిన్న కార్యక్రమాలను రూపొందించారు.

కనువిందు చేసే సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు వారి సంప్రదాయ వంటకాలతో కూడిన విందు భోజనం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

సమయం: ఏప్రిల్ 18, శనివారం, మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం.

ఈ వేడుకకు సంబంధించి ఆన్‌లైన్ టికెట్ల విక్రయం ఏప్రిల్ 11న ముగియనుంది.

ప్రవేశ రుసుము: 12ఏళ్లలోపు పిల్లలకు ఉచిత ప్రవేశం. 13 ఏళ్లు పైబడిన వారికి $25 టికెట్ ధరగా నిర్ణయించారు.

టాస్క్ సభ్యత్వం: టాస్క్ సభ్యత్వం పొందిన వారికి ఈ వేడుకకు ప్రవేశం పూర్తిగా ఉచితం.

ఏప్రిల్ 11 తర్వాత ఆఫర్లు ముగుస్తాయని... వేదిక వద్ద ఎలాంటి టికెట్లు లభించవని నిర్వాహకులు స్పష్టం చేశారు. కాబట్టి ఆసక్తి గల వారు ముందే క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.

వేదిక: Westwood High School, 180 S-40-1694, Blythewood, SC 29016.

సౌత్ కరోలినాలోని తెలుగు వారందరూ ఈ వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని టాస్క్ టీమ్ కోరుతోంది. మరింత సమాచారం కోసం (803) 200–2624 నంబరును సంప్రదించవచ్చు.

వాషింగ్టన్ మేయర్ రేసులో

# ప్రవాస భారతీయురాలు

## అభ్యర్థిత్వానికి అర్హత సాధించిన రిని

**వాషింగ్టన్ డీసీ:** అమెరికా రాజకీయాల్లో ప్రవాస భారతీయులు మహిళలు సత్తా చాటుతున్నారు. వాషింగ్టన్ డీసీ మేయర్ ఎన్నికల చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. మేయర్ బరిలో నిలిచిన మొట్టమొదటి దక్షిణాసియా మహిళగా 31 ఏళ్ల రిని సంపత్ నిలిచారు. తమిళనాడులో జన్మించిన రిని... ఏడేళ్ల వయసులో తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వలస వెళ్లారు. ఇప్పుడు అక్కడి అత్యున్నత నగరపాలక పదవి కోసం పోటీ పడుతూ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు.



డెమొక్రాటిక్ పార్టీకి చెందిన రిని సంపత్ ప్రస్తుతం ప్రభుత్వ కాంట్రాక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మేయర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అవసరమైన నామినేషన్ అర్హతను ఆమె ఇప్పటికే సాధించారు. యువత, వలసదారుల ప్రతినిధిగా ఆమె బరిలోకి దిగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**ప్రజా సమస్యలే ప్రధాన అజెండా:**

రిని సంపత్ తన ఎన్నికల ప్రచారం కోసం 'ఫిక్స్ ది బేసిక్స్' (Fix the Basics), 'ఒక కొత్త డీసీ' (A New DC) అనే బలమైన నినాదాలను ఎంచుకున్నారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న కనీస సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి ఉన్నానని ఆమె ప్రకటించారు.

**ప్రధాన హామీలు:**

– రహదారులపై ఉన్న గుంతలను పూడ్చి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం.

– పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి సామాన్యుడికి ఊరటనివ్వడం.

– నగర పాలనలో జవాబుదారీతనం పెంచి పారదర్శకమైన వ్యవస్థను తీసుకురావడం.

31ఏళ్ల వయసులోనే ఇంతటి కీలకమైన ఎన్నికల్లో పోటీ చేస్తున్న రిని సంపత్ విజయం సాధిస్తే... అమెరికాలోని మరో ప్రధాన నగరానికి భారత సంతతి వ్యక్తి నాయకత్వం వహించినట్లవుతుంది.

న్యూజెర్సీ తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో

# మే 3న ఉగాది వేడుకలు

**న్యూజెర్సీ:** న్యూజెర్సీలోని తెలుగు కళా సమితి (TFAS) ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు' మే 3వ తేదీన రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో అట్టహాసంగా జరగనున్నాయి.




ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్, ప్రముఖ సంగీత దర్శకులు, గాయకులు ఆర్పీ పట్నాయక్, 'పద్మభూషణ్' డాక్టర్ నోరి దత్తాత్రేయుడు (ప్రపంచ ప్రఖ్యాత ఆంకాలజిస్ట్) ముఖ్య అతిథులుగా, ఉపేంద్ర చివుకుల గౌరవ అతిథిగా పాల్గొంటారు. 'తిరుప్పావై కోకిల' మంజులశ్రీ పంచాంగ శ్రవణం చేస్తారు. 'అమృత స్వర బ్రహ్మ' డాక్టర్ టి.శరత్‌చంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శన. ప్లేబ్యాక్ సింగర్స్ శ్రీకాంత్ సందుగు, మనోజ్ఞ బెల్లంకొండ, ధృతి కామరాజు, ఎస్ఎస్‌వీ ప్రసాద్ తమ గాత్ర మాధుర్యంతో అలరించనున్నారు. తెలుగు రామాయణాల విశిష్టతపై ప్రసంగం, కామెడీ స్కిట్స్, పురుషులు, మహిళలకు ప్రత్యేక ర్యాంప్ షో.

**టీఎఫ్ఏఎస్ నిర్వాహక బృందం (2024-26):** మధు అన్న, వెంకట సత్య టాటా, వాణి కునిశెట్టి, లోకేందర్ గిరకల, శేషగిరి రావు కంభంమెట్టు, లతాదేవి మాదిశెట్టి, అరుంధతి శాఖెల్లి, వరలక్ష్మి రాధాకృష్ణ, ప్రసాద్ ఊటుకూరు

**సమయం:** మే 3 (ఆదివారం), సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు.

**వేదిక:** Royal Albert Palace, 1050 King Georges Post Rd, Fords, NJ 08863.

ఈ వేడుకలో జూన్ 2026 నుంచి మే 2028 వరకు బాధ్యతలు చేపట్టే నూతన టీఎఫ్ఏఎస్ టీమ్‌ను పరిచయం చేస్తారు. జూన్ 2024 నుంచి మే 2026 వరకు సహకరించిన దాతలను ఘనంగా సన్మానిస్తారు. హాజరయ్యే అతిథులందరికీ పసందైన తెలుగు భోజనం ఏర్పాటు చేస్తారు.



# సమాజాభ్యుదయం పుస్తకాలతోనే సాధ్యం

## ప్రముఖ సాహితీవేత్త, కవి డాక్టర్ జంధ్యాల జయకృష్ణ బాపూజీ

**డల్లాస్:** నాగరిత సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా మంచితనం, మానవత్వం, సంస్కారవంతమైన సమాజాభ్యుదయం పుస్తకాలతోనే సాధ్యమవుతుందని ప్రముఖ సాహితీవేత్త, కవి డాక్టర్ జంధ్యాల జయకృష్ణ బాపూజీ పేర్కొన్నారు. అమెరికాలోని డల్లాస్ నగరం మెలీసాలోని ఎన్‌వీఎల్ స్మారక తెలుగు గ్రంథాలయంలో జరిగిన పుస్తక ప్రదానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రవాస భారతీయుడు నలజుల నాగరాజు ఆయన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం తెలుగు లైబ్రరీ నెలకొల్పి పుస్తక సేవ చేయడం అభినందనీయమన్నారు. శుభం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త పోణంగి గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రముఖ ఆధ్యాత్మిక గ్రంథకర్త పింగళి పాండురంగారావు ఒంగోలు నుంచి పంపిన రూ.10వేలు విలువైన స్వీయ రచనలను అతిథులు ఎన్‌వీఎల్ లైబ్రరీ స్థాపకుడు నలజుల నాగరాజుకు అందచేశారు. ప్రముఖ కవయిత్రి డాక్టర్ బల్లూరి ఉమాదేవి తన స్వీయ రచనలను లైబ్రరీకి బహూకరించి ప్రసంగించారు. మరో ప్రముఖ రచయిత్రి సింధుమాధురి తన వద్ద వున్న విలువైన పుస్తకాలను బహూకరిస్తానని ప్రకటించారు. శుభం ఫౌండేషన్ డైరెక్టర్ విజయ్ తడపనేని, తానా ప్రతినిధి మల్లి వేమన, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ్ కఠారి, డాక్టర్ ఫణి, కవి జంధ్యాల శ్రీనాథ్, రిటైర్డ్ హెడ్మాస్టర్ పురుషోత్తమ రెడ్డి, భరత్, వెంకట్ చెరుకూరి, అవనీంద్ర లింగా, కిరణ్ మువ్వా, నాగరాజు కుటుంబ సభ్యులు సునీత, గణేష్, గాయత్రి, కవిత, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు

# ప్రోత్సాహం అభినందనీయం

## 'తెలుగు టైమ్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2026' వెబ్‌సైట్ ఆవిష్కరణలో రిటైర్డ్ ఐఏఎస్ ఎస్‌కే జోషి






**హైదరాబాద్:** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి తెలుగు టైమ్స్ మీడియా సంస్థ అవార్డులను అందజేయాలని సంకల్పించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి అన్నారు. హైదరాబాద్ దసపల్లా హోటల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 'తెలుగు టైమ్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్–2026' వెబ్‌సైట్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ వేడుకు ఐజీబీసీ నేషనల్ చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి, 'క్రెడాయ్' ప్రెసిడెంట్ ఎన్.జయదీప్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

**ఎన్ఆర్ఐలకు భరోసా-రియల్ ఎస్టేట్ సూచనలు:**

క్రెడాయ్ ప్రెసిడెంట్ జయదీప్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఎన్ఆర్ఐలు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టేటప్పుడు కేవలం రేరా (RERA) అనుమతి ఉన్న కంపెనీలనే ఎంచుకోవాలి. అప్పుడే వారి పెట్టుబడికి భద్రత ఉంటుంది." అన్నారు.

ఐజీబీసీ నేషనల్ చైర్మన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణానికి మేలు చేసే 'గ్రీన్ బిల్డింగ్' విధానాలను ప్రచారం చేయాలని, అలాగే కొత్తగా వచ్చే స్టార్టప్‌లకు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు మీడియా మద్దతు ఇవ్వాలని కోరారు.

అమృతా గ్రూప్ డైరెక్టర్ పృథ్వీరాజ్ రెడ్డి మాట్లాడుతూ.. తాము నిర్మించే విల్లాలు పర్యావరణహితంగా ఉంటాయని, కస్టమర్లతో అనుబంధాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

**తెలుగు టైమ్స్ 2.0-అంతర్జాతీయ విస్తరణ:**

ఎడిటర్ చెన్నూరి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ... తెలుగు టైమ్స్ ఇ–పేపర్, పోర్టల్, యూట్యూబ్ ఛానెల్ ఇప్పుడు లక్షలాది మందికి చేరువయ్యాయని తెలిపారు. 'తెలుగు టైమ్స్ 2.0'లో భాగంగా పత్రికను త్వరలోనే యూకే, ఆస్ట్రేలియా, సింగపూర్, గల్ఫ్ దేశాలకు విస్తరిస్తామని ప్రకటించారు.

తెలుగు టైమ్స్ డైరెక్టర్ చెన్నూరి రామ్ సుశాంత్... తెలుగు టైమ్స్ ప్రింట్ ఎడిషన్ నుంచి డిజిటల్‌గా మారడానికి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

ఈ సందర్భంగా అతిథులు, సిబ్బంది కలిసి తెలుగు టైమ్స్ 23 వసంతాల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, రియల్ ఎస్టేట్ ప్రముఖులకు, బంధుమిత్రులకు ధన్యవాదాలు చెప్పారు.








# సిందూర్ వేళలోనూ.. కాంగ్రెస్ పాకిస్థాన్ పాటే!

## అస్సాం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ విమర్శ




కాంగ్రెస్ పార్టీ అనాదిగా పాకిస్థాన్‌తో సంబంధాలు నెరుపుతున్నట్లు దేశ ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అస్సాంలో జరిగిన ఎలక్షన్ ర్యాలీలో పాల్గొన్న మోదీ దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తోన్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. " సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాక్ పాటే పాడింది. ఈ సంబంధం ఇప్పటిది కాదు.. ఎప్పటి నుంచో సాగుతోంది. ఇది జాతీయ భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తోంది" అని మోదీ పేర్కొన్నారు. "నిన్న పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ ఢిల్లీలో, గువాహటిలో రెండు ప్రెస్ కాన్ఫరెన్సు నిర్వహించారు. అయితే ఆ కాన్ఫరెన్స్‌లకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని పాక్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు గుర్తించాం. అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలను నిర్వహించింది. ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదు. ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెబుతూ ముగించారు. నిన్న జరిగిన కాన్ఫరెన్సుల్లో పాక్ జోక్యం స్పష్టంగా వెల్లడైంది" అని అస్సోం సీఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.

### తప్పుడు ఆరోపణలపై సీఎం భార్య కేసు

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సతీమణి రిణికి భూయాన్ శర్మకు 3 దేశాల పాస్పోర్టులు ఉన్నాయని, దీంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్లో లో వెల్లడించకుండా దాచి పెట్టారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. "సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు కేసు నమోదు చేయొచ్చు. ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభావితం చేసేందుకే ఇలాంటి విమర్శలు చేశారు. దానికి శిక్ష అనుభవించక తప్పదు. నిన్న నా భార్య తనపై వచ్చిన ఆరోపణలపై కేసు పెట్టింది. పోలీసులు చట్టం ప్రకారం దీనిపై చర్యలు తీసుకుంటారనే భావిస్తున్నాను. అస్సాం పోలీసులు ఇంతకుముందే పాస్పోర్ట విషయంలో దర్యాప్తు చేశారు. దుబాయి పాస్పోర్టు ఫేక్ అని తేలినట్టు దుబాయి అధికారిక వెబ్సైట్లో పేర్కొన్నారు. మిగతా దేశాల రిపోర్టులు మరో రెండ్రోజుల్లో రావొచ్చు" అని హిమంత బిశ్వ శర్మ వివరించారు.

# బంగ్లాదేశ్ సరిహద్దుల్లో పాములు, మొసళ్లతో గస్తీ

## కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ప్రతిపాదనలు



సరిహద్దు వద్ద చొరబాటుదారులకు, నేర కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు బీఎస్ఎఫ్ సరికొత్త ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ సరిహద్దులో కీలకమైన నదీ పరివాహక ప్రాంతాల్లోకి పాములు మొసళ్లను వదలాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదన ఎంతవరకు సాధ్యమో పరిశీలించాలని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ తన ప్రాంతీయ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదనల వెనక కేంద్ర హోంమంత్రి అమిత్ షా అదేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. "ఈ ఆలోచన ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. దీని అమలులో అనేక సవాళ్లు ఉన్నాయి. పాములు, మొసళ్లను తొలుత సేకరించాలి. నదీతీర ప్రాంత ప్రజలపై వాటి ప్రభావం ఎలా ఉంటుందనేది అధ్యయనం చేయాలి అని సంబంధిత అధికారిని ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్, పాకిస్థాన్లో భారత్‌కున్న సరిహద్దు వద్ద రక్షణపరంగా ప్రధాన బాధ్యత బీఎస్ఎఫ్‌దే. దేశ తూర్పు సరిహద్దు వెంబడి(బంగ్లాదేశ్ వైపు) స్మగ్లింగ్, చొరబాటు కార్యకలాపాలపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాటికి చెక్ పెట్టేందుకు పలు ఆలోచనలు చేస్తున్నప్పటికీ.. ఈ ప్రాంతానికి ఎప్పుడూ వరద ముప్పు పొంచి ఉంటుంది. దాంతో ఫెన్సింగ్ వేయడం క్లిష్టంగా మారింది. మరోవైపు అక్కడ జనసాంద్రతా అధికమే: ఫెన్సింగ్కు ప్రత్యామ్నాయంగా సరీసృపాలను ఉంచాలన్న ఆలోచన ఉన్నప్పటికీ.. సరిహద్దుకు ఇరువైపులా నివసించే ప్రజలకు అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. వరదల సమయంలో అవి జనావాసాలకు కొట్టుకొచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఈ అంశాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# పశ్చిమ బెంగాల్లో మహా జంగిల్‌రాజ్ పాలన

## తృణమూల్ పాలనపై ప్రధాని మోదీ ధ్వజం

సర్ పరిశీలనకు వచ్చిన న్యాయాధికారులను ఘెరావ్ వేయడం తృణమూల్ కాంగ్రెస్ మహా జంగిల్ రాజ్ పాలనకు నిదర్శనమని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ప్రస్తుత ఎన్నికలు. తృణమూల్ భయోత్పాతానికి భాజపా భరోసాకు మధ్య జరుగుతున్నవని స్పష్టం చేశారు. ఆదివారం కూచ్ బీహార్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం జరుగుతున్న నిర్ణయాత్మక ఎన్నికలివని, మే 4వ తేదీన ఫలితాల తర్వాత తృణమూల్ గూండాల లెక్కలన్నింటినీ సరిచేస్తామని పేర్కొన్నారు. 'ఈ క్రూరమైన ప్రభుత్వం బెంగాల్ పవిత్ర నేలపై ప్రతి రోజూ ప్రజాస్వామ్యాన్ని రక్తసిక్తం చేస్తోంది. ఏ రాజ్యాంగ వ్యవస్థనూ లెక్కచేయడం లేదు. రెండు మూడు రోజుల కిందట న్యాయాధికారులను మాల్డాలో ఎలా నిర్బంధించిందో దేశం మొత్తం చూసింది. మాల్టాలో జరిగింది తృణమూల్ అహంకారానికి నిదర్శనమే కాదు.. మహా జంగిల్రాజ్కు ఆలవాలమైన తృణమూల్ క్రూర ప్రభుత్వానికి ఉదాహరణ. తృణమూల్ మెడకు న్యాయపరమైన ఉచ్చు బిగుసుకుంటున్నప్పుడల్లా అది రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తోంది. సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకోవాల్సిన దారుణ పరిస్థితి నెలకొంది' అని మోదీ వ్యాఖ్యానించారు.

### సర్‌కు తృణమూల్ వ్యతిరేకం

'చొరబాటుదారులను రక్షించేందుకు సర్, సీఏపిలను



తృణమూల్ వ్యతిరేకిస్తోంది. హిందూ శరణార్థులకు పౌరసత్వం ఇవ్వడాన్ని ఆ పార్టీ అడ్డుకుంటోంది. తృణమూల్ 10 ఏళ్ల పాలనలో సరిహద్దుల్లోని జనాభాలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇక్కడ చొరబాటుదారులకు నేరుగా ఆ పార్టీ రక్షణ కల్పిస్తోంది. ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోకూ తృణమూల్ బెంగాల్ పేరు పెట్టలేదు. దానిని ఇష్తిహార్ పిలుస్తోంది. దీనిని బట్టి వారు బెంగాల్ గుర్తింపును ఎలా మార్చాలనుకుంటున్నారో చూడండి' అని మోదీ పేర్కొన్నారు. 'రాష్ట్రానికి మొదట కాంగ్రెస్, ఆ తర్వాత లెఫ్ట్. ఇప్పుడు తృణమూల్ గ్రహణం పట్టుకున్నాయి. దీంతో బెంగాల్ అభివృద్ధి మసకబారింది. గతంలో బెంగాల్ ప్రజల తలసరి ఆదాయం జాతీయ సగటు కన్నా అధికంగా ఉండేది. ప్రస్తుతం జాతీయ సగటుకన్నా తక్కువగా ఉంటోంది. తృణమూల్ బెంగాలు వెనక్కి తీసుకెళ్తుంది' అని మోదీ విమర్శించారు.

# లియాండర్ పేస్‌కు ఎక్స్ కేటగిరీ భద్రత

## హోం మంత్రిత్వశాఖ వెల్లడి



టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్‌కు ఎక్స్ కేటగిరీ భద్ర కల్పిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. త్వరలో ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది. బెంగాల్లో ఎన్నికలకు ముందు ఇటీవల ఆయన భాజపాలో చేరిన విషయం తెలిసిందే. బెంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల కార్యకలాపాలు కొనసాగుతున్న వేళ ఆయన భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇందులోభాగంగా సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించనున్నట్లు తెలుస్తోంది. భాజపాలో చేరిన వారం రోజుల్లోనే కేంద్రం ఆయనకు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పించడం గమనార్హం. కోల్కతాలో పుట్టిన లియాండర్ పేస్.. దిగ్గజ టెన్నిస్ క్రీడాకారుడిగా గుర్తింపు సంపాదించారు. తన కెరీర్లో ఏకంగా 18 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచారు. 10 మిక్స్ డ్ డబుల్స్, 8 పురుషుల డబుల్స్‌లో నెగ్గారు. 2021లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పుడు ఆ పార్టీ తరపున ప్రచారం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికలకు ముందు ఇటీవల భాజపాలో చేరారు

# ఢిల్లీ అసెంబ్లీ వద్ద భద్రతా వైఫల్యం

## ప్రాంగణంలో చొరబాటుకు దుండగుల ప్రయత్నం



ఢిల్లీ అసెంబ్లీ వద్ద భద్రతా వైఫల్యం తలెత్తింది. శాసనసభ ప్రాంగణంలోకి చొరబడడానికి కారులో ప్రయాణిస్తున్న దుండగులు యత్నించారు. కారు బలంగా అసెంబ్లీ గేటును ఢీకొట్టడంతో గేటు విరిగిపడింది. దీంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, సోమవారం మధ్యాహ్నం సమయంలో ఓ కారు వేగంగా అసెంబ్లీ వద్దకు దూసుకువచ్చింది. గేటును బలంగా ఢీకొట్టుకుంటూ లోపలికి వెళ్లింది, అనంతరం మాస్క్ వేసుకున్న వ్యక్తి కారు దిగి అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం వైపు వెళ్లాడు. తనతో పాటు తీసుకువచ్చిన పూల బొకేను కార్యాలయం ముందు ఉంచి తిరిగి కారులో పరారయ్యాడు. బయటకు వెళ్లే సమయంలో దుండగుడు స్పీకర్ కారుపై ఇంక్ చల్లినట్లు అధికారులు తెలిపారు. సీసీకెమెరా దృశ్యాల ఆధారంగా దిల్లీ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో అసెంబ్లీకి ఉన్న అన్ని ప్రవేశ మార్గాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పర్యవేక్షణను, తనిఖీలను మరింత కఠినతరం చేస్తున్నామన్నారు. అధికారులు ప్రవేశించే మార్గాల్లో అత్యవసర ప్రొటోకాల్ నిబంధనలు అమల్లోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# రహదారులపైకి వీధి పశువులను కట్టడి చేయండి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశం



దేశవ్యాప్తంగా జాతీయరహదారుల పైకి పశువులు వస్తుండడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జాతీయ రహదారులపై పశువులు తిరగడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాల్లో వాహనదారులతో పాటు మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. ఆయా రహదారులపై వీధి పశువుల చొరబాటుపై నాలుగు వారాల్లోగా ప్రతిస్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జాతీయరహదారికి పశువులను దూరంగా ఉంచాలంటూ దాఖలైన పిటిషన్పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ నద్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రహదారుల పైకి పశువుల ప్రవేశాన్ని నివారించడానికి జాతీయ మార్గదర్శకాలు రూపొందించి.. అమలుచేసేలా అధికారులను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. పశువులు, ఇతర జంతువులు రాకుండా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ హైవేల్లో ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పశువుల వల్ల జరిగే ప్రమాదాల భారినపడిన బాధితులకు పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

# మధురై కోర్టు సంచలన తీర్పు

## లాకప్ డెత్ కేసులో 9 మంది పోలీసులకు మరణశిక్ష

తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన క్కుళంకు చెందిన తండ్రీ. కుమారుల లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పునిచ్చింది. తొమ్మిది. మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. జూన్ 10, 2020న లాక్ డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని



జయరాజ్, ఆయన కుమారుడు బెనిక్స్ ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిదిమంది పోలీసులపై ఉన్నతాధికారులు. కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది.

# యుద్ధాన్ని ఆపగలిగేది వాళ్లే!

## మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లకు మాత్రమే సాధ్యం: జెఫ్రీ సాచ్స్



పశ్చిమాసియా సంక్షోభం యావత్ ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌పై చేస్తున్న దాడి ఆర్థిక సమస్యలు సృష్టిస్తున్నది. అయితే ప్రపంచ గమనాన్ని మార్చుతున్న ఇరాన్ యుద్ధాన్ని ఆపే శక్తి మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లకు మాత్రమే ఉన్నట్టు అమెరికా ఆర్థికవేత్త, ప్రొఫెసర్ జెఫ్రీ సాచ్స్ తెలిపారు. ప్రపంచ విధ్వంసాన్ని వీళ్లు మాత్రమే అడ్డుకోగలరని ఆ ప్రొఫెసర్ చెప్పారు. న్యూఆర్డర్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఆ ముగ్గురు నేతలకు మంచి గుర్తింపు ఉన్నదని, వాళ్లు ఎంతో పరిణితి చెందిన వ్యక్తులని, అయితే ప్రస్తుత సంక్షోభాన్ని మోదీ, పుతిన్, జిన్‌పింగ్ అడ్డుకోగలరన్నారు. అమెరికా దూకుడును ఈ ముగ్గురు నేతలు ఆపగలరని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్ యుద్ధం ఆగాలని, గొప్ప వ్యక్తులే దీన్ని ఆపగలరని, ప్రస్తుతం ప్రపచంలో ముగ్గురు వ్యక్తులకు మాత్రమే ఆ సామర్థ్యం ఉందని, ఆ ముగ్గురు కలిసి ఈ విపత్తును నివారించాలన్నారు. భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కీలకమైన వ్యక్తులు అని, మూడు సూపర్‌పవర్ దేశాలకు చెందిన నేతలని, ప్రపంచాన్ని వినాశనం నుంచి అడ్డుకోగలరని, బ్రిక్స్‌లాంటి వేదిక ద్వారా ఈ యుద్ధాన్ని నిలువరించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. భౌగోళికంగా, నాగరికత అంశంలోనూ భారత్‌కు అపార అనుభవం ఉందని, ఇలాంటి సమయంలో భారత్ నిష్క్రియాపరత్వాన్ని ప్రదర్శించరాదని, అమెరికా భ్రమలను కాదనే శక్తి, సామర్థ్యం, హోదా, గౌరవం అన్నీ భారత్‌కు ఉన్నట్లు జెఫ్రీ సాచ్స్ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని నివారించేందుకు చైనా, రష్యాతో కలిసి భారత్ సంయుక్త నిర్ణయం తీసుకోవాలన్నారు. దృఢమైన దౌత్య విధానాన్ని భారత్ అవలంబించాలని, ప్రాంతీయంగా తమకు ఉన్న పరిచయాలను ఇండియా వాడుకోవాలని, ఇరాన్‌తో ఆ దేశానికి సుదీర్ఘమైన సంబంధం ఉందని, బహుళ విధానాన్ని ఆచరించాలని, బ్రిక్స్ కూటమి దేశాలు అమెరికాను వ్యూహాత్మకంగా అడ్డుకునే వీలు ఉన్నట్లు సాచ్స్ తెలిపారు.

కొందరి ఇష్టానుసారం యుద్ధం జరుగుతోందని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, దీంతో ప్రపంచవ్యాప్తంగా మానవ, ఆర్థిక విపత్తు సంభవిస్తుందని ఆయన వెల్లడించారు. ఇరాన్ వార్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరుగుతున్నాయి, అయితే ఈ దశలో చర్యలు తీసుకోకుంటే ప్రపంచం తీవ్ర సంక్షోభంలోకి వెళు‌ందని, ఇది ఒక దేశం పొరపాటు కాదు అని, ప్రపంచ సంక్షోభానికి దారి తీస్తున్నదని సాచ్స్ పేర్కొన్నారు. ఇరాన్‌పై పూర్తి స్థాయిలో దాడి చేస్తే అప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఇంధన శక్తి వ్యవస్థ దెబ్బతింటుందన్నారు.

## కాల్పుల విరమణ దిశగా ఇరాన్-అమెరికా



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించడం కోసం అమెరికా, ఇరాన్ మధ్య చర్చలకు పాకిస్థాన్, తుర్కియే, ఈజిప్టు మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. ఈక్రమంలో ఒక ముసాయిదా ప్లాన్‌ను రెండు దేశాలకు అందించినట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఆ ప్లాన్‌లో 45 రోజుల కాల్పుల విరమణ, హర్మూజ్‌ను తెరవడంవంటి అంశాలను ప్రతిపాదించారు. 45 రోజుల సమయంలో శాశ్వత కాల్పుల విరమణ దిశగా విస్తృత చర్చలు జరిపేందుకు అవకాశం లభిస్తుందని భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ముసాయిదాను అమెరికా, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు, ఇరాన్ అధికారి ఒకరు అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. తన దేశ వైఖరిని వెల్లడించారు. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కోసం తమ దేశం హర్మూజ్ జలసంధిని తెరవబోదని స్పష్టం చేశారు. ఈ పరిణామాలపై భారత్‌లో ఇరాన్ అంబాసిడర్ డాక్టర్ మహమ్మద్ ఫతాలీ స్పందించారు. శాశ్వత శాంతికి హామీలేని ఇలాంటి ప్రయత్నాలపట్ల తాము జాగ్రత్తగా వ్యవహరిస్తామని చెప్పారు. ఇలా ఘర్షణలు, కాల్పులు విరమణ వంటి విషయాల్లో తమకు మంచి అనుభవాలేం లేవన్నారు. అయితే రెండు దేశాల నుంచి ఈ ప్లాన్‌పై అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

**పారామిలిటరీ ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి..**

ఇదిలాఉంటే.. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో తమ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్సు చెందిన ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మాజిద్ ఖాదేమీ చనిపోయారని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ రోజు తెల్లవారుజామున అతడు మృతి చెందాడని చెప్పింది.

## 'మేము.. చమురు అమ్ముతాం'

**- ప్రపంచ దేశాలకు ఇరాక్ సందేశం**



తమ దేశం చమురు విక్రయాలకు సిద్ధంగా ఉందని ఇరాక్ ప్రపంచ దేశాలకు సందేశం పంపింది. హర్మూజ్ గుండా ఆ దేశ చమురు రవాణాకు ఇరాన్ అనుమతించినట్టు మీడియా కథనాలు పేర్కొన్న అనంతరం.. ఇరాక్ ప్రభుత్వ చమురు విక్రయ సంస్థ సోమో ఈ ప్రకటన వెలువరించింది. 24 గంటల్లోగా ముడి చమురు నౌకల నామినేషన్లు, ఒప్పంద పరిణామంతో సహా తరలింపు షెడ్యూళ్లను పంపాలని వినియోగదారులను కోరింది. ఇరాక్‌లోని బస్రా ఆయిల్ టెర్మినల్, దాని అనుబంధ సౌకర్యాలతో సహా అన్ని చమురు లోడింగ్ టెర్మినల్స్ పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని.. ప్రపంచ దేశాలకు చమురు రవాణా చేయడానికి తాము పూర్తి సంసిద్ధతతో ఉన్నామని సోమో పేర్కొంది. ఇరాక్‌నుంచి భారీగా చమురు కొనుగోలు చేసే దేశాల్లో భారత్ ఒకటి. యుద్ధం మొదలైన అనంతరం ఇరాన్ హర్మూజ్‌పై నిబంధనలు విధించడంతో ఇరాక్ నుంచి చమురు సరఫరా నిలిచిపోయింది.

## 'వాళ్లు.. మమ్మల్ని మోసం చేశారు'




పశ్చిమాసియాలో ఘర్షణల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో ఎప్పుడూ ఏదోక పోస్టు పెడుతూనే ఉన్నారు. తాజాగా ఇరాన్ జనాభాలో పదిశాతం వరకు ఉండే కుర్దుల గురించి మాట్లాడారు. వారు తనను మోసం చేశారనే అర్థంలో వ్యాఖ్యలు చేశారు.

ఈ యుద్ధానికి ముందు ఇరాన్‌లో కొన్నివారాలపాటు ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో నిరసనకారుల కోసం అమెరికా ప్రభుత్వం రహస్యంగా ఆయుధాలు పంపింది. వాటిని కుర్దుల ద్వారా ఆందోళనకారులకు చేరవేసే యత్నం చేసింది. ఈ విషయంపై ట్రంప్ ఓ అమెరికా మీడియా సంస్థతో మాట్లాడారు. "కుర్దుల ద్వారా చేరవేయాలనే ఉద్దేశంతో భారీ సంఖ్యలో తుపాకులు పంపాం. కానీ అవి నిరసనకారులకు ఇవ్వకుండా వారివద్దే ఉంచుకున్నారు అనుకుంటున్నా" అని ట్రంప్ అసహనం వ్యక్తంచేశారు.

ఆర్థిక సంక్షోభం కారణంగా గత డిసెంబర్‌లో ఇరాన్‌లో పెద్దఎత్తున ఆందోళనలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఇరాన్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే లక్ష్యంతో ఈ ఆయుధాలు అందించాలని యత్నించింది. ఇక, ఇరాన్‌లో ఇస్లామిక్ ప్రభుత్వాన్ని కూలదోయాలని కుర్దులు ఎంతోకాలంగా ప్రయత్నిస్తున్నారు. పరాక్రమవంతులుగా వీరికి పేరుంది. సిరియాలో ఐఎస్ఐఎస్‌కు వ్యతిరేకంగా పోరాడేందుకు అమెరికా సైన్యమే కుర్దులకు శిక్షణ ఇచ్చింది.

ఈ యుద్ధంలో వారిని ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు చేసినా ఇప్పటివరకు ఫలితం దక్కలేదని తెలుస్తోంది. తొలుత ఆర్థిక సమస్యల కారణంగా ప్రజల మద్దతు కోల్పోయిన ఇరాన్ ప్రభుత్వం.. ఆ తరువాత యుద్ధం కారణంగా వారి ఆలోచన మారింది. ఇది కూడా అగ్రరాజ్యం చేసిన ప్రయత్నాలు విఫలమవడానికి ఓ కారణమైంది.



## చందమామ చెంతకు ఆర్టెమిస్-2

అమెరికా అంతరిక్ష సంస్థ నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్ర కీలక దశలోకి చేరింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి గురుత్వాకర్షణ పరిధిలోకి ప్రవేశించారు. వారిని తీసుకెళ్లిన ఒరాయన్ వ్యోమనౌక.. 4,06,773కి. మీ దూరం ప్రయాణించి అత్యంత సుదూర మానవ అంతరిక్ష యాత్రగా రికార్డు సృష్టించింది. 1970లో అపోలో-13 ప్రయాణించిన దూరంకంటే ఇది 2,500 కి.మీ అదనం కావడం గమనార్హం. ఈ క్రమంలోనే 'లూనార్ ఫ్లైబై' దశ చోటుచేసుకోనుంది. ఆ విన్యాసంతో ఒరాయన్.. చందమామనుదాటి 6,400 కిలోమీటర్లు దూరం వెళుతుంది. ఈ క్రమంలో.. మనకు ఎప్పుడూ కనిపించని చంద్రుడి రెండో పార్శ్వాన్ని వ్యోమగాములు క్లిక్ మనిపిస్తారు. చంద్రుడి చుట్టూ ప్రయాణం పూర్తి చేశాక ఈ వ్యోమనౌక భూమివైపు మళ్లుతుంది. ఈ నెల 10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ ఉండొచ్చు.







# పంజాబ్, కోల్‌కతా మ్యాచ్ వర్షార్పణం

ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం కీలక పోరు వర్షార్పణం అయింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లు తల పడగా టాస్ గెలిచిన కేకేఆర్ జట్టు.. బ్యాటింగ్ ఎంచుకుంది. వర్షం కారణంగా ఆట నిలిచిపోయే సమయానికి 3.4 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 25 పరుగులు చేసింది. రహానే 8, రఘువంశీ 7 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఫిన్ అలెన్(6), కామెరూన్ గ్రీన్ (4) పరుగులు చేసి అవుట్ అయ్యారు. మ్యాచ్ రద్దయితే రెండు జట్లకు చెరో పాయింట్ దక్కుతుంది. కాగా పంజాబ్ కింగ్స్ ఆడిన రెండు మ్యాచుల్లో గెలిచి రెట్టింపు ఉత్సాహంతో బరిలోకి దిగింది. కాగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఇంకా గెలుపు ఖాతా తెరవలేదు. కేకేఆర్ స్టార్ బౌలర్ వరుణ్ చక్రవర్తి గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమ య్యాడు. మ్యాచ్ రద్దయితే కోల్‌కతాకు నిరాశే మిగులుతుంది. ఆ జట్టు ఇంకా ఖాతా తెరవలేదు. గంట గంటకూ క్రికెట్ అభిమానులు మ్యాచ్ బిగిన్ అవుతుందని ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఈడెన్ గార్డెన్స్‌లో జట్టు విజయం సాధించాలని కోల్‌కతా ఫ్యాన్స్ ఎంతో ఆశగా కోరుకుంటున్నారు.






# శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ అవుతాడు

## - పంజాబ్ కింగ్స్ పేసర్ ఆసక్తికర వ్యాఖ్యలు

పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శనలు కనబరుస్తున్న సంగతి తెలిసిందే. 2024 ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ అందించాడు. అనంతరం 2025లో రూ.26.75 కోట్లు పెట్టి పంజాబ్ కింగ్స్ అయ్యర్‌ను కొనుగోలు చేసి కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది. దాదాపు 11 ఏళ్ల తర్వాత పంజాబ్‌ను ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం జరుగుతున్న సీజన్‌లోనూ అద్భుతమైన కెప్టెన్సీతో ఆడిన రెండు మ్యాచుల్లోనూ విజయం సాధించాడు. టీ20 ఫార్మాట్లో అదరగొడుతున్నప్పటికీ.. అంతర్జాతీయ జట్టులో అయ్యర్‌కు చోటు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో



పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ విజయకుమార్ వైశాఖ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'శ్రేయస్ అయ్య ర్ ఎప్పుడూ తన జట్టులోని ప్లేయర్లపై నమ్మకం ఉంచుతాడు. మరీ ముఖ్యంగా బౌలర్లను నమ్ముతాడు. ఫామ్ ఎలా ఉన్నా మద్దతుగా నిలుస్తాడు. ఒక బౌలర్‌కు అది చాలా ముఖ్యమైన విషయం. అయ్యర్ ఈ ఫార్మాట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. త్వరలోనే భారత జట్టుకు కెప్టెన్ అవుతాడని బలంగా నమ్ముతున్నాను' అని వైశాఖ్ వెల్లడించాడు. ఈ సీజన్‌లో విజయకుమార్ వైశాఖ్ ప్రదర్శన కూడా ఆకట్టుకుం టోంది. ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు సాధించి జట్టుకు కీలకంగా మారాడు. గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌పై వైడ్ యార్కర్లు, స్లో బౌన్సర్లతో వికెట్లు సాధించాడు. నేడు ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు తన బౌలింగ్ మైండ్ సెట్‌పై వైశాఖ్ మాట్లాడాడు. 'నా మీద నాకు నమ్మకం ఉంటే సరిపోతుంది. నేను ప్లాన్ చేసిన విధంగా బౌలింగ్ చేస్తే ఏ బ్యాటర్‌ని అయినా కట్టడి చేయగలను. ఒక బంతి బౌండరీకి వెళ్లినా, అది మంచి షాట్ అయితే అంగీకరించి మళ్లీ అదే ప్లాన్‌తో ముందుకువెళతాను' అని చెప్పాడు.

# ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్

## - జాబితాలో సంజు, బుమ్రా పేర్లు




మార్చి నెలకు సంబంధించి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు నామినేషన్ల జాబితాను ఐసీసీ తాజాగా వెల్లడించింది. ఇందులో భారత్ నుంచి ఇద్దరు ప్లేయర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు. ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్ 2026లో అద్భుత ప్రదర్శనలు కనబర్చిన స్టార్ బ్యాటర్ సంజు శాంసన్, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ జాబితాలో నిలిచారు. టీ20 ప్రపంచకప్ 2026లో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన సంజు శాంసన్.. కీలక మ్యాచుల్లో అసాధారణ ప్రదర్శన చేశాడు. సూపర్ 8లో అమీ తుమీ తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో సంజు చెలరేగాడు. బలమైన వెస్టిండీస్‌పై అజేయంగా 97 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. అనంతరం సెమీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 89, న్యూజిలాండ్‌తో ఫైనల్ మ్యాచులోనూ 89 పరుగులు చేసి ఔరా అనిపించాడు. టీమిండియా వరుసగా రెండోసారి టీ20 ప్రపంచ కప్‌ను గెలవడంలో సంజు కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనలకు గాను సంజు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు కూడా అందుకున్న విషయం తెలిసిందే. ఇక బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ బుమ్రా అద్భుతమైన ప్రదర్శనలు చేశాడు. తన కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 15 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. మొత్తం టోర్నమెంట్‌లో అతడు 14 వికెట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు దక్షిణాఫ్రికా యువ బ్యాటర్ కానర్ కూడా ఈ అవార్డు రేసులో నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతంగా ఆడి 200 పరుగులు సాధించాడు.

# సీఎస్కే ఓటములకు అతడే కారణం



ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు వరుస పరాజయాలతో కష్టాల్లో కూరుకుపోయింది. ఈ సీజన్‌లో ఆడిన మూడు మ్యాచుల్లోనూ పేలవ ప్రదర్శనలతో ఓటమి చవి చూసింది. తాజాగా ఆర్సీబీతో జరిగిన మ్యాచులో సీఎస్కే బౌలింగ్ విభాగం పూర్తిగా విఫలమైంది. ఆర్సీబీ టాపార్డర్ బీభత్సానికి 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 250 పరుగులు చేసింది. అనంతరం ఛేజింగ్‌లో చెన్నై 207 పరుగులకు ఆలౌటైంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 'సీఎస్కే సమస్య బ్యాటింగ్‌లో లేదు.. బౌలింగ్‌లోనే ఉంది. మరీ ముఖ్యంగా స్పిన్నర్ నూర్ అహ్మద్ ప్రదర్శన అత్యంత దారుణంగా పడిపోయింది. సీఎస్కే వరుస ఓటములకు ప్రధాన కారణం అతడే అనడంలో సందేహమే లేదు. ఈ సీజన్‌లో దాదాపు 10 ఓవర్లు వేసి 100కి పైగా పరుగులు సమర్పించుకుని ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అతడు బంతిని సంధించే విధానంలో కూడా మార్పు వచ్చింది. రన్ అప్ యాంగిల్ సరిగ్గా లేకపోవడం వల్లే అలైన్‌మెంట్ తప్పుతోంది. సీఎస్కేలో బౌలర్లు పరిస్థితులకు తగ్గట్టుగా ఆడలేకపోతున్నారు' అని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు.

# ఆ వ్యూహాలను ధోని అస్సలు ఒప్పుకోడు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 43 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ ఓడిన సంగతి తెలిసిందే. ఈ పరాజయంపై మాజీ క్రికెటర్లు స్పందిస్తున్నారు. సీఎస్కే ఓటమికి బౌలింగ్ వైఫల్యమే ప్రధాన కారణమని ఓ మాజీ వ్యాఖ్యానించాడు. ఆర్సీబీ బ్యాటర్ల దెబ్బకు చివరి నాలుగు ఓవర్లలో ఏకంగా 78 పరుగులు సమర్పించింది. డెత్ ఓవర్లలో చెన్నై వ్యూహాలు బాగా లేవని.. ఎంఎస్ ధోని ఉండుంటే కచ్చితంగా వాటిని ఆమోదించే వాడు కాదని వెల్లడించాడు. ఓ స్పోర్ట్స్ ఛానల్‌లో ఆ క్రికెటర్ మాట్లాడుతూ ఆర్సీబీపై డెత్ ఓవర్లలో సీఎస్కే ప్రణాళికలు పేలవంగా ఉన్నాయి. ప్రాక్టీస్ సెషన్స్‌లోనూ కొత్త వ్యూహాలు రచించినా.. వాటిని ధోని ఆమోదించేవాడు కాదు. రౌండ్ ది వికెట్ బౌలింగ్ చేసినప్పటికీ బ్యాటర్లు సులువుగా ఎదుర్కొంటారనేది ధోనికి బాగా తెలుసు. అందుకే, డెత్ ఓవర్లలో ఎక్కువగా యార్కర్లు, లెంగ్త్‌తో కూడిన స్లో బంతులే ప్రభావం చూపిస్తాయి. వాటిపైనే చెన్నై బౌలర్లు దృష్టిపెట్టాలి. సంప్రదాయ పద్ధతిలోనే బౌలింగ్ చేయాలి' అని విశ్లేషించాడు.

చెన్నై సూపర్ కింగ్స్ ఓటమిపై ఆ జట్టు ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టిమ్ డేవిడ్ కారణంగానే చెన్నై ఓడిందని అతడు తెలిపాడు. కేవలం 25 బంతుల్లోనే 70 పరుగులు రాబట్టిన టిమ్ డేవిడ్ ఇన్నింగ్స్ వల్లే మ్యాచ్ స్వరూపం మారిపోయిం దని వెల్లడించాడు. సంజు శాంసన్ సత్తాపై తమకెలాంటి అనుమానాలు లేవని ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. సంజు సీఎస్కే ఫ్రాంచైజీలో కుదురుకోవడానికి కాస్త సమయం పడుతుందని, టీ20ల్లో ఏదైనా సరే వేగంగానే జరుగుతుందని అన్నాడు. టీ20 ప్రపంచకప్‌లో సంజు అద్భుత ప్రదర్శన చూశామని, ఈ లీగ్‌లో తప్పకుండా నాణ్యమైన ఇన్నింగ్స్‌లను చూస్తామని ఫ్లెమింగ్ వెల్లడించాడు.



చైతన్య రథం
సినిమా
మంగళవారం 7 ఏప్రిల్ 2026 XI

# జెడీ.. కొత్త అవతార్

తరుణ్ భాస్కర్ లీడ్ రోల్‌లో, కొత్త దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న విభిన్న ఎంటర్‌టైనర్ 'గాయపడ్డ సింహం'. సప్త అశ్వ మీడియా వర్క్స్, పీవోవీ స్టోరీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మే 1న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా సినిమానుండి ఒక క్రేజీ అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఈ చిత్రంలో సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి 'బ్రూటల్ ధర్మ' అనే పవర్‌ఫుల్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా విడుదలైన గ్లింప్స్‌లో ఆయన లుక్ మరియు మేనరిజమ్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. రెట్రో గ్యాంగ్‌స్టర్ వైబ్‌తో, స్టైలిష్ సూట్లు, డార్క్ షేడ్స్ మరియు మెడలో భారీ గోల్డ్ చైన్‌తో జేడీ చక్రవర్తి ఎంతో స్టైలిష్‌గా, అదే సమయంలో క్రూరంగా కనిపిస్తున్నాడు. సత్య లాజిస్టిక్స్ అనే కంపెనీ ముసుగులో అక్రమ రవాణా, డ్రగ్స్ మరియు ఆయుధాల వ్యాపారం చేసే డాన్‌గా ఆయన పాత్రను పరిచయం చేశారు. ఈ గ్లింప్స్ చివర్లో వచ్చే సీన్ సినిమాలోని డార్క్ హ్యూమర్‌ను ప్రతిబింబిస్తోంది. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రంపై, జేడీ చక్రవర్తి ఎంట్రీతో అంచనాలు మరింత పెరిగాయి.




# పూజ ప్లేస్‌లో మమిత



హీరో శర్వానంద్ -శ్రీను వైట్ల కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా 'జార్జ్ క్రిష్'. అయితే, ఈ సినిమాలో హీరోయిన్‌గా పూజా హెగ్డేను ఫిక్స్ చేసినట్టు ఆ మధ్య వార్తలొచ్చాయి. తాజాగా ఇప్పుడు మరో పేరు వినిపిస్తోంది. హీరోయిన్ మమితా బైజును ఫైనల్ చేసే ఆలోచనలో టీమ్ ఉందని తెలుస్తోంది. మరి ఈ వార్త నిజమైతే.. పూజా హెగ్డే సినిమా మమితా బైజుకి వెళ్ళిపోయినట్టే. ఇక మరోవైపు శర్వానంద్ ఇప్పటికే ఈ సినిమా కోసం తన లుక్‌పై కసరత్తులు చేస్తున్నాడు. బైకర్ కోసం సన్నబడ్డ శర్వా.. ఈ సినిమా కోసం కొంచెం వెయిట్ పెరగబోతున్నాడు. ఇక ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' ఏవరేజ్‌గా నిలిచింది. దీంతో, ఎలాగైనా మళ్లీ టాలీవుడ్‌లో తన తర్వాత సినిమాతో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల తెగ కష్ట పడుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది. మరి శర్వానంద్‌కి శ్రీనువైట్ల ఎలాంటి హిట్ ఇవ్వబోతున్నాడో చూడాలి.

# మహేష్ సాంగ్‌లో బాలీవుడ్ బ్యూటీ



రాజమౌళి -మహేష్‌బాబు కలయికలో రాబోతున్న సినిమా 'వారణాసి'. ప్రస్తుతం హైదరాబాద్‌లో సిద్ధం చేసిన ప్రత్యేక సెట్‌లో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్‌లపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. ప్రియాంక ఈ సినిమాలో మందాకినిగా కనిపిస్తుండగా.. మహేశ్ రుద్రగా.. శ్రీరాముడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. అయితే, ప్రస్తుతం చేస్తున్న సీన్స్ 'రుద్ర - మందాకిని'లకు సంబంధించినవని తెలుస్తోంది. ఈ షెడ్యూల్ అనంతరం.. ఓ సాంగ్‌ను షూట్ చేయనున్నారు.ఇది ప్రత్యేక పాట అని, ఈ పాటలో మహేశ్ సరసన మరో బాలీవుడ్ బ్యూటీ కనిపిస్తోందని టాక్. మరి ఈ సాంగ్ ఎంత గ్రాండ్‌గా ఉండబోతుందో చూడాలి. అన్నట్టు 'వారణాసి' చిత్రం రూ.1300 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కాగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను కెఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు దేశవ్యాప్తంగా మంచి స్పందన లభించింది. ఈ చిత్రానికి సంగీతాన్ని ఎంఎం కీరవాణి అందిస్తుండగా, కథా కథనాన్ని విజయేంద్ర ప్రసాద్ రూపొందించారు. ఇక ఈ సినిమాకి దేవా కట్టా సంభాషణలు అందిస్తున్నారు. ఈ సినిమాను పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్లో చిత్రీకరిస్తుండగా, పలు భాషల్లో విడుదల చేయనున్నారు.

# ఆ హీరోలకు ధన్యవాదాలు

ఇండస్ట్రీలో 'ధురంధర్-2' సృష్టిస్తోన్న సంచలనం అంతాఇంతా కాదు. రణ్వీర్ హీరోగా ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో ఇందులో హీరోయిన్‌గా అలరించిన సారా అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ నోట్ పోస్ట్ చేసింది. తెర వెనక హీరోలకు ధన్యవాదాలు తెలిపింది. ఆదిత్యధర్, రణ్వీర్ సింగ్‌లతో ఉన్న ఫొటోలను ఆమె పంచుకున్నారు. "నేను మొదటి సారి ఆదిత్యను కలిసినప్పుడు, ఆయన కళ్లల్లో ఒక మెరుపు చూశాను. ఈ సినిమా కోసం ఆయన ఏదో గొప్పగా చేయనున్నారని నాకు ప్రారంభంలోనే అర్థమైంది. ఈ ప్రయాణంలో ప్రతి అడుగులోనూ నా నమ్మకం నిజమవుతూనే వచ్చింది.'ధురంధర్-2' ఇంతటి ఘనవిజయం సాధించిందంటే దానికి కారణం తెర వెనుక అహర్నిశలు శ్రమించిన చిత్రబృందమే. టీమ్ ఈ సినిమాకు వెన్నెముక. షూటింగ్ సమయంలో చిత్రబృందం పడిన కష్టం, వాళ్ల నిబద్ధత వెలకట్టలేనివి. ఈ విజయం టీమ్ సభ్యులందరికీ అంకితం" అని సారా అర్జున్ తన పోస్టులో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరలవుతోంది. చిన్నతనంలోనే మంచి నటిగా గుర్తింపుతెచ్చుకున్న సారా అర్జున్.. 'ధురంధర్-2'విజయంతో తన కెరీర్‌లో మరో మైలురాయిని అందుకున్నారు. ఇప్పటివరకూ రూ.1600 కోట్లు సాధించింది ధురంధర్-2.

# నటి సుభాషిణి ఆత్మహత్య

తమిళ నటి సుభాషిణి బాలసుబ్రమణియం (36) ఆత్మహత్యకు పాల్పడ్డారు. చెన్నై పోరూరులో తాను నివాసం ఉంటున్న ఓ అపార్ట్మెంట్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆదివారం రాత్రి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. దర్యాప్తు చేపట్టారు. సూసైడ్‌కు ముందు సుభాషిణి ఆమె భర్తతో వీడియోకాల్లో మాట్లాడినట్లు, ఆ సమయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు. భర్తతో విభేదాలున్నట్టు అనుమానిస్తున్నారు. శ్రీలంకకు చెందిన సుభాషిణి తమిళ సీరియల్ 'కయల్'తో నటిగా మంచి గుర్తింపు పొందారు. పలు తమిళ సినిమాల్లోనూ నటించారు. బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తితో 2024లో ఆమె వివాహమైంది.



# అది.. నా అదృష్టంగా భావిస్తా



అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్'. సుప్రియ యార్లగడ్డ నిర్మాత. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆమె వరుస ఇంటర్వ్యూలతో ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. ఇంతకీ, సుప్రియ యార్లగడ్డ ఏం మాట్లాడారంటే.. 'శేష్ ఇప్పటివరకూ చేసిన సినిమాలకంటే ఇది చాలా భిన్నమైన సినిమా. ఇక సినిమా రంగంలో మహిళల భద్రత గురించి మాట్లాడుతూ.. ఎక్కువమంది అమ్మాయిలు ఇండస్ట్రీకి రావాలి' అని ఆమె కోరారు. సుప్రియ ఇంకా మాట్లాడుతూ.. 'మా సినిమా కోసం ఎంతోమంది మహిళలు వర్క్ చేశారు. ఇప్పుడు వర్క్ జరిగే ప్లేస్‌కు వెళ్లినా కనీసం ఐదుగురు అమ్మాయిలుంటారు. ఎక్కువమంది మహిళలు ఇండస్ట్రీకి వస్తే అసమానతలు తొలగిపోతాయి. నాకు సినిమా నేపథ్యం ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. అది నాకు భరోసానిచ్చింది" అని అన్నారు. కొవిడ్ తర్వాత ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పులు వచ్చాయి. థియేటర్‌తోపాటు ఓటీటీల్లోనూ మంచి సినిమాలకు ఆదరణ దక్కుతోంది' అని సుప్రియ స్పష్టం చేశారు.

# కళ్యాణ్ జోడీగా బేబమ్మ!

వరుస విజయాలతో టాలీవుడ్‌లో 'హిట్ మెషీన్'గా పేరు తెచ్చుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి, ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్నాడు. మెగాస్టార్ చిరంజీవితో ఆయన తెరకెక్కించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఈ సంక్రాంతికి విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘనవిజయాన్ని అందుకుంది. ఈ భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్‌లతో కలిసి పట్టాలెక్కించబోతున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే ఈ చిత్రంలో హీరోయిన్లు ఎవరనే విషయంపై గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపించాయి. తాజాగా ప్రదీప్ రంగనాథన్ నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' ప్రీ-రిలీజ్ వేడుకలో పాల్గొన్న అనిల్ రావిపూడి, ఈ పుకార్లకు చెక్ పెట్టాడు. కల్యాణ్ రామ్ సరసన కృతిశెట్టి నటిస్తున్నట్టు ఆయన అధికారికంగా ధృవీకరించారు. ఇక ఈ మల్టీస్టారర్ మూవీలో విక్టరీ వెంకటేష్ జోడీగా ఏ హీరోయిన్ మెరవబోతుందనే సస్పెన్స్ మాత్రం ఇంకా కొనసాగుతోంది. అనిల్ రావిపూడి-వెంకటేష్ కాంబినేషన్ అంటేనే ఫన్ అండ్ ఎంటర్టైన్మెంట్ గ్యారెంటీ కావడంతో, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా భారీస్థాయిలో విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

